తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
10-2-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 10 పేజీలు: 8+4 వెల: 6.50



SHOWROOMS: ANDHRA PRADESH: RENAULT RAJAHMUNDRY Ph: 8860294871. RENAULT BHIMAVARAM Ph: 8448389650.



పాట్నాలో సోమవారం బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ని గజమాలతో సన్మానిస్తున్న బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి

# ఫస్ట్.. విజయవాడ

>> బి గ్రేడులో ఒకే ఒక్క నియోజకవర్గం ఉంది. ఈ క్రమంలోనే 93 శాతం మార్కులు సాధించి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిచింది. ఈ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బీజేపీ నేత సుజనా చౌదరి ఉన్నారు. ఇక 92 శాతం మార్కులతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రాతినిధ్యం వహిస్తున్న గాజువాక నియోజకవర్గం నిలిచింది. కాకినాడ అసెంబ్లీ నియోజకవర్గం మూడో స్థానంలో నిలవగా.. విజయవాడ తూర్పు నాలుగో స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో మరింత మెరుగైన ప్రదర్శన కనబరిచేలా పనిచేయాలని ఎమ్మెల్యేలకు చంద్రబాబు సూచించారు.
అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించిన గాజువాక ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావు నిలిచారు. తాజాగా పనితీరు విషయంలో ఆయన నియోజకవర్గం రెండో స్థానంలో ఉండటం విశేషం.

## కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు 2% డిఎ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండుశాతం డిఎను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు సిద్ధంచేసింది తాజా గణాంకాల ప్రకారం డీఏ 2 శాతం పెరిగి, మొత్తంగా 60 శాతానికి చేరుకోనుంది. ప్రస్తుతం కేంద్ర ఉద్యోగులకు 58 శాతంగా ఉన్న డీఏ, తాజా పెంపుతో 60 శాతానికి చేరుతుంది. కార్మిక శాఖ విడుదల చేసిన డిసెంబర్ 2025 నాటి ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) డేటా ప్రకారం ఈ పెరుగుదల ఖాయం చేసారు. మార్చి మొదటి వారంలో జరిగే కేంద్ర క్యాబినెట్ భేటీలో దీనిపై అధికారిక ముద్ర పడనుంది. ఈ పెంపు జనవరి 1, 2026 నుండి అమలులోకి వస్తుంది. మార్చి నెల జీతంతో పాటు జనవరి, ఫిబ్రవరి నెలల బకాయిలు కూడా ఉద్యోగుల ఖాతాల్లో జమ కానున్నాయి. ఒక ఉద్యోగి కనీస వేతనం రూ. 50,000 అనుకుంటే, ఇప్పటివరకు 58 శాతం డీఏ కింద రూ. 29,000 పొందుతున్నారు. ఇప్పుడు అది 60 శాతానికి చేరడంతో ఆమొత్తం రూ.30,000 అవుతుంది. అంటే నెల కు రూ. 1,000 అదనంగా లబ్ధి చేకూరుతుంది. అరియర్స్ కూడా తోడవ్వడంతో హోలీ లోపే ఉద్యోగుల చేతికి భారీ నగదు అందనుంది. 7వవేతనసంఘం గడువుముగిసిన నేపథ్యంలో, ఈడీఏ పెంపు ప్రాధాన్యత సంతరించుకుంది. త్వరలోఏర్పాటుకానున్న 8వ వేతన సంఘం ద్వారా ఈ డీఏను బేసిక్ జీతంలో విలీనం చేసే అవకాశం ఉంది.



తెలుగుభాషోత్సవాలలో పాల్గొన్న విద్యార్థులు

# తెలుగుభాషకు జవసత్వాలు పెంచాలి

**అంతర్జాతీయ తెలుగుభాషా సమావేశాలలో వక్తలు**

## ఉస్మానియా వర్సిటీలో రెండు రోజుల పాటు తెలుగు వేడుకలు

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ, తెలుగు సంపద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సంర్భంగా 4వ అంతర్జాతీయ తెలుగు భాషా సమావేశాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఫిబ్రవరి నెలలో ఒక్కో విశ్వ విశ్వవిద్యాలయాల్లో నిర్వహిస్తున్న సమావేశాల్లో నాల్గవది. తెలుగు...2026 సమావేశాలు రెండవ తెలుగు సాహిత్య కాంగ్రెస్ సంయుక్తంగా జరుగుతున్న ఈ సమావేశాలకు తెలుగుభాషను దీర్ఘకాలం నిలుపుకోవాల్సిన అవసరం, దాని పరిరక్షణకు ఉన్న మార్గాలను అన్వేషించడమే ఈ సదస్సుల ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు సంపద సంస్థ గత మూడు సంవత్సరాలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో ఇలాంటి అంతర్జాతీయ తెలుగు భాషా సమావేశాలను నిర్వహిస్తూ వస్తోంది. ప్రారంభ సదస్సులో ప్రొఫెసర్ వెలుదండ నిత్యానందరావు తెలుగులో పరిశోధనల అవసరాన్ని, పరిశోధన అంశాల ఎంపికలో తీసుకోవాల్సిన మెళకువలను వివరించారు. అనంతరం ప్రాచార్య శలాక రఘునాథ శర్మ తెలుగు భాష మాధుర్యాన్ని, ప్రత్యేకతను వివరించి, దాని పరిరక్షణకు తీసుకోవాల్సిన సులభ మార్గాలను సూచించారు. తెలుగుభాషా మాధుర్యం–పరిరక్షణ మార్గాలు, తెలుగుభాషా పరివ్యాప్తికి అవకాశాలు వంటి అంశాలపై నిర్వహించిన వివిధ సదస్సులో సుమారు 30 మంది పత్రాలను సమర్పించారు. యువ ప్రతినిధులు ఆధునిక సాంకేతికత, ప్రచార–ప్రసార మాధ్యమాల వినియోగంతో తెలుగును ఎలా నేర్చుకోవచ్చో, విస్తరింపజేయవచ్చో వివరించారు. ఈ సమావేశాలు కేవలం ఉపన్యాసాలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రతినిధులుగా పాల్గొనే వారికి కూడా విస్తృత అవగాహన కల్పించేలా రూపొందించారు. తెలుగులో బోధనేతర ఉద్యోగాలు, పత్రికలు, టీవీ ఛానళ్లు, ప్రచురణ రంగంలో ఉన్న అవకాశాలు, భాషా పరిశోధనల్లో డిజిటల్ సాంకేతికత వినియోగం, ప్రవాస దేశాల్లో తెలుగు భాష స్థితిగతులు, నేటి తరానికి ఆటల ద్వారా భాషను నేర్పించే విధానాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నారు.

## భారత్- సీషెల్స్ బంధం
# మరింత బలోపేతం

>> పూర్తి సభ్యదేశంగా స్వాగతించారు. దీని వల్ల హిందూ మహాసముద్రంలో శాంతి, స్థిరత్వం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. భారత్– సెషెల్స్ భాగస్వామ్యానికి మార్గదర్శకం ప్రజల మధ్య సంబంధాలే ఇరు దేశాల బలమని మోదీ అన్నారు. సెషెల్స్‌లో నివసిస్తున్న భారతీయులు అక్కడి సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. తరతరాలుగా స్నేహబంధాన్ని వారు మరింత బలపరుస్తున్నారని తెలిపారు. అ సందర్భంగా సెషెల్స్‌కు 175 మిలియన్ డాలర్ల ఆర్థిక ప్యాకేజీని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ ప్యాకేజీ ద్వారా సామాజిక గృహ నిర్మాణం, ఈమొబిలిటీ, వృత్తి శిక్షణ, ఆరోగ్య సేవలు,రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో ప్రాజెక్టులు అమలు చేయనున్నట్లు ప్రధాని వివరించారు. ప్రధాని మోడీతో భేటీకి ముందు సెషెల్స్ అధ్యక్షుడు హెర్మినీ రాజ్‌ఘాట్‌ని సందర్శించి మహాత్మాగాంధీకి నివాళి అర్పించారు.

## రాజ్ కెసిరెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

>> పిటిషన్‌లో జోక్యం చేసుకోవడానికి ఏమీ లేదని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా రాజ్ కెసిరెడ్డి ఉన్నారని, ఆయనకు రెగ్యులర్ బెయిల్ ఎలా సాధ్యమని ప్రశ్నించింది. హైకోర్టు అన్నీ పరిశీలించాకే బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించిందని అభిప్రాయపడింది. ఈ సందర్భంగా నాగముత్తు వాదనలు కొనసాగించగా ధర్మాసనం పలు వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రధాన కుట్రకు రాజ్ కెసిరెడ్డి కేంద్ర బిందువుగా ఉన్నట్లు మాకు అనిపిస్తోంది. ఈ దశలో మేం జోక్యం చేసుకోవడానికి ఏమీ లేదు. ఆయనకు బెయిల్ ఇస్తే దాని ప్రభావం కేసుపై తీవ్రంగా ఉంటుంది. ఈ కేసులో ఇప్పటివరకు తేలిన లెక్కల ప్రకారం రూ.750 కోట్లు డిపాజిట్ చేసిన షెల్ కంపెనీలతో కెసిరెడ్డికి నేరుగా సంబంధాలున్నట్లు కనిపిస్తోంది అని ధర్మాసనం పేర్కొంది. 9 నెలలుగా రాజ్ కెసిరెడ్డి జైలులో ఉన్నారని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. 700 కోట్లకు పైగా అక్రమాలు చోటుచేసుకున్న వ్యవహారంలో 9 నెలలు జైలులో ఉండటం ఎక్కువేమీ కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసుకు సంబంధించిన అన్ని విషయాలు కోర్టు ముందు ఉంచేందుకు న్యాయవాది సమయం కోరారు. దీంతో ధర్మాసనం తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

10-02-2026, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
అష్టమి ఉ7.27
విశాఖ ఉ.7.55
వర్జ్యం : మ.12.24-2.12
దు.ఉ.8.55-9.41, 2) రా.10.46-11.32
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** కోర్టు వ్యవహారములు, రాజకీయ వ్యవహారములు అనుకూలము. శుభ కార్యాలకు హాజరవుతారు.శ్రమ అధికం.

**వృషభం:** కుటుంబములోని వారి ఆరోగ్య విషయమై ప్రత్యేక శ్రద్ధ కనబరచవలసి ఉంటుంది.క్రయ విక్రయాలలో లాభాలు.

**మిథునం:** ఏదైనా ఒక విషయాన్ని అమలు పరిచే ముందు పూర్వాపరాల పూర్తిగా తెలుసుకొని రంగంలోకి దిగండి.

**కర్కాటకం:** నిర్మాణాత్మకమైన నిర్ణయాలను అమలుచేయుటకు తగిన వ్యక్తులను కలుస్తారు.నూతన విద్యావకాశాలు కలవు.

**సింహం:** వెనువెంటనే కాకపోయినా మీ నిజాయితీ, శ్రమ గుర్తింపుకు వస్తాయి. విందు, వినోదాలు.ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**కన్య :** వ్యాపార పరముగా చెప్పుకోదగిన లాభాలు రాకపోయినా నష్టాలు వుండవు. ఇతరుల విషయంలో జోక్యం వద్దు.

**తుల :** ఆర్థిక సర్దుబాటులో మీ వ్యూహాలు ఫలిస్తాయి. ప్రజా సంబంధాలు మెరుగుపడుతాయి..శ్రమ అధికం.

**వృశ్చికం:** తనఖాలలో ఉంచిన డాక్యుమెంట్లను విడుదల చేసుకుంటారు. ఇతరుకు సాయం అందిస్తారు.

**ధనుస్సు:** వీసా, పాస్పోర్ట్ అంశాలు కలిసి వస్తాయి. రాజకీయ విభేదములకు ఆస్కారమున్నది జాగ్రత్త.ఖర్చులు అధికంగా ఉంటాయి.

**మకరం:** స్వంత విషయాలలో ఇతరుల జోక్యమును రానీయకండి. ప్రముఖులతో పరిచయాలు.కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**కుంభం:** పంచాయితీలు మధ్యవర్తిత్వములు చోటుచేసుకుంటాయి. నష్టం రావలసిన చోట నష్టం రాదు.క్రయ విక్రయాలలో లాభాలు.

**మీనం :** వ్యతిరేక వాతావరణంలో అనుకూల ఫలితాలు సాధించడానికి విశేషంగా కృషి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చట్టాలను మార్చుకొందాం

>> సంస్థలు కూడా డేటా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాయి. మొత్తం 5 గిగావాట్ల సామర్థంతో డేటా సెంటర్లు రాబోతున్నాయి. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా తయారీకి కూడా కార్యాచరణ మొదలైంది. విద్యుత్ రంగంలో ట్రూ అప్ నుంచి ట్రూడౌన్ చేసే పరిస్థితికి వచ్చాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేశాం. 5757 మంది కానిస్టేబుళ్ల నియామకం కూడా పూర్తి చేశాం... వారి స్టైఫండ్ రూ.4500 నుంచి రూ రూ.12,500కు పెంచాం. మార్చిలోగా రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను క్లియర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**రూ.4వేల కోట్లతో రహదారులు కళ కళ..**

సీఎం తన ప్రసంగాన్ని సమావేశంలో కొనసాగిస్తూ రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు చేశాం..మరో రూ.3 వేల కోట్లు ఖర్చు చేసి రోడ్లను నిర్మిస్తున్నాం. పల్లె పండుగ ద్వారా రూ.4 వేల కోట్లు ఖర్చు పెట్టి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. జీ రామ్ జీ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు పెడుతున్నాం. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. జల్ జీవన్ మిషన్ పథకాన్ని గతంలో అస్తవ్యస్తం చేశారు. దాన్ని సరిదిద్ది రూ.25 వేల కోట్లతో ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు ఇస్తాం.
డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతున్నాం, స్కూల్ కిట్లు పంపిణీ చేశాం. ఈసారి 9.88 గ్రోత్ రేట్ సాధించాం. త్వరలోనే డబుల్ డిజిట్ గ్రోత్ సాధించాలి. తలసరి ఆదాయం పెరిగేలా నిర్దుష్టమైన ప్రమాణాలను పెట్టుకున్నాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ కేర్ నిర్వహించాలని నిర్ణయించాం. యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఉచితంగా ఆరోగ్య భీమా కల్పిస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును 2027 పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. రూ.440 కోట్లతో కట్టిన డయాఫ్రమ్ వాల్ ను గత పాలకులు ధ్వంసం చేశారని అన్నారు.

**సంజీవనితో జూలై 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్,**

సమావేశంలో సీఎం ఆరోగ్య అంశాలు,సంక్షేమ వసతి గృహాలపై మాట్లాడుతూ సంజీవని ద్వారా జూలై 2026 నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీ నింగ్, 5 లక్షల మంది హాస్టల్ విద్యార్థుల స్క్రీనింగ్. చేస్తామన్నారు..12 తరగతి వరకూ ఉన్న 70 లక్షల మంది విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్స్ కూడా తయారు చేయాలన్నారు. కేర్ అండ్ గ్రో ద్వారా మాతా శిశు ఆరోగ్యం, పెరుగుదలను నమోదు చేయాలన్నారు. పౌష్టికాహారం అందించటంతో పాటు అవసరమైన సప్లిమెంట్స్ అందించేలా చర్యలు. చేపడతాయన్నారు.. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీలలోనూ పౌష్టికాహారాన్ని అందించేలా కార్యాచరణ ఉండాలి. అవిశ, మునగ, రకరకాల ఆకు కూరల్లో పౌష్టికాహారం లభిస్తుంది..వీలుంటే అన్న క్యాంటీన్లల్లో కూడా పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలి అన్నారు.
నార్మల్ డెలివరీలు పెరిగేలా చూడాలన్నారు. సీజేరియన్ ఆపరేషన్లు తగ్గాలన్నారు. 60 ఏళ్లు దాటితే ఇక ఏ పనీ చేయలేనన్న సైకాలజీని ప్రజల్లో మార్చాలి.
వివిధ వర్గాల ప్రజలతో అధికారులు మాట్లాడుతూ ఉంటే చాలా సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయి... ..మార్చి నాటికి పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ... జనాభా విషయంలో చాలా దేశాల్లో వృద్ధుల సంఖ్య బాగా పెరిగిపోయిందని సీఎం చంద్రబాబు అన్నారు యూరప్‌లోని దాదాపు 20 దేశాల్లో ఏజింగ్ సమస్య ఉంది, లోన్లీగా తయారైంది. సామాజిక వేడుకలే లేవని తెలిపారు.

# నాగాయలంక ఈల చెట్ల దిబ్బ గ్రామంలో దారుణం

## పీతలుపట్టే వృత్తికారులపై దాడులు, వెట్టి చాకిరి

**విజయవాడ.ఫిబ్రవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:** పీతలు పట్టే వృత్తికారులను కూలీకి తీసుకుని వచ్చి.వేట పడని రోజున వారిని శారీరకంగా శిక్షిస్తూ అమానవీయంగా వ్యవహరిస్తున్న కొందరి దుశ్చర్యల బాగోతం వెలుగులోకి వచ్చింది.నాగాయలంకలో ఈల చెట్ల దిబ్బ గ్రామంలో ఈ దారుణం కొనసాగుతుంది దివిసీమ చరిత్రలో ఎన్నడూ ఎరుగని రీతిలో జరుగుతున్న ఘోరం.
నాగాయలంక మండలం ఈల చెట్ల దిబ్బ గ్రామంలో చేపలు,పీతలు వంటి వాటిని పట్టే వృత్తికారులను బంధించి వారి చేత వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు.
తమ ప్రాణాలకు రక్షణ కల్పించి మమ్మల్ని విడిపించండి మహాప్రభూ అంటూ వేడుకుంటున్న ఎస్టీ కులానికి చెందిన ఈ మైదాన ప్రాంత ఆదివాసులు కోరుతున్నారు.
నాగాయలంక మండలం ఈల చెట్ల దిబ్బ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు మైదాన ప్రాంత ఆదివాసీలు పీతల వేటకు వెళ్లాలని డబ్బు ఆశ చూపించి వారిని ఈల చెట్ల దిబ్బ గ్రామానికి తీసుకొని వెళ్లి మడ అడవుల్లో వారిచేత పీతలు వేట చేయిస్తున్నారు.
మొదటి రెండు రోజులు కావలసినవి ఇచ్చి తర్వాతి రోజు నుంచి వారికి మద్యం పోయించి దొంగ లెక్కలు రాసి వీళ్లే వాళ్లకి బాకీ ఉన్నట్లు దొంగ లెక్కలు పుట్టించి బందీలుగా చేసి వారిచే వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని బాధితులు వాపోతున్నారు.
వేటపడని రోజుల్లో కొంతమందిని ఈ దుర్మార్గులు తలకిందులుగా చెట్టుకు వేలాడదీసి కర్రలతో కొట్టి హింసిస్తున్నారని వారి బాధను వెలగకుతున్నారు
మహిళలు చిన్నపిల్లలు అని కూడా చూడకుండా గదిలో బంధించి దాడులకు పాల్పడుతున్నారని వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారి నుంచి మాకు విముక్తి కల్పించాలని అధికారులకు విన్నవించుకుంటున్నారు
వాళ్ల కుటుంబ సభ్యులు బంధువులు చనిపోయిన పంపించకుండా వారి ఆధార్ కార్డులు రేషన్ కార్డులు లాక్కుని వారిని గదిలో బంధించి చిత్ర హింసలకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. యానాదులుగా పుట్టటమే మేము చేసిన తప్పా అని అధికారులను ప్రశ్నిస్తున్నారు? ధైర్యం చేసి ఎవరన్న ఎదురు తిరిగితే వారిని కనపడకుండా చేస్తున్నారని వారి ముందు మాట్లాడాలన్నా భయమేస్తుందని ఆ దుర్మార్గుల నుండి వారికి విముక్తి కల్పించాలని అధికారులను వేడుకుంటున్నారు. ఈ గ్రామంలోనే మండలంలో ఇంకొన్ని గ్రామాల్లో ఇలాగే యానాదులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ యానాదులను బందీలుగా చేస్తున్నారని వారందరికీ విముక్తి కల్పించాలని అధికారులను వేడుకుంటున్నారు
గతంలో ఇలాంటి ఘటనలపై గుంటూరు జిల్లాలో కూడా పలు కేసులు నమోదయ్యాయని అధికారులు ఎవరన్నా విచారణకు వస్తే వారిని డబ్బుతో కొనేసి వీరిని అడవుల్లో దాచేస్తున్నారని ఎవరైనా నోరు విప్పితే పీక మీద కత్తి పెట్టి చంపేస్తామని బెదిరిస్తున్నారని అక్కడి యానాదులు భయభ్రాంతులకు గురవుతున్నారు.
వెంటనే ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్న దుర్మార్గులపై ప్రభుత్వం చర్యలు చేపట్టి వారిని వారి సొంత గ్రామాలకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.



సోమవారం న్యూఢిల్లీలో పరీక్షా పే చర్చ 2026 కార్యక్రమంలో విద్యార్థులతో సంభాషిస్తున్న ప్రధాని మోడీ

# నాలుగు ఎన్ఐటిటిటి కేంద్రాలు

>> స్థానిక పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రంగాల వారి శిక్షణ కార్యక్రమాల రూపకల్పన చేపడుతున్నట్లు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ లో NITTTR సేవల వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేకంగా అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి వివరంగా సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వి.గిగిగిళి ప్రధాన సంస్థలు దేశంలో భోపాల్, చండీగఢ్, చెన్నై, మరియు కోల్ కతాలలో ఉన్నాయని చెప్పిన కేంద్ర మంత్రి వీటికి అనుబంధంగా విజయవాడ (ఆంధ్రప్రదేశ్) సహా పలు చోట్ల విస్తరణ కేంద్రాలు ఉన్నాయని వెల్లడించారు.
2016లో స్థాపించబడిన చెన్నై వి.గిగిగిళి ఆధ్వర్యంలో నడుస్తున్న విజయవాడ విస్తరణ కేంద్రం ప్రస్తుతం గుంటూరు జిల్లా మంగళగిరిలో ఉన్న సాంకేతిక విద్య, శిక్షణ మండలి ప్రాంగణం నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాల పరిధిని విస్తరించినందుకు జాతీయ విద్యా విధానం (వినిశ) 2020 కి అనుగుణంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. వీటిలో స్వయం అభ్యాసానికి తోడ్పడే ఆన్లైన్ ఓపెన్ కోర్సులు శీజూతిత్రిలీ వేదిక ద్వారా అందించడం, ఈ ప్రశిక్షణ్ అనే లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఉన్నట్లు చెప్పారు. రాష్ట్ర సాంకేతిక విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్ లు, ఇంజనీరింగ్ కళాశాలలు మరియు ఇతర ఉన్నత విద్యాసంస్థలతో సహకారాన్ని పెంచి, అవసరాల ఆధారిత కార్యక్రమాలు, సామర్థ్య అభివృద్ధి చర్యలు మరియు హిందీతో పాటు ఇతర భారతీయ భాషల్లో శిక్షణ మాడ్యూళ్ళ అభివృద్ధి వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు ఏలూరు ఎంపీకి ఇచ్చిన సమాధానంలో మంత్రి వివరించారు.

# ప్రజలపై విద్యుత్ భారం లేదు..

>> వల్ల వేగంగా ట్రాన్సిషన్ జరుగుతుంది. గతంలో ఏపీలో నీరు, విద్యుత్ విషయంలో లోటు ఉండేది. ఇప్పుడు మిగులు పరిస్థితులు నెలకొంటున్నాయి. ఒక మీటరు వరకు భూగర్భ జలాలను పెంచటం ద్వారా దాదాపు రూ.4 వేల కోట్ల రూపాయలు ఆదా అవుతుంది." అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.
చిన్న రైస్ మిల్లు పెట్టడానికి 30కు పైగా అనుమతులు కావాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితి పోవాలి. చిన్నపాటి వ్యాపారం ప్రారంభించడానికి 30 చోట్లకు తిరగడం కష్టసాధ్యమైన అంశం. మరోవైపు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతున్నాం... వివిధ కీలక శాఖల్లో నిబంధనలను సరళతరం చేయాలి. అగ్నిమాపక, పురపాలక, అటవీ, స్కూల్ ఎడ్యుకేషన్ ఇలా వేర్వేరు శాఖల్లో నిబంధనలను మరింత సడలించాలి. నిర్దేశిత కాలపరిమితి ముగిసిన తర్వాత చట్టాలను సమీక్షి ంచుకోవాల్సిన అవసరం ఉంది. సంస్కరణల్లో ముందుండాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి ఎలాంటి ఆటంకమూ రాకూడదు. శాండ్, మైన్ తదితర అంశాల్లో నిబంధనలు సులభంగా ఉండాలి.సింగిల్ విండో విధానం అనుసరించాలన్నారు.. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ కూడా రానీయకుండా ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల అధికారుల నుంచి ఇబ్బందులు వస్తున్నాయనే ఫిర్యాదులు ఇంకా వస్తున్నాయి. రాజధాని ప్రాంతంలో నిర్మాణాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా మెటీరియల్ సరఫరాకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సేవలను అందుబాటులోకి తేవాలి. వీటి గురించి చాలా కాలంగా మాట్లాడుతున్నాం... దేవదాయం వంటి శాఖలు ఇంకా గాడిలో పడాల్సి ఉంది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా పనులు పూర్తి చేసుకోగలిగేలా చేయడమే సుపరిపాలన. ఆ దిశగా అందరూ కృషి చేయాలి.. అందరూ భాగస్వాములు కావాలి." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నాణ్యమైన ఉత్పత్తులు వస్తేనే ఎక్కువ మార్కెట్ సాధ్యం అవుతుంది. స్వయం సహాయ సంఘాలకు కూడా స్వయం అనే పేరిట బ్రాండ్ రూపొందించాం.
ఈ బ్రాండ్ ద్వారా వారు తయారు చేసిన ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్ అందుబాటులోకి వస్తుంది. అరకు కాఫీ తరహాలోనే కోకో పంటకు కూడా మంచి బ్రాండింగ్ రావాలి. ఉత్పత్తుల నాణ్యతతో పాటు బ్రాండ్ ఇమేజ్ ఉండేలా చూడాల్సిన అవసరం ఉంది. నగర ప్రాంతాల్లో ఎస్టీపీల నిర్మాణం కోసం అవసరమైన మేరకు భూసేకరణ చేపట్టాలి...దీనికి అవసరమైన నిధులను పీసీబీ సమకూరుస్తుంది. రూ.300 కోట్ల వ్యయంతో ఎస్టీపీల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో లెగసీ వేస్ట్‌ను వేగంగా క్లియర్ చేయాలి. 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యంగా ప్రణాళికలు చేయాలి. ఉగాది నుంచి పాఠశాలల్లో గ్రీన్ కవర్ కోసం దేశీయ వృక్ష జాతుల పెంపకంపై కార్యాచరణ రూపొందించాలి. గ్రీన్ కవర్ పెంచే విషయంలో విద్యార్థులను భాగస్వాములను చేయటం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. తీర ప్రాంతంలో ఆర్కిడ్స్ సాగు ద్వారా రైతులకు ఆదాయం, కోత నివారణ సాధ్యం అవుతుంది. పన్నులను పూర్తి స్థాయిలో వసూళ్లు చేయాలి... అలాగని వ్యాపారులను వేధించి వసూలు చేయవద్దు.. రాష్ట్ర ఖజానాకు నష్టం రాకూడదని సిఎం అన్నారు.

# అంబటికి బెయిల్

>> ఉన్నారు. ఈ కేసులో బెయిల్ మంజూరైనప్పటికీ, ఇతర కేసుల్లో రిమాండ్ కొనసాగుతోంది. గత నవంబర్ 12న నమోదైన ఒక కేసులో ఈ నెల 22 వరకు రిమాండ్ పొడిగించింది. అంబటి మీద మొత్తం 36కు పైగా కేసులు ఉన్నాయి. గుంటూరు, ఈస్ట్ గోదావరి, బాపట్ల, కర్నూలు, నెల్లూరు జిల్లాల్లో నమోదయ్యాయి.ఇక తనపై ఉన్న కేసులు క్వాష్ చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అంబటి పిటిషన్‌ను దాఖలు ఫిబ్రవరి 11కు వాయిదా వేసింది.

## రేపటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

**విజయవాడ.ఫిబ్రవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఈనెల 11వ తేదీ నుండి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు సమాచారం. మొత్తం 20 పని దినాలుగా సమావేశాలు కొనసాగునట్లు నిర్ణయించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిపై, ప్రభుత్వం ఆకర్షించిన పెట్టుబడులపై పెట్టుబడులపై, రాష్ట్రంలో అమలు చేస్తున్న జల వనరుల నిలవలపై, నిర్మాణాలపై సుదీర్ఘ చర్చను కొనసాగించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. కనీసం ఈ సమావేశాలకైనా గతంలో అధికారం చలాయించిన వైకాపా సభ్యులు హాజరవ్వాలని ఇప్పటికే సూచించినట్లు సమాచారం. సమావేశాలకు హాజరు కాకపోతే వారి జతపత్యాలను నిలిపేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదన చేసినట్లు తెలియ వచ్చింది . ముఖ్యంగా ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి అసెంబ్లీ ద్వారా సూచన చేయాలని ప్రభుత్వ వర్గంలో చర్చ జరిగింది. అందువలన మార్చి మొదటి వారం వరకు సమావేశాలు కొనసాగే అవకాశం ఉందని విశ్వసనీయంగా తెలిసింది. ఈనెల 11వ తేదీన స్పీకర్ అధ్యక్షతన జరిగే బీఏ సి సమావేశంలో నిర్ణయించే అవకాశం ఉంది.

## రాజకీయంగా దెబ్బతీసేందుకే అక్రమ సంబంధాలు అంటగడుతున్నారు: తేజ్ ప్రతాప్ యాదవ్

**పాట్నా, ఫిబ్రవరి 9:** ఆర్జేడీ నేతలు తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆ పార్టీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ ఆరోపించారు. అనుష్కా యాదవ్ అనే మహిళతో తనకు సంబంధాలు ఉన్నట్లు వస్తున్న వార్తలపై అభ్యంతరం తెలిపారు. ఆధారరహితంగా వదంతులు వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కుట్ర వెనుక ఆర్జేడీ మహువా ఎమ్మెల్యే ముఖేశ్ రోషన్ ఉన్నాడన్నారు. తన సోదరుడు తేజస్వీ యాదవ్‌కు సన్నిహితులైన పలువురు ఆర్జేడీ నేతలు తన రాజకీయ జీవితాన్ని దెబ్బతీయడానికి కుట్ర పన్నుతున్నారని తేజ్‌ప్రతాప్ అన్నారు. అందులో భాగంగానే ఓ మహిళతో తనకుఅక్రమ సంబంధం ఉన్నట్లు తప్పుడు వార్తలు ప్రచారం చేసి, పార్టీ నుంచి బహిష్కరించేలా చేశారన్నారు. ఇప్పుడు ఆ మహిళకు కుమార్తె పుట్టినట్లు వస్తున్న వార్తలు తనను తీవ్ర వేదనకు గురి చేస్తున్నాయన్నారు. ఈ విషయంపై కోర్టుకు వెళ్తామన్నారు. తేజ్ ప్రతాప్ 2018లో బీహార్ మాజీ ముఖ్యమంత్రి దరోగా రాయ్ మనవరాలు ఐశ్వర్యను వివాహం చేసుకున్నారు. అయతే వీరి మధ్య విభేదాలు రావడంతో కొన్నేళ్లుగా విడిగా ఉంటున్నారు. ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల సమయంలో తేజ్ ప్రతాప్ ఫేస్‌బుక్‌లో ఆయన ఒక మహిళతో ఉన్న ఫొటో ప్రత్యక్షమైంది. ఆమె పేరుఅనుష్క యాదవ్ అని, గత 12 ఏళ్లుగా తాము రిలేషన్‌లో ఉన్నట్లు ఆ పోస్టులో ఉండడంతో అప్పట్లో అది వైరల్‌గా మారింది.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

10-2-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 10 పేజీలు: 8+4 వెల: 6.50



రేపటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు 2

భక్తులకు ఇక తేలికగా తిరుమల లడ్డూ ప్రసాదం 5


జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.16,855 కోట్ల నిధులు

ఎంపి మేడా రఘునాథరెడ్డి ప్రశ్నకు కేంద్రమంత్రి సోమన్న జవాబు

## గ్రామాల్లో 75% ఇళ్లకు నీటి కనెక్షన్లు



**రాజంపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో జల్ జీవన్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లకు 74.87శాతం లై కనెక్షన్ ఇవ్వడం పూర్తయిందని కేంద్ర జలశక్తి మంత్రి సోమన్న వెల్లడించారు. సోమవారం రాజ్యసభలో జరిగిన చర్చలో రాష్ట్రంలో జలజీవన్ మిషన్ పురోగతిని ఎంపీ మేడా రఘునాథరెడ్డి కోరారు. ఎందుకు కేంద్రమంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. జల్ జీవన్ మిషన్ ప్రారంభమైన ఆగస్టు 2019 నాటికి రాష్ట్రంలో కేవలం 30,74,310 గ్రామీణ ఇళ్లకు (32.18!!) మాత్రమే నల్లా నీటి కనెక్షన్లు ఉన్నాయన్నారు. మిషన్ అమలులోకి వచ్చిన తర్వాత అదనంగా 40,78,016 ఇళ్లకు నల్లా నీటి కనెక్షన్లు అందించబడ్డాయన్నారు. 6.2.2026 నాటిక రాష్ట్రంలోని 95,53,169 గ్రామీణ ఇళ్లలో 71,52,326 ఇళ్లకు (74.87!!) కుళాయి నీటి కనెక్షన్లు పూర్తయ్యాయన్నారు. పథకం అమలు బాధ్యత రాష్ట్రాలదే ఉన్నారు. కేంద్రం సహకారం మాత్రమే అందిస్తుందన్నారు.

తాగునీరు రాష్ట్ర పరిధిలోని అంశం కావడంతో ప్రణాళిక, అమలు, నిర్వహణ బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వానివే అన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం సాంకేతిక, ఆర్థిక సహాయం అందిస్తూ మద్దతుగా నిలుస్తోందన్నారు. జల్ జీవన్ మిషన్ కింద 201920 నుండి 2025 26 వరకు ఆంధ్రప్రదేశ్‌కు 16,855.66 కోట్ల నిధులు కేంద్ర వాటాగా కేటాయింపు జరిగిందన్నారు. ఇందులో 2,324.89 కోట్లు నిధులు ఉపసంహరించుకోగా 2,316.42 కోట్లు వ్యయం చేయబడిందన్నారు. నీటి నాణ్యత – ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు ప్రాధాన్యంఫ్లోరైడ్ వంటి రసాయన కాలుష్యంతో ప్రభావిత ప్రాంతాలకు జల్ జీవన్ మిషన్‌లో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్రం తెలిపింది.

సురక్షి త ప్రత్యామ్నాయ నీటి వనరులతో పైప్ నీటి సరఫరా పథకాలు అమలు చేయాలని రాష్ట్రాలకు సూచనలు చేయడం జరిగింది అన్నారు. జల్ జీవన్ మిషన్‌ను డిసెంబర్ 2028 వరకు పొడిగించినట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు.

భారత్- సీషెల్స్ బంధం

## మరింత బలోపేతం

ప్రధాని మోడీతో ఆ దేశ అధ్యక్షుడు హెర్మినీ చర్చలు

రక్షణ, ఆరోగ్యం, సముద్ర భద్రత తదితర అంశాలపై కీలక ఒప్పందాలు

సీషెల్స్‌కు ఆర్థిక సాయం ప్రకటించిన మోడీ



న్యూఢిల్లీలో సోమవారం ప్రధాని మోడీతో భేటీ అయిన సీషెల్స్ అధ్యక్షుడు హెర్మినీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** భారత పర్యటనకొచ్చిన సెషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, సముద్ర భద్రత, సస్టైనబిలిటీ, వాతావరణ మార్పులకు అనుగుణ చర్యలు వంటి అంశాల్లో సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. రక్షణ, ఆరోగ్యం, సముద్ర భద్రత తదితర అంశాలపై కీలక ఒప్పందాలు జరిగాయి. అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ, సెషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ సంయుక్త ప్రకటన చేశారు. సెషెల్స్ భారత్‌కు కీలక సముద్ర పొరుగుదేశమని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. "భారత్ సెషెల్స్ బంధం భౌగోళిక సంబంధమే కాదు, చరిత్ర, విశ్వాసం, భవిష్యత్ దృష్టితో కూడిన భాగస్వామ్యం. సెషెల్స్ అవసరాల ప్రకారం అభివృద్ధి సహకారం అందిస్తున్నాం" అని మోడీ తెలిపారు. రక్షణ సహకారం, సముద్ర భద్రత ఇరు దేశాల సంబంధాల్లో ప్రధాన స్తంభాలని మోడీ స్పష్టం చేశారు. సెషెల్స్‌ను కొలంబో సెక్యూరిటీ కాన్క్లేవ్‌లో >>2

# చట్టాలను మార్చుకొందాం

ప్రపంచంతో పోటీ పడాలంటే చట్టాలలో మార్పు రావాలి..

సంక్షేమంతోనే అసమానతల తగ్గుదల

టెక్నాలజీతో మరిన్ని అవకాశాలు

మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**విజయవాడ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తప్రతినిధి:** అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి,సంక్షేమం అందినప్పుడే రాష్ట్రం అభ్యున్నతి సాధించినట్టుగా భావించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని... వాటిని నిబద్ధతతో క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుందన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలపై చర్చించారు. 202627లో కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఇక రియల్ టైమ్ గవర్నెన్సులో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగంపై సమావేశంలో ప్రస్తావించారు. నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూయర్ విధానం అమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిచంద్రబాబు మాట్లాడుతూ. ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను నెల వారీగా సమీక్షించుకోవాలి, క్షేత్రస్థాయిలో పనుల్ని బేరీజు వేసుకోవాలి. ప్రతీ నెలా 2 సార్లు కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ ద్వారా ప్రాజెక్టులకు ఆమోదం ఇస్తున్నాం. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇంఛార్జ్ మంత్రులు కూడా అదే వేగంతో పనులు జరిగేలా చూడాలి. గత 19 నెలల్లో ఏపీలో చేపట్టిన కార్యక్రమాలు, టెక్నాలజీ సహా ఏఐ అప్లికేషన్ల వినియోగం ఎలా జరుగుతుందో అంచనా వేసుకోవాలి. ప్రతీ మూడు నెలలకోసారి ప్రభుత్వ ప్రగతి... పనుల పురోగతిపై బేరీజు వేస్తున్నాం. ఇలా ఎప్పటికప్పుడు బేరీజు వేసుకోవడంతో నిర్దేశించుకున్న లక్ష్యాలను ఏమేరకు చేరుకున్నామన్నదానిపై స్పష్టతతో ఉంటున్నాం. గడచిన 19 నెలల్లో అగాధం, అంధకారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేశాం. వ్యవస్థలను తిరిగి గాడిన పెట్టగలిగాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్ల తల్లుల ఖాతాల్లో వేశాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మొబిలిటి పెరిగింది... 4.29 కోట్ల మేర ఉచిత ప్రయాణాలు ఇప్పటి వరకూ జరిగాయి. ప్రస్తుతం ఉన్న బస్సులతోనే ఆక్యుపెన్సీ పెరిగింది. అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 6,310 కోట్ల ఆర్థిక సహకారం అందించాం. రాయలసీమలో హార్టికల్చర్ హబ్, కోస్తాలో ఆక్వా కల్చర్ పెంచేలా చర్యలు చేపట్టాం. రైతు ఆత్మహత్యలనేవి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం... ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే.. వాటిని అధ్యయనం చేసి రైతులను ఆదుకుంటున్నాం. దీపం 2.0 ద్వారా 4 విడతల్లో 3.64 కోట్ల గ్యాస్ సిలెండర్లు ఇప్పటి వరకూ ఇచ్చాం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా రూ.58 వేలకోట్ల మేర ఆర్థిక చేయూత అందించాం. సంక్షేమ పథకాలు అవసరమా...? అనే చర్చ సరికాదు... పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు అవసరమే"అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులకు ఇప్పటి వరకూ రూ.24 వేల కోట్లు ఖర్చు చేశాం. క్వాంటం వ్యాలీకి ఇటీవలే శంకుస్థాపన చేసి అమరావతిని క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంగా మారుస్తున్నాం. విశాఖలో గూగుల్‌తో పాటు ఇతర >>2

## ఢిల్లీకి ముఖ్యమంత్రి

నేడు అమిత్ షా, సీతారామన్‌తో భేటీ

**విజయవాడ.ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం ఐదుగురు కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు కలవనున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతారు. కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌లతో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, వివిధ పథకాలు, కార్యక్రమాలకు నిధుల కేటాయింపుపై కేంద్రమంత్రులతో ముఖ్యమంత్రి చర్చిస్తారు. భేటీల అనంతరం సాయంత్రం 5 గంటలకు అమరావతికి తిరుగుప్రయాణం అవుతారు.

## అంబటికి బెయిల్

అయినా జైలులోనే!

క్వాష్ పిటిషన్‌పై విచారణ

11కు వాయిదా వేసిన హైకోర్టు



**విజయవాడ, ఫిబ్రవరి9, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరైంది. స్పెషల్ మొబైల్ కోర్టు అంబటికి బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇదే కేసులో అంబటిని కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. అయితే అంబటి రాంబాబు పీటీ వారెంట్ కేసులో రిమాండ్‌లోనే ఉండనున్నారు.ప్రస్తుతం అంబటి రాంబాబురాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో >>2

## రాజ్ కెసిరెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

మద్యం కుంభకోణం కేసు



**విజయవాడ ఫిబ్రవరి 09 ప్రభాత వార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో జరిగిన ఏపీ మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయన బెయిల్ వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని తెలిపింది. ఈ కేసులో ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో రాజ్ కెసిరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. రాజ్ కెసిరెడ్డి తరపున సీనియర్ న్యాయవాది నాగముత్తు వాదనలు ప్రారంభించగానే ఈ >>2

పంచాయతీరాజ్ పథకాలకు

# 11,328 కోట్లు

రూ.10వేల కోట్ల పనులు ఇప్పటికే ప్రారంభం: డి. సిఎం పవన్

క్షేత్రస్థాయిలో అధికారుల ఉదాసీనత తగ్గాలి

జల్‌జీవన్ మిషన్‌కు రూ. 25 వేల కోట్లు సమీకరణ



మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో డి.సిఎం పవన్


**విజయవాడ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అధికారులకు సూచించారు. సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన వివిధ శాఖల కార్యదర్శుల సమీక్షలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని సూచించారు. క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనన్నారు. తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని, అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని స్పష్టం చేశారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నామన్నారు. పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ.11,328 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ.25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10వేల కోట్ల పనులు ప్రారంభమయ్యాయని డిప్యూటి సిఎం పవన్ అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేస్తున్న పథకాలపై సమీక్షించుకుంటున్నట్టు చెప్పారు. పల్లె పండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా పెద్ద ఎత్తున కోట్లాది రూపాయల విలువైన పనులు ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. ఇవన్నీ ప్రజలకు అందుబాటులోకి రావాల ఈ సేవలన్నీ ప్రజలకు చేరేలా అధికారులు పని చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. నగర వనాలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అటవీశాఖ ద్వారా చేపడుతున్నామని వెల్లడించారు. తక్కువ ఆర్థిక వనరులతోనే రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రప్రభుత్వానికి పూర్తిగా సహకారం అందిస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. నిధుల కొరత ఉన్నప్పటికీ నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఉదాసీనత లేకుండా పని చేయాలన్నారు. దీనిని అధిగమించేలా మన కార్యచరణ ఉండాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ గ్యాప్స్ సవరించుకుని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో అమలు అవుతున్న కార్యక్రమాల్ని పర్యవేక్షించాలని డిప్యూటీ సీఎం కోరారు.

## ఫస్ట్.. విజయవాడ

2- గాజువాక, 3- కాకినాడ

నియోజకవర్గాల ర్యాంకులు ప్రకటించిన ప్రభుత్వం

ఎ-ప్లస్‌లో 21, ఎ గ్రేడ్‌లో 15 సెగ్మెంట్లు



**విజయవాడ.ఫిబ్రవరి 9,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం నియోజకవర్గాల వారీగా ర్యాంకులు ప్రకటించింది. ప్రధాన ఇండికేటర్లను దృష్టిలో పెట్టుకొని ఈ ర్యాంకులు ప్రకటించారు. కూటమి ఎమ్మెల్యేలు 164 అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అనేక కేటగిరీల వారీగా పలు అంశాల పైన నియోజకవర్గాల్లో పని తీరు ఆధారంగా ఈ ర్యాంకు లను ఖరారు చేసారు. ర్యాంకులను అధికారుల సమక్షంలో వెల్లడించటం ద్వారా రానున్న రోజుల్లో తీసుకురావాల్సిన మార్పులు.. చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి సీఎం చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. ఏపీ ప్రభుత్వం నియోజకవర్గాలకు ర్యాంకులు కేటాయించింది. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. వివిధ అంశాలను ప్రాతిపదికన తీసుకుని నియోజకవర్గాలకు ర్యాంకులు కేటాయించారు. ప్రతి నియోజకవర్గానికి మార్కులతో పాటుగా..ఎ+, ఎ.బీ గ్రేడులుగా అసెంబ్లీ నియోజకవర్గాలను విభజించారు. శాసనసభ్యుల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, ఫైళ్ల క్లియరెన్స్, గతంతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితులు ఇలాంటి అంశాలను ప్రాతిపదికగా తీసుకుని నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వ హించారు. ఈ సర్వేల వివరాలను తాజాగా వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఎ+ గ్రేడులో 21 అసెంబ్లీ నియోజకవర్గాలకు చోటు దక్కింది. ఎ గ్రేడులో 153 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. >>2

## ప్రజలపై విద్యుత్ భారం లేదు..


ఆర్టీసీలో వెయ్యి విద్యుత్ ఆధారిత బస్సులు కొనుగోలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి స్పష్టం చేశారు. ట్రూ డౌన్ ఫలితాలు ప్రజలకు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యుత్ కొనుగోలు భారాన్ని కూడా తగ్గించుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వ్యవసాయంలో ఏఐ సాంకేతికత, విద్యుత్, విత్తన నిర్వహణ, డ్రోన్లు, యాంత్రీకరణ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయం లోమంత్రులు, కార్యదర్శులతో ముఖ్యమంత్రి భోజన అనంతర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరు, ప్రభుత్వ పాలసీలు, పథకాల అమలుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్, మెరుగైన ధరలు లభించేందుకు ఉన్న అవకాశాలపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ఉండాలి. గ్లోబల్ మార్కెట్ ఉండే పంటలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. రాయలసీమను ఉద్యాన రంగంలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు ప్రైవేటు పెట్టుబడులపైనా దృష్టి పెట్టాలి. ప్రస్తుతం రాయలసీమ నుంచే 220 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోంది... త్వరలోనే 400 మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని చేరుకుంటాం. ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు వరకూ 4 లేన్ రైల్వే లైన్ వస్తోంది... స్పీడ్ ట్రైన్ ప్రాజెక్టు కూడా త్వరలోనే సాకారమవుతుంది. నెట్ జీరో ఎమిషన్ కాన్సెప్టుతో విద్యుత్ ఉత్పాదన జరగాలి. పీఎం కుసుమ్, సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులు వేగంగా చేపట్టాలి. రూ.3.90కే విద్యుత్ కొనుగోలు ధర తగ్గేలా చర్యలు తీసుకుంటున్నాం. ఆర్టీసీలో కనీసం వెయ్యి బస్సులను ఈవీగా మార్చాల్సిన అవసరం ఉంది. కుప్పంలో ఇటీవల ఓ 5 వేల పైచిలుకు ఇసైకిళ్లు పంపిణీ చేశాం... ఈ తరహా విధానాల >>2

## దేశవ్యాప్తంగా నాలుగు ఎన్ఐటిటిటి కేంద్రాలు

పరిశ్రమలకు తగ్గట్లుగా సాంకేతిక ఉపాధ్యాయ శిక్షణ

చెన్నై సంస్థకు అనుబంధంగా వ్యవసాయ విస్తరణ కేంద్రం



**విజయవాడ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:** మారుతున్న అవసరాలకు అనుగుణంగా సాంకేతిక విద్యను తీర్చిదిద్దేందుకు "జాతీయ సాంకేతిక ఉపాధ్యాయ శిక్షణ మరియు పరిశోధన సంస్థల (ఎన్ఐటిటిటి)"కు "డీమ్డ్ టు యూనివర్సిటీ" హోదా కల్పించినట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ చెప్పారు. ఎన్ఐటిటిటి ద్వారా వివిధ రాష్ట్రాలలో నిర్వహిస్తున్న సాంకేతిక ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో సోమవారం కేంద్ర మంత్రి సుకాంత మజుందార్ సమాధానం ఇచ్చారు. దేశంలో ఉన్న మొత్తం నాలుగు "జాతీయ సాంకేతిక ఉపాధ్యాయ శిక్షణ మరియు పరిశోధన సంస్థల (ఎన్ఐటిటిటి)" ద్వారా గత ఐదేళ్లలో 4,45,074 టీచర్లకు సాంకేతిక శిక్షణ ఇచ్చినట్లు తెలిపిన కేంద్రమంత్రి, ఇందుకోసం ఐదేళ్లలో 776.57 కోట్ల నిధులు వెచ్చించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. NITTTR సంస్థాగత బలోపేత చర్యల్లో భాగంగా అవసరాల ఆధారిత సాంకేతిక అధ్యాపక శిక్షణ అభివృద్ధి కార్యక్రమాలు, తక్కువ భాగస్వామ్యం ఉన్న రాష్ట్రాల్లో శిక్షణ లోపాలను గుర్తించేందుకు ప్రాంతీయ సహకారం, కోర్సుల సమాచారం ప్రచారం, సామాజిక మాధ్యమాల వినియోగం, అలాగే >>2


నైతిక విలువలు విడిచిపెట్టి పూజ చేసినా, జపం చేసినా, ధ్యానం చేసినా అది భక్తి కాదు రాక్షసభక్తి.

-బెర్నార్డ్ షా

# 'ఆర్డర్లీ' వ్యవస్థకు మంగళం ఎప్పుడు?

రాజ్యాలు అంతరించినా, రాజులు పోయినా, ఆ అవశేషాలు ఎంతోకొంత ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అంతకంతకు పెరిగిపోతున్న విఐపి సంస్కృతి అటుసాధారణ ప్రజలతోపాటు, ఇటు అధికార వర్గాలను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వాహనాలకు ఎర్ర బుగ్గ, నీలి బుగ్గ పెట్టుకోడానికి వీలు కల్పించే నిబంధనలు రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం దాదాపు ఎనిమిది సంవత్సరాల క్రితమే ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆబుగ్గ సంస్కృతికిమంగళం పాడినట్లేనని, ఆవాహనాలు కనుమరుగుఅవుతాయని అందరూ భావించారు. అత్యవసర సేవలు అందించే అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు, కొన్ని పోలీసు వాహనాలు లాంటి వాటికి మాత్రమే నీలిదీపాన్ని వాడేందుకు మినహాయింపు ఇచ్చారు. ఎర్ర, నీలిదీపాలు తొలగింపునకు వీలుగా కేంద్రం మోటారు వాహనాల నిబంధనల 1989కి సవరణ చేస్తున్నట్లు అప్పట్లో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఉన్నత స్థాయిలో ఉన్న కొందరు వ్యక్తులు వాడే వాహనాలపై ఈ బుగ్గలు ఏర్పర్చ డానికి వీలు లేదని, సైరన్లు కూడా రద్దుచేస్తున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి ఆనాడే ప్రకటించారు. ఈ వాహనాలపై ప్రత్యేక దీపాలను ఎప్పుడో తొలగించాల్సి ఉందని, ప్రధాని మోడీ కూడా అభిప్రాయపడ్డారు. 2017మే ఒకటో తేదీ నుండి అమలు అవుతున్నట్లు చెప్తున్నా ఇప్పటికీ కొందరు విఐపిలు, ఆ సంస్కృతిని కొనసాగిస్తూనే ఉన్నాయి. కొందరు సీనియర్ అధికారులు కూడా సైరన్ మోగిస్తున్నారు. ఇంకా ఇది పూర్తిగా సమిసిపోలేదనే చెప్పొచ్చు. బుగ్గకార్లే కాదు వెట్టిచాకిరికి అద్దంపడుతూ ఆర్డర్లీవ్యవస్థ కూడా నేటికీ ప్రజాస్వామ్యంలో కొనసాగుతుండడం దురదృష్టకరం. ప్రధానంగా పోలీసు శాఖలో దశాబ్దాల తరబడిసాగుతున్న ఈ వెట్టిచాకిరిని అంతమొందించేందుకు ఎన్నిసార్లు ప్రయత్నాలు చేస్తున్నా అది ఏదో ఒకరూపంలో కొనసాగుతూనే ఉన్నది. ఆర్డర్లీవ్యవస్థ అన్నా, మరో పేరుతో పిలిచినా బ్రిటిష్ కాలం నుండే మొదలైన ఈ దుస్సంప్రదాయాన్ని స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా పారద్రోలలేకపోతున్నారు. గతంలో ఈ విషయం ఎన్నోసార్లు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి పాలకుల దృష్టికి వచ్చింది. 1979లో ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఈ వ్యవస్థను రద్దుచేస్తూ సెప్టెంబరు 19వ తేదీన జీవో నెం.612 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యామ్నాయంగా అప్పటివరకు ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించుకుంటున్న అధికారులకు కాంపెన్సెటరీ అలవెన్సు కింద రూ.120నుంచి రూ.250 వరకు అదనంగా చెల్లించాలని ఆదేశించారు. అయితే ఒకటి, రెండు నెలలు తాత్కాలికంగా ఈ వ్యవస్థ ఆగిపోయినా ఆతర్వాత యధా తథంగా కొనసాగింది. అటు ప్రభుత్వం ఇచ్చేకాంపెన్సె టరీ అలవెన్సు తీసుకుంటూనే మరోకపక్క ఆర్డర్లీని నియ మించుకోవడంతో అటు డబ్బుపోతున్నది, ఇటు వ్యవస్థను నియంత్రించలేకపోతున్నామనే భావనతో1988 అక్టోబరు 31న కాంపెన్సెటరీ అలవెన్సు ను నిలిపివేస్తూ ఉత్తర్వును జారీచేశారు. అలవెన్సు రద్దు కావడంతో తిరిగి వారిని నియమించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయింది. దీంతో ఈవ్యవస్థవల్ల ముఖ్యంగా హోంగార్డులు, మరికొందరు కానిస్టేబుల్స్ కూడా తీవ్రఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. మళ్లీ ఇదే విషయం ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ దృష్టికిరావడంతో ఆయన తీవ్రంగా స్పందించి రద్దుకు చర్యలుతీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఇలా ఎన్నిసార్లుపాలకులు పదేపదే ప్రకటించినా అధికారులనుహెచ్చరించినా ఆర్డర్లీవ్యవస్థ మాత్రం దూరం కాలేదు. అప్పుడప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు తాము తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని ఆర్డర్లీగా పని చేస్తున్న వారు తమ గోడు వెల్లబోసుకున్నప్పుడు విచారణ చేసి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చి చర్యలు తీసుకున్నట్లుచెప్పి ఆ తర్వాత మరచిపోతున్నారు. గతంలో అంత చదువుకున్న వారు హోంగార్డ్లు, కానిస్టేబుల్ ఉద్యోగాలకు రావడానికి పెద్దగా ఇష్టపడేవారుకాదు. ప్రసుత్తం నిరుద్యోగ రక్కసి ప్రబలిపోయింది. జీవనాధారం లేక మరో దిక్కులేక అదే పదివేలు అనుకుంటూ హోంగార్డు ఉద్యోగాలకుసైతండిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ చదివినవారు క్యూకడుతున్నారు. ఇటువంటి వారితో ఇంటి పనులు చేయించడం ఎంతవరకు సమంజసమో ఒక్కసారి ఆలోచించాలి. కొందరు కానిస్టేబుల్స్ కూడా ఆర్డర్లీగానే మగ్గిపోతున్నారు. వేలాది రూపాయలు ప్రజా ధనం వెచ్చించి నెలలతరబడి శిక్షణలు ఇచ్చి శాంతిభద్రతలను కాపాడాల్సిన చేతులతో ఇంటి పనులు చేయించడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ఇక భద్రతకోసం ఇచ్చిన సిబ్బందిని కూడా కొందరు రాజకీయ నేతలు, మరికొందరు అధికారులు వ్యక్తిగత పనులకువాడుకోవడం జరుగుతున్నది. అసలు బాడీగార్డు అనేది ఒక స్టేటస్ సింబల్గా మారిపోయింది. రక్షణకోసం పెట్టిన ఈ కానిస్టేబుల్స్ ఏళ్లతరబడి ఒకేచోట ఉండడం, తూపాకివాడే పద్ధతులు, విధానాలు మరిచిపోయి అటెండర్లుగా కొనసాగుతున్నారు. మొత్తం మీద ప్రభుత్వం జీతాలు ఇస్తూ వారితో ఆర్డర్లీ పేరుతోనో, రక్షణ పేరుతోనో వ్యక్తిగత పనులు చేయించుకునే సంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. ఆర్డర్లీ అని పేరు అన్నిశాఖల్లో లేకపోయినా, ఏ రూపంలో ఉన్నా కూకటివేళ్లతో పెరికివేయాలి. వారూ ప్రభుత్వ ఉద్యోగులు, సాటి మానవులు అన్న విష యాన్ని ఎప్పుడూవిస్మరించకూడదు. అందరిలాగే వారికి ఆత్మగౌరవం ఉంటుంది. దానికి భంగం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత పాలకుల కనీస కర్తవ్యం.

అభ్యుదయాన్ని సాధించాలి అంటే చరిత్రను పునరావృతం చేయడం కాదు. కొత్త చరిత్రను సృష్టించాలి.



మహాత్మాగాంధీ

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు ఎమర్సన్

# ప్రజావాక్కు



## టికెట్లలో రాయితీ పునరుద్ధరించాలి

మోడీ ప్రధానిగా అయిన తరువాత రైల్వే ప్రయాణాలు అధ్వాన్నంగా తయారయ్యాయి. కరోనా పేరుతో ఆర్థిక ఇబ్బంది అనిసినీయర్ ప్రయాణికులకు టికెట్లలో రాయితీ తీసివేశాడు. పాసెంజర్ రైళ్ళను ఎక్స్ప్రెస్ రైళ్లగా మార్చాడు. చిన్నచిన్న రైల్వేస్టేషన్లలో గబ్బిలాలు కాపురంచేస్తున్నాయి. నిజంగా ఆర్థికఇబ్బంది వలన రాయితీ తీసివేయటం నిజమయితే, ప్రయాణికులకు ఎసి రైళ్లు ఎందుకు? వందే భారత్, వందేమాతరం రైళ్లవేయమని ఎవడు అడిగాడు? ఈరైళ్లు వస్తుంటే మిగతారైళ్లు పక్కకు తప్పుకోవాలి. రాజుగారు వస్తుంటే సేవకులు పక్కకు తప్పుకున్నట్లు. ఒక్కొక్క ఎక్స్ప్రెస్ రైలుకు ఒకటొ, రెండో జనరల్ బోగీలు తగిలిస్తారు. సామన్యుడు ఎక్కాలంటే యుద్ధంచేయాలి. మాకొద్దు బాబోయ్ ఈ రైళ్లు అని జనం అనుకుంటున్నారు.

- నార్నెవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

## వైద్య కళాశాలల విస్తరణ అవసరం

వైద్య విద్యను, ఆరోగ్యసేవలను సామాన్య ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ప్రభుత్వ వైద్యకళాశాలల విస్తరణ అవసరంగా మారింది. ప్రస్తుతం లభ్యమవుతున్న గణాంకాల ప్రకారం రెండు తెలుగురాష్ట్రాలలో ప్రైవేటు వైద్యకళాశాలల సంఖ్య ప్రభుత్వ కళాశాలలకంటే ఎక్కువగాఉంది. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్లో దాదాపు 18 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉంటే, తెలంగాణలో ఇటీవల 8 కొత్త కళాశాలలు మంజూరు కావడంతో ప్రభుత్వ కళాశాలల సంఖ్య 34కి పెరిగింది. అయినప్పటికీ విద్యార్థులపెరుగుతున్న డిమాండ్కి, జనాభాకు తగిన వైద్యుల నిష్పత్తి దృష్ట్యా ఈ సంఖ్య పరిమితంగా ఉంది.

-కె.రామారావు, నల్గొండ

## బలూచి వనరులే పాక్‌కు కావాలి

పాక్ ఆర్థిక పరిస్థితి అడ్డగోలుగా ఉన్న నేపథ్యంలో పాక్ కన్ను బెలూచిస్తాన్ మీదపడింది. బాలూచిలో ఉన్న విలువైనవనరులే పాక్కుకావాలి. ఇప్పుడు చైనాబలంతో బెలూచిపైఆధిపత్య భావనలకుపోతున్నది. చైనా, పాకిస్థాన్ ఆర్థిక నడవ బెలూచి గుండా పోతుండటం వల్ల పెట్టుబడి, ఆర్థిక మహమ్మారి ఎంత ప్రభావం చూపుతుందో అని బెలూచి పౌరులు భయపడుతున్నారు.

- భారత అవినాష్, జనగామ

## ఈ పాపం ఎవరిది?

తిరుపతి లడ్డూలో కల్తీ నిజమే. కానీ ఆ పని ఎవరు చేసారో తెలియదని మాజీ తితిదే ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి గారు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. అలాగే ఓ వీడియోలో వైసిపి నాయకురాలు తాము ఆ దేవుడితో పెట్టుకున్నాం ఏం చేస్తాడో ఆస్వామి అనిభయంగా ఉందని మాట్లాడుకున్నారు. ఈ రెండు ఆధారాలు చాలు నెయ్యి కల్తీ చేయబడిందనేందుకు. అదీకాక నేతిని పెద్ద పెద్ద మూకుళ్ళలో పోసి కాస్తున్నప్పుడు కల్తీ వాసన వేయాలి. మరి అలా అనిపించలేదా వంటల వారికి, లేదా వారి నోళ్ళనుకట్టివేశారా? ఎక్కడచూసినాకల్తీ, అంతామోసాల మయం. ఎవర్ని నమ్మాలో నమ్మకూడదో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ నేరాలు, ఘోరాలు చూస్తూ ఆ దేవుడు ఇంకా కళ్ళు మూసుకునిఉన్నాడెందుకు? 'ధర్మ సంస్తాపనార్థాయ సంభవామి' ఇంకా ఎన్నాళ్లకో, ఇంకాపాపం పరిపూర్ణంగాపండలేదేమొ. ఇంకా మనం కలియుగంలో ప్రథమ పాదంలో ఉన్నాము. యుగాంతానికి యింకా మూడు లక్షల సంవత్సరాల పైగా సమయం ఉంది.

- ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## కాలానికి రైతు బంధు?

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రామాలయం వెనక కాలనీకీ ఒక రైతుపేరిట రైతుబంధు, రైతు భీమా, రైతు పంట నష్టం రాష్ట్ర వ్యవసాయశాఖ, రెవిన్యూ రికార్డ్ల ప్రకారం రావడంగత 20సంవత్సరాల నుండి వస్తుంది. ఆ రైతు కాలనీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి భూమిఅమ్మడం జరిగింది. ప్రభుత్వం నుండి కూడా ఆ సమయంలో భూమి అమ్మినందుకు గానుడబ్బులు కూడాతీసుకోవడం జరిగింది. అధికారులు, ప్రజా ప్రతినిధుల జోక్యంతో రికార్డ్లుమార్చలేదు. ఇప్పుడు అట్టి కాలనీలోభూమి కబ్జాలు జరుగుతున్నాయి. కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి కాలనీలలో విచారణ జరిపి కాలనీవాసులకు న్యాయం చేయాలి. భూ కబ్జాలు, అక్రమ నిర్మాణాలను ఆపి ఎస్సీ ఎస్టీ వికలాంగులకు న్యాయం చేయాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

## చర్యలు తీసుకోవాలి

స్వతంత్ర భారత తొలి నాళ్ళలోనే సంపన్నులు తప్ప సామాన్యులెవరూ అడుగు పెట్టలేనంతగా మన ఎన్నికల ప్రక్రియ భ్రష్టు పట్టింది. ఈ తీరు మార్చాలి. సామాన్యులు అడుగు పెట్టేలా చర్యలు తీసుకోవాలి. ఎన్నికల్లో అందరూ పాల్గొనేలా, అందరికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

- మా. శ్రీ. రాజు, పాల్వంచ

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పట్టణ 'పీఠాల' కోసం త్రిముఖ సమరం

**ఈ ఎన్నికల్లో యువకులు, మహిళలు, శ్రీమంతులు, పోటీ చేసిన వారు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. కానీ అసలు కీలకపాత్ర మాత్రం ఓటర్లదే. ప్రచార ఆర్భాటాలు, హామీల వర్షం, వ్యక్తిగత ప్రలోభాలకు లోనుకాకుండా, తమ నగరాలపట్టణాల అభివృద్ధికి నిజంగా పని చేసే వారిని ఎంపిక చేయాల్సిన బాధ్యత ఓటర్లపై ఉంది. నేటి ఓటు రేపటి ఐదేళ్ల పట్టణాల అభివృద్ధికి తోడ్పడుతూ..ప్రజలకు సేవకులుగా, పాలకుల ఒప్పందం లాంటిదని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. మంచి నాయకత్వాన్ని ఎంచుకున్నప్పుడే పట్టణాలు, నగరాలు అభివృద్ధి చెందుతాయి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. అందుకే విచక్షణతో, స్వేచ్ఛగా మీ ఓటును వినియోగించండి. ప్రజా గెలుపే ప్రజాస్వామ్యానికి నిజమైన గెలుపు.**



మేకిరి దామోదర్

ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టణ, నగర పాలక(స్థానిక సంస్థల) ఎన్నికలు ప్రజల జీవన ప్రమాణాలను నేరుగా ప్రభావితం చేసేఅత్యంత కీలక ఘట్టాలు. ఈ పాలకవర్గాలు ప్రజల దైనందిన అవసరాలుతాగు నీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, కాలుష్య రహిత పట్టణ, నగరాల అభివృద్ధి తదితరాలన్నీ స్థానిక పాలనతోనే ముడిపడి ఉంటాయి. ఇలాంటి నేపథ్యంలో రాష్ట్రంలో ఫిబ్రవరి 11న జరగనున్న పుర(నగర)పాలక ఎన్నికలు రాజకీయంగానే కాదు, సామాజికంగా కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 7 నగరపాలక సంస్థలకు, 116 పురపాలక సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్దీ ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ఉధృతం చేశాయి. విమర్శలు, ప్రతివిమర్శలతో పట్టణ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. పార్టీగుర్తులపై ఎన్నికలు జరుగుతున్నందున, అన్ని రాజకీయ పార్టీలు ఈ పోరును ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆధిపత్యం కోసం పోటీపడుతున్నాయి. అగ్ర నేతలను రంగంలోకి దించి, బహిరంగ సభలు, రోడ్‌షోలు, సమావేశాలతో పట్టణాలన్నీ రాజకీయ ఎన్నికల రంగస్థలాలుగా మారాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీగా కాంగ్రెస్ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అన్ని నగరపాలక సంస్థలు, అధిక శాతం పురపాలక సంఘాలను దక్కించుకోవడమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తూ ప్రజల ముందుకెళ్తుంది. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించి, పార్టీని సంఘటితంగా ముందుకు నడిపిస్తున్నారు. గత రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, అలాగే వచ్చే మూడేళ్లలో అమలు చేయబోయే ప్రణాళికలనుప్రజలకు వివరించడం కాంగ్రెస్ ప్రచారంలో ప్రధాన అస్త్రంగా మారింది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన నిధులు అందకపోవడాన్ని ప్రస్తావిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను గుర్తుచేస్తూ ప్రచారం కొనసాగిస్తోంది. అభివృద్ధి కావాలంటే స్థానిక సంస్థలలోనూ కాంగ్రెస్‌కే అధికారం ఇవ్వాలి అన్న నినాదంతో ముందుకు వెళ్తోంది. 'కేంద్ర అధికారంతో పట్టణాలపై దృష్టి కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ, తెలంగాణలో జరుగుతున్న ఈ అర్బన్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఏడు నగరపాలక సంస్థలలో మూడు చోట్ల బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహించడం ఈపార్టీకి అదనపు బలంగా మారింది. నిజామాబాద్‌లో ఎంపీతోపాటు ఎమ్మెల్యేఉండగా, కరీంనగర్ నుంచి కేంద్రమంత్రి, మహబూబ్‌నగర్ నుంచి పార్టీ జాతీయ అధ్యక్షురాలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మూడునగరాలపై బీజేపీ ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించింది. జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకత్వం ప్రచారంలో పాల్గొంటూ రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలనే ప్రధానఅస్త్రంగా చేసుకున్నారు. నెరవేరని హామీలు, మోసపూరిత వాగ్దానాలంటూ కాంగ్రెస్‌పై విమర్శలు ఎక్కుపెట్టడంతో పాటు, బీఆర్ఎస్ ఓటు బ్యాంక్‌ను చీల్చే ప్రయత్నాలు కూడా సాగిస్తున్నట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గత పాలనపై నమ్మకంతో ముందడుగు ప్రతిపక్షంగా ఉన్నభారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గత పదేళ్లపాలనలో తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలనే ప్రధాన ఆయుధంగాప్రచారం




చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ప్రజలు నిరాశ చెందుతున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. నగరపాలక, పురపాలక సంఘాల వారీగా ఇన్‌చార్జ్‌లను నియమించి, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులుముమ్మరంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. పార్టీ ప్రధాన నేతలు వ్యూహాత్మక దిశానిర్దేశం చేస్తూ, ఎక్కువ స్థానాలు దక్కించుకోవాలనే లక్ష్యంతో ముందుకుసాగుతున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య ఉన్న విభేదాలు, అలాగే గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన పనులు ప్రజలకు ఇంకా గుర్తున్నాయన్న నమ్మకంతో ఈ ప్రభావం ఫలితాలపై పడుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్రంలో ఏడు(7)నగర పాలక సంస్థలు, 116 పురపాలక సంఘాల ఎన్నికల్లో మొత్తం 12,944 (ఏకగ్రీవలతో కలిపి)మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఎన్నికల్లో పార్టీలవారీగా పోటీచేస్తున్న స్థానాలు గమనిస్తే రాజకీయ ఉత్సాహం ఏస్థాయిలో ఉందో అర్థమవుతుంది. కాంగ్రెస్: 2,948 స్థానాలు (98.3 శాతం), బీఆర్ఎస్: 2,878 స్థానాల (96శాతం), బీజేపీ: 2,634 స్థానాలు (87.3శాతం), స్వతంత్రులు: 2,786 స్థానాలు (94శాతం), జనసేన: 332 (11.1 శాతం), మజ్లిస్: 282 (9.4 శాతం), ఆల్ఇండియా ఫార్వర్డ్ బ్లాక్: 288 (11.1 శాతం ), బీఎస్పీ: 213 (7.1 శాతం), సీపీఐ:168(5.6 శాతం), సీపీఎం: 108 (4.2 శాతం), ఐయూఎంఎల్:9 (0.3శాతం ). 7, కార్పొరేషన్లు, పురపాలక వారీగా ఏడు కార్పొరేషన్ల పరిధిలో 414 డివిజన్ ఉండగా 2,225 మంది పోటీలో ఉన్నారు. పురపాలికల వారీగా చూస్తే 116లో 10,719 మంది పోటీ చేస్తున్నారు. ఈ గణాంకాలు పట్టణ, నగర రాజకీయాల్లో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రుల ప్రభావం కూడా గణనీయంగా ఉందని స్పష్టం చేస్తున్నాయి. శ్రీమంతుల ఆధిపత్యం ఖర్చుతో కూడిన రాజకీయాలు పుర(నగర)పాలక పోరులో మరో ముఖ్యమైన అంశంధనం ప్రభావం. గతంలో ప్రజాసేవ చేయాలన్న భావనతో సామాన్యులు, సామాజిక కార్యకర్తలు రాజకీయాల్లోకి వచ్చేవారు. కానీ ప్రస్తుతం ఎన్నికలు ఖర్చుతో కూడిన వ్యవహారంగా మారడంతో, సమాజంపై అవగాహన, సేవాభావన ఉన్న చాలామంది పోటీకి వెనుకడుగు వేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రధాన పార్టీలు ఆర్థికంగా బలమైన శ్రీమంతులకు, వ్యాపారవేత్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయన్నది నిర్వివాదాంశం. వ్యాపారాలు, మైనింగ్, కాంట్రాక్టులు, రియల్ ఎస్టేట్ రంగాల్లో ఉన్నవారు పెద్ద సంఖ్యలో రాజకీయాల్లోకి వస్తున్నారు. కొన్నిచోట్ల పార్టీ టిక్కెట్లు దక్కకపోయినా, స్వతంత్రులుగా బరిలోకి దిగినరు. వార్డు కౌన్సిలర్ పదవికన్నా, భవిష్యత్తులో చైర్మన్, అధ్యక్ష స్థానాలపై కన్నేసిన వారే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఈ పోటీతో ఎన్నికల ఖర్చు క్రమంగా పెరుగుతూ, సామాన్యులకు అందని స్థాయికి చేరుతోంది. యువత, మహిళలు పాల్గొనడం ఆశాజనక సంకేతం. ఈసారి పుర(నగర)పాలక ఎన్నికల్లో యువరక్తం పెద్ద ఎత్తున ముందుకొచ్చింది. మొత్తం12,944 మంది అభ్యర్థుల్లో 56.1శాతం మంది 40ఏళ్లలోపుయువత ఉండటం విశేషం. వీరిలో దాదాపు70శాతం మంది గ్రాడ్యుయేట్లు, అండర్ గ్రాడ్యుయేట్లు కావడం పట్టణ పాలనపై చదువుకున్న యువత ఆసక్తి పెరుగుతున్నదానికి నిదర్శనం. అలాగే మహిళల భాగస్వామ్యం కూడా గణనీయంగా ఉంది. ఈ ఎన్నికల్లో యువకులు, మహిళలు, శ్రీమంతులు, పోటీ చేసిన వారు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. కానీ అసలు కీలకపాత్ర మాత్రం ఓటర్లదే. ప్రచార ఆర్భాటాలు, హామీల వర్షం, వ్యక్తిగత ప్రలోభాలకు లోనుకాకుండా, తమ నగరాలపట్టణాల అభివృద్ధికి నిజంగా పని చేసే వారిని ఎంపిక చేయాల్సిన బాధ్యత ఓటర్లపై ఉంది. నేటి ఓటు రేపటి ఐదేళ్ల పట్టణాల (నగరాల) అభివృద్ధికి తోడ్పడుతూ.. ప్రజలకు సేవకులుగా, పాలకుల ఒప్పందం లాంటిదని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. మంచి నాయకత్వాన్ని ఎంచుకున్నప్పుడే పట్టణాలు, నగరాలు అభివృద్ధి చెందుతాయి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. అందుకే విచక్షణతో, స్వేచ్ఛగా మీ ఓటును వినియోగించండి. ప్రజా గెలుపే ప్రజాస్వామ్యానికి నిజమైన గెలుపు.

# విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ సమర్థనీయమా?


సి.హెచ్.ప్రతాప్

భారతదేశ ఇంధన రంగంలో విద్యుత్ పంపిణీ సంస్థల ప్రైవేటీకరణ అంశం ప్రస్తుతం ఒక కీలక చర్చనీయాంశంగా మారింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ డిస్కంలు తీవ్రమైన ఆర్థిక నష్టాల్లో ఉండటం, పెరుగుతున్న బకాయిలు, సాంకేతిక లోపాల కారణంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం దేశంలోని డిస్కంల మొత్తం అప్పులు దాదాపు 6లక్షల కోట్ల రూపాయలకు పైగా ఉండటం ఈ సంస్కరణల ఆవశ్యకతను తెలియజేస్తోంది. ప్రభుత్వరంగ సంస్థల ఆర్థిక స్థితిగతులు నానాటికీ దిగజారుతుండటంతో వ్యవస్థలో సమూల మార్పులుతీసుకురావాలని పాలకులు నిర్ణయించారు. డిస్కంల ప్రైవేటీకరణకు సంబంధించిన ఇటీవలి ప్రతిపాదనను 16వ ఆర్థిక సంఘం ముందుకు తెచ్చింది. పార్లమెంటులో సమర్పించిన తన నివేదికలో, దీర్ఘకాలిక ఆర్థిక నష్టాలను అధిగమించడానికి నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి విద్యుత్ పంపిణీ సంస్థలప్రైవేటీకరణను ప్రోత్సహించాలని కమిషన్ సిఫార్సు చేసింది. డిస్కంలను ప్రైవేట్ పెట్టుబడిదారులకు మరింత ఆకర్షణీయంగా మార్చడానికి ప్రత్యేక యంత్రాంగాలను రూపొందించాలని, ఆర్థిక పునర్నిర్మాణ మద్దతు ద్వారా ప్రైవేటీకరణను ప్రోత్సహించాలని సూచించింది. నీతి ఆయోగ్ కూడా విద్యుత్ రంగంలో సామర్థ్యాన్ని పెంచడానికి ప్రైవేట్ భాగస్వామ్యం అవసరమని బలంగా సిఫార్సు చేయగా, విద్యుత్ చట్ట సవరణ బిల్లు ద్వారా ఈ సంస్కరణలను అమలు చేయాలని కేంద్రప్రభుత్వం భావిస్తోంది. డిస్కంల ప్రైవేటీకరణ వల్ల అనేక అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా ప్రైవేట్ సంస్థల ప్రవేశంతో ఈ రంగంలోకి అత్యాధునిక సాంకేతికత, భారీ పెట్టుబడులు వస్తాయి. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ చౌర్యం నివారణ, పంపిణీ వ్యవస్థల ఆధునికీకరణ వేగవంతం అవుతుంది. ఉదాహరణకు ఢిల్లీలో విద్యుత్ పంపిణీని ప్రైవేటీకరించిన తర్వాత 'అగ్రిగేట్ టెక్నికల్ అండ్ కమర్షియల్' నష్టాలు 50 శాతం నుండి కేవలం 8శాతానికి తగ్గాయి. ప్రైవేట్ యాజమాన్యంలో జవాబుదారీతనం పెరగడం వల్ల నిర్వహణ సామర్థ్యం మెరుగుపడుతుంది. విద్యుత్ కోతలు తగ్గడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగడం వల్ల పారిశ్రామిక, వాణిజ్య రంగాలు మరింత వృద్ధి చెందుతాయి. పోటీ పెరగడంవల్ల వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతాయి. ప్రభుత్వంపై పడుతున్న ఆర్థిక భారం తగ్గి, ఆ నిధులను ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించే అవకాశం ఉంటుంది. అయితే ఈప్రక్రియలో అనేక సవాళ్లు కూడా దాగిఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలకువిద్యుత్ సరఫరా చేయడం ప్రైవేట్ సంస్థలకు భారంగా అనిపిస్తే, ఆప్రాంతాల అభివృద్ధి కుంటు పడే ప్రమాదం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు, పేద వర్గాలకు ఇస్తున్న విద్యుత్ సబ్సిడీల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఒడిశాలో మొదట చేపట్టిన ప్రైవేటీకరణ ప్రయోగం ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడం, ప్రైవేట్ సంస్థలుమధ్యలోనే తప్పుకోవడం వంటి ఉదాహరణలు భయాం దోళనలకు కారణమవుతున్నాయి. ప్రైవేటీకరణ వల్ల ప్రభుత్వ ఉద్యోగుల భద్రత దెబ్బతింటుందనే వాదనతో కార్మిక సంఘాలు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ అంశంపై కేంద్రం నిర్ణయాలు తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలు వాదిస్తున్నాయి.

# పార్టీ కార్యకర్తలు కూరలో కరివేపాకులా!

కైలసాని శివప్రసాద్

రాజకీయ పార్టీల మనుగడ వెనుక ఆపార్టీ కార్యకర్తల శ్రమ, త్యాగం ఆధారపడి ఉన్నాయనేది నిర్వివాదాంశం. అదే రాజకీయ పార్టీలు ఇటీవలి కాలంలో కార్యకర్తల పట్ల అనుసరిస్తున్న వైఖరి అవకాశవాదాన్ని బట్టబయలు చేస్తూ ఉండడం గమనార్హం. ముఖ్యంగా ఈ పరిణామంప్రాంతీయ పార్టీలలో నూటికి నూరు శాతం కనిపిస్తూ ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాలలోని రాజకీయాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే ఈ విషయం సామాన్య మానవునికి సైతం సులభంగా అర్థమవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, వై.యస్.ఆర్.కాంగ్రెస్, జనసేన పార్టీలు, తెలంగాణా రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రధానంగా ప్రాంతీయ పార్టీలుగా మనుగడ సాగిస్తున్నాయి. 1982 లో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ22సంవత్సరాల 302 రోజులు, 2001లో ఆవిర్భవించిన తెలంగాణా(భారత)రాష్ట్ర సమితి పార్టీ 9 సంవత్సరాల 187 రోజులు, 2011లో ఆవిర్భవించిన వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ 5సంవత్సరాలు అధికారం అనుభవించాయి. 2014లో ఆవిర్భవించిన జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 17 నెలల నుంచి ప్రధాన భాగస్వామిగా అధికారంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి ఇంకా 3 సంవత్సరాలకు పైగా కచ్చితంగా అధికారంలో ఉంటాయి. కార్యకర్తల సమయం, డబ్బు, కుటుంబాల త్యాగ ఫలితంగానే ఈ విధంగా ప్రాంతీయ పార్టీలు అధికారాన్ని అనుభవిస్తూ సుదీర్ఘ కాలం నుంచి మనుగడ సాగిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహంలేదు. కానీ కార్యకర్తలు చనిపోయినప్పుడు సంబంధిత కుటుంబానికి పార్టీ తరపున ఇన్సూరెన్సు చెక్, కార్యకర్తకు లేదా వారి కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం కలిగితే వారికి సి.ఎం రిలీఫ్ ఫండ్ తప్ప కార్యకర్తలకు ఇతర లబ్ధి చేకూరుతున్నట్లు ఏమీ కనిపించడం లేదు. వాస్తవంగా రాజకీయ చదరంగంలో పావులుగా మారి చురుకుగా ఉండేకార్యకర్తలు అనేకమంది కేసులలో ఇరుక్కుంటున్నారు. వారిని పట్టించుకునే నాథుడేలేక వారు అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. మరి కొంత మంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. రాజకీయ వైరంలో ప్రాణాలు కోల్పోయిన కార్యకర్త కుటుంబ సభ్యులను సంబంధిత పార్టీ స్థానిక నాయకులు కలిసి తాత్కాలిక ఖర్చులకు కొద్దిగా డబ్బులు ఆ కుటుంబానికి ఇచ్చి పార్టీ మీకు అండగా ఉంటుందని సమయానుకూల హామీలు గుప్పిస్తారు. తరువాత ఎవరి దారి వారిదే. ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలు మాత్రం రోడ్ల పాలే. కార్యకర్తలు తమ పార్టీలను అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రాణాలు సైతం పణంగా పెడుతున్నారు. కానీ రాజకీయ పార్టీలు అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తూ ఉండడం గమనార్హం. అధికారంలో లేనప్పుడు కుటుంబ సభ్యులుగా, అధికారంలో ఉన్నప్పుడు అంటరాని వారుగా చూస్తూ కార్యకర్తల జీవితాలతో రాజకీయ పార్టీలు ఆడుకుంటున్నాయని కచ్చితంగా చెప్పవచ్చు. ఈ పరిణామం అన్ని ప్రాంతీయ పార్టీలలో కనిపిస్తూ ఉంది. ప్రాంతీయ పార్టీలు అన్నీ వ్యక్తిగత పార్టీలు. అందువలన ఆ పార్టీలన్నీ వాటి అధినేతలైన ఏక వ్యక్తి నిర్ణయాలపైన ఆధారపడి వ్యవహారాలు నడిపిస్తూ ఉంటాయి. గత కొద్దికాలంగా ఈ పార్టీల



లో సిద్ధాంతాలు, విలువలు ఏమీ కనిపించడం లేదు. అధికారమే ధ్యేయంగా పార్టీలు రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉండడం గమనార్హం. అధికారం లేనప్పుడు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో కష్టపడి పార్టీకి పని చేసినవారికే టికెట్లు ఇస్తామని కార్యకర్తలకు, పార్టీ నాయకులకు పార్టీల అధిష్టానం తెలియచేస్తూ ఉంటుంది. పార్టీల అధిష్టానం మాటలను నమ్మి కార్యకర్తలు, నాయకులు ఇల్లూ, వళ్లూ గుల్ల చేసుకుని పార్టీకి కష్టపడుతూ ఉంటారు. కానీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ గెలుపు గుర్రాలకే టికెట్లు అంటూ పార్టీల అధిష్టానం స్వరంలో మార్పు కనిపిస్తూ ఉండడం నిత్యకృత్యంగా మారింది. అందుకు అనుగుణంగా డబ్బు, కులం, పరపతి కలిగిన వ్యక్తులను ఎక్కడెక్కడినుంచో తెచ్చుకుని వారికి ఎం.ఎల్.ఏ, ఎం.పి. టికెట్లు కేటాయిస్తున్నారు. మరికొన్ని పార్టీలైతే అప్పటి వరకు తమ పార్టీ కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసిన ప్రత్యర్థి పార్టీ నాయకులను స్థానిక కార్యకర్తలు, నాయకుల అభీష్టానికి వ్యతిరేకంగా పార్టీలో చేర్చుకుని వారికి టికెట్లు ఇస్తూ ఉన్నాయి. అయినా అధికారం కొరకు కార్యకర్తలు, నాయకులు అధినేత నిర్ణయాన్ని గౌరవించి తమ అభ్యర్థి విజయానికి కష్టపడుతున్నారు. అధికారం లభించాకయినా రాజకీయ పార్టీలు కార్యకర్తలకు న్యాయం చేస్తున్నాయా? అంటే అదీ లేదు. అధికారం లభించాక డబ్బు, కులం, పరపతి అవసరం లేని శాసనసభ్యుల కోటాలో, గవర్నర్ కోటాలో శాసన మండలి స్థానాలు, రాజ్యసభ స్థానాలు ప్రతిపార్టీకీ అనేకం లభిస్తాయి. క్షేత్ర స్థాయిలో పార్టీ కొరకు కష్టపడే కార్యకర్తలను నాయకులుగా తయారుచేసి వారికి న్యాయం చేయాలని ఈ ప్రాంతీయ పార్టీలకు నిజంగా ఉంటే ఈ పదవులువారికి ఇవ్వవచ్చు. కానీ ఇప్పటి వరకు ఏపార్టీ అయినా సామాన్య కార్యకర్తకు ఎం.ఎల్.ఏ కోటా, గవర్నర్ కోటాలోని శాసన మండలిలో స్థానం లేదా రాజ్యసభలో స్థానం కల్పించాయా? కార్యకర్తల చేత జీవితాంతం జెండా మోపిస్తారు. ఇటీవలి కాలంలో గ్రామ స్థాయి నాయకునికి రాష్ట్ర స్థాయి పదవులు, ఎం.ఎల్.ఏ స్థాయి, రాష్ట్ర స్థాయి నాయకునికి చిన్న, చిన్న డైరెక్టర్ పదవులుకేటాయించడం అన్ని పార్టీలలో కనిపిస్తూ ఉంది. ఈ పరిణామాలు ఎందుకు జరుగుతున్నాయో? ఆపార్టీల అధిష్టానానికే తెలియాలి. సాంకేతికత, సలహాదారులపై ఎక్కు వగా ఆధారపడుతూ ఉండడంతో పార్టీల అధినేతలకు, క్షేత్ర స్థాయిలో పార్టీకి చిత్తశుద్ధితో పనిచేసే కార్యకర్తకు మధ్య తీవ్ర అగాధం ఏర్పడింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. కార్యకర్తలతో సమావేశమై వారిని స్వేచ్ఛగా మాట్లాడ నిచ్చేపరిస్థితి ఏఅధినేత చేయడం లేదు. కార్యకర్తను స్వేచ్ఛగా మాట్లాడనిస్తేనే కదా పార్టీలోటుపాట్లు అధినేతకు తెలిసేది. కార్యకర్త దగ్గర తాము చేసే తప్పులను చెప్పించుకు నేందుకు ఏ పార్టీ అధినేత సాహసించడం లేదు. తాము చెప్పిందే కార్యకర్తలు వినాలి అనే ధోరణితో ప్రతి పార్టీ అధి నేత వ్యవహరిస్తూ ఉన్నారు. ఒక వేళ ఏ కార్యకర్త అయినా అధినేతలు చేసే తప్పులు ఎత్తిచూపితే ఆ కార్యకర్త బ్రతుకు బస్టాండే. అదేవిధంగా క్షేత్రస్థాయిలో అష్టకష్టాలు అనుభవిస్తూ పార్టీకి కష్టపడి పనిచేసే కార్యకర్తను మించి సోషల్ మీడియాలో ప్రత్యర్థులపై పోస్టులు పెట్టే వారికి, ప్రత్యర్థి పార్టీల నేతలను తిట్టేవారికి, భజనపరులకు ఇటీ వల అన్నిపార్టీలు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఉండడం స్పష్టంగా కని పిస్తూ ఉంది. పార్టీలు చేసేమంచి పనులను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియచేసేది అధినేతలు ఇచ్చేఅలివికాని హామీలను క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తీసుకుపోయేది, అధినేతలు ప్రత్యర్థిపార్టీలపై రాజకీయ అవసరాలకొరకు చేసే విమర్శలకు క్షేత్రస్థాయిలోఅండగా నిలబడేది కార్యకర్తలే.



రాష్ట్ర సచివాలయంలో సోమవారం సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన మంత్రులు, కార్యదర్శుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు

## ఆర్టీసి పనితీరుపై సిఎం ప్రశంసలు

విజయవాడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ పనితీరుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రులు, కార్యదర్శుల సమీక్షా సమావేశంలో స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలు చేయడం అభినందనీయ అన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు ప్రయాణ సేవలను ఏపీఎస్ఆర్టీసీ విజయవంతంగా అందించిందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకాన్ని కేవలం బరువుగా కాకుండా బాధ్యతగా స్వీకరించి సేవలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలను మహిళలకు అందిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. దీంతో తమకు బాధ్యత మరింత పెరిగిందన్నారు.

# రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి 'లాజిస్టిక్స్' ఇంజిన్

● అందుకే పిపిపి విధానం అమలు ● ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు




విజయవాడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లాజిస్టిక్స్ రంగాన్ని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఇంజిన్‌గా మార్చేందుకు సాంకేతికత, మౌలిక వసతులు, ప్రజా–ప్రైవేటు భాగస్వామ్యాల సమన్వయంతో ముందుకు సాగుతోందని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు అన్నారు. సీఎం చంద్రబాబు,మంత్రుల, అధికారుల సమావేశం ఈ విషయాన్ని కృష్ణబాబు వివరిస్తూనిర్మాణం, రవాణా, పోర్టులు, విమానాశ్రయాలు మరియు మార్కెట్ల మధ్య సమగ్ర అనుసంధానం ద్వారా రాష్ట్రం త్వరలోనే "ఈస్టర్న్ గేట్‌వే ఆఫ్ గ్లోబల్ లాజిస్టిక్స్"గా అవతరించనుంది. రాష్ట్రాన్ని దేశంలోనే తక్కువ లాజిస్టిక్స్ ఖర్చుతో గ్లోబల్ ప్రమాణాల స్థాయికి తీసుకెళ్లే దృష్టితో సమగ్ర ప్రణాళికను రూపొందించడం జరిగింది. రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు, అంతర్గత జలమార్గాలు పరస్పర అనుసంధానంతో కూడిన సమర్థవంతమైన రవాణా నెట్వర్క్‌ను ఏర్పరచడం ఈ వ్యూహం ప్రధాన లక్ష్యం. దీని ద్వారా సరకు రవాణా వ్యయం తగ్గి, దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లకు సరుకులు వేగంగా చేరేలా చేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యం. ప్రభుత్వం రూపొందించిన లాజిస్టిక్స్ విజన్ మిషన్ ప్రకారం, అన్ని రవాణా మార్గాలను సమన్వయం చేసి, ఆటోమేటెడ్ సప్లై చెయిన్ వ్యవస్థలు, రియల్ టైమ్ ట్రాకింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్‌ను ప్రవేశపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పరిశ్రమ పార్కులు మరియు ఎగుమతి ద్వారాల మధ్య కనెక్టివిటీ బలోపేతం చేయడం, గ్రీన్ ప్రాక్టీసులు, టెక్నాలజీ సమన్వయం ద్వారా స్థిరమైన లాజిస్టిక్స్ వ్యవస్థను నిర్మించడం కూడా ఈ వ్యూహంలో భాగం. మారిటైమ్ పాలసీ 2024 ప్రకారం, నౌకా నిర్మాణం, నిర్వహణ, పోర్టు అభివృద్ధి రంగాలకు ప్రోత్సాహం లభిస్తోంది. రాష్ట్ర లాజిస్టిక్స్ ప్లానింగ్ మరియు మానిటరింగ్ కోసం గేలిశి మరియు ళిగిబిళీ డేటా ఇంటిగ్రేషన్ ద్వారా కృత్రిమ మేధ ఆధారిత నిర్ణయ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారు. రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా 97 కొనసాగుతున్న, 64 ప్రణాళిక దశలో ఉన్న ప్రాజెక్టులు అమలవుతున్నాయి. మొత్తం 3,358 కిలోమీటర్ల పొడవులో రూ.76,738 కోట్ల వ్యయంతో రహదారి పనులు 2028 నాటికి పూర్తవుతాయి.

2025-26 ఆర్థిక సంవత్సరంలో 1,424 కి.మీ. పనులు పూర్తి చేయడం లక్ష్యం. జిల్లాల వారీగా భూసేకరణ ప్రక్రియను 100 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. అదనంగా, 12 హై ట్రాఫిక్ రోడ్లను శిశి మోడల్‌లో 7,781 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు.

రైల్వే కనెక్టివిటీలో భాగంగా 652 ప్రాజెక్టులు ప్రగతిలోను, 48 ప్రణాళిక దశలో ఉన్నాయి. మొత్తం 7,953 కి.మీ పొడవులో రూ.3.21 లక్షల కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయి. 2026-29 మధ్య దశలవారీగా కొత్త రైల్వే లైన్లు ప్రారంభించబడతాయి. అన్ని జిల్లాల్లో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిలు 2028 నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

విమాన రవాణా రంగంలో 6 ఆపరేషనల్ ఎయిర్‌పోర్టులు, 1 ప్రభుత్వ (కర్నూల్), 1 ప్రైవేట్ (పుట్టపర్తి) విమానాశ్రయాలు ఉన్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు 96.8శాతం పూర్తయ్యాయి, జూన్ 2026లో కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. అదనంగా 9 గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు అభివృద్ధి దశలో ఉన్నాయి. 2024-25లో రాష్ట్రం 57.5 లక్షల దేశీయ ప్రయాణికులు, 1.5 లక్షల అంతర్జాతీయ ప్రయాణికులను నిర్వహించింది. అలాగే కర్నూల్, రాజమండ్రి విమానాశ్రయాల్లో ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్లు ప్రారంభమవుతున్నాయి. ఏవియేషన్ పాలసీ 2026 ఆమోద దశలో ఉంది.

మారిటైమ్ కనెక్టివిటీలో భాగంగా మచిలీపట్నం, రామాయపట్నం, మూలపేట, కాకినాడ గేట్‌వే వంటి ప్రధాన పోర్టులు అభివృద్ధి దశలో ఉన్నాయి. మొత్తం రూ.13,901 కోట్ల వ్యయంతో 2026-28 మధ్య ఈ పోర్టులు పూర్తి కానున్నాయి. అలాగే జువ్వలదిన్నె, నీజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల పనులు 84శాతం పురోగతితో 2026 మార్చిలో పూర్తి అవుతాయి. రెండవ దశలో బుడిగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం, వాడరేవు, బియ్యపుతిప్ప హార్బర్లకు రూ.1,585 కోట్ల వ్యయం ప్రతిపాదించబడింది.

రాష్ట్రం డిజిటల్ లాజిస్టిక్స్ వ్యవస్థ వైపు దూసుకెళ్తోంది. లాజిస్టిక్స్ ఇంటెలిజెన్స్ డ్యాష్‌బోర్డ్ (ఐఎల్‌డి), ద్విభాషా (తెలుగు–ఇంగ్లీష్) మొబైల్ యాప్ ద్వారా ట్రక్ బుకింగ్, సరుకు ట్రాకింగ్, ధర లెక్కింపు వంటి సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ట్రాన్స్పోర్టర్లు, రైతులు, వ్యాపారులు, హార్టికల్చర్ అధికారులు, డ్రైవర్లు అందరికీ ఇది ఎంతో ఉపయోగకరం. కమోడిటీ లాజిస్టిక్స్ స్టడీలో బనానా, టమోటా, మామిడి, స్వీట్‌లైమ్, దానిమ్మ పంటల విలువ విశ్లేషణ పూర్తయింది. బనానా ఉత్పత్తి 68.38 లక్ష టన్నులు, మామిడి 72.17 లక్ష టన్నులు కాగా, బనానా ఎగుమతులు రూ.322 కోట్ల ఆదాయం సాధించాయి. ఈ పరిశీలనలో ప్రీకూలింగ్, కోల్డ్ స్టోరేజ్ కొరత, గ్రామీణ రహదారుల దుస్థితి, రిఫర్ ట్రక్కుల కొరత వంటి లోపాలు గుర్తించబడ్డాయి.

# జిఎస్‌డిపిలో ఎపి భేష్


● రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్

విజయవాడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ ఆర్థిక సర్వే 2025-26 మేరకు స్థూల దేశీయ ఉత్పత్తి (జిడిపి)తో సమాంతరంగా స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్‌డిపి)లో ఏపీ మెరుగైన ఫలితాలను కనబరుస్తుందని రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్ పవర్ అన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో నిర్వహించిన మంత్రులు, కలెక్టర్లు సమావేశంలోకేంద్రం వర్సెస్ రాష్ట్రం పోలిక అంశాలపై పియూష్ కుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తూ. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జాతీయ ఆర్థిక సర్వే ప్రకారం, భారత ఆర్థిక వ్యవస్థ బలమైన పునరుద్ధరణ దశలోకి ప్రవేశించింది. గత సంవత్సరం (2024-25)లో 6.5 శాతం ఉన్న స్థూల దేశీయ ఉత్పత్తి (జిడిపి) వృద్ధి రేటు, ఈ సంవత్సరం 7.4 శాతానికి పెరిగింది. మధ్యకాలిక ఆర్థిక వృద్ధి సామర్థ్యం సుమారు 7శాతంగా అంచనా వేయబడింది. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండి, ఏప్రిల్-డిసెంబర్ 2025 మధ్యకాలంలో రిటైల్ ద్రవ్యోల్బణం కేవలం 1.7 శాతంగా నమోదైంది. ఇది గత దశాబ్దంలో కనిష్ఠ స్థాయి. వ్యవసాయ రంగం 3.1 శాతం, పరిశ్రమ రంగం 7.0శాతం, సేవల రంగం 9.3శాతం వృద్ధి సాధించాయి. పెట్టుబడులు, వినియోగ వ్యయం మరియు బ్యాంకింగ్ రంగ స్థిరత్వం వంటి అంశాలు వృద్ధికి దోహదపడ్డాయి. మొత్తం స్థిర మూలధన నిర్మాణం (జిఎఫ్‌సిఎఫ్) జిడిపిలో 30శాతం, బ్యాంకింగ్‌లో నికర ఎన్‌పిఏలు 2.2శాతంకు తగ్గడంతో ఆర్థిక స్థిరత్వం బలపడింది. దేశ ఎగుమతులు (యుఎస్‌డి) 825 బిలియన్లను దాటాయి. మౌలిక సదుపాయాల రంగంలో వేగవంతమైన పురోగతి కనిపిస్తూ, హై స్పీడ్ కారిడార్లు 2014లో 550కిలోమీటర్ల నుండి 2026 నాటికి 5,364 కిలోమీటర్లకు పెరిగాయి. అలాగే భారత గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ ర్యాంక్ 2019లో 66వ స్థానంలో ఉండగా, 2025లో 38వ స్థానానికి మెరుగుపడింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జాతీయ స్థాయిలో స్థూల దేశీయ ఉత్పత్తి పరంగా 8వ స్థానంలో నిలిచింది. 2025-26లో రాష్ట్ర జిడిపి రూ.17,62,357 కోట్లుగా అంచనా వేయబడింది. ఇది గత సంవత్సరం కంటే 10.75 శాతం వృద్ధి. రాష్ట్ర మొత్తం ఆదాయం రూ.1,18,245 కోట్లు కాగా, అందులో స్వంత పన్ను ఆదాయం రూ.1,05,331 కోట్లు. మొత్తం వ్యయం రూ.1,97,950 కోట్లు ఉండగా, ఇందులో ఆదాయ వ్యయం 90 శాతం, మూలధన వ్యయం 10శాతం. రెవెన్యూ లోటు రూ.60,481 కోట్లు, ఫిస్కల్ లోటు రూ.85,269 కోట్లు. రాష్ట్ర అప్పులు 35 శాతం, రాష్ట్ర స్వంత ఆదాయం 7.6 శాతం మాత్రమే ఉన్నాయి. ఇది ఒడిశా (13.3శాతం), ఛత్తీస్‌గఢ్ (12శాతం) కంటే తక్కువగా ఉండడం వల్ల రాష్ట్రం కేంద్ర నిధులపై అధికంగా ఆధారపడుతున్నదని సూచిస్తోంది.

రాష్ట్ర ఆర్థిక దిశ సానుకూలంగా ఉంది. స్థిర ధరలపై జిఎస్‌డిపి వృద్ధి రేటు 9.88 శాతం, ఇది జాతీయ సగటు 7.4శాతం కంటే ఎక్కువ. రంగాల వారీగా వ్యవసాయ అనుబంధ రంగం 10.14శాతం, పరిశ్రమ రంగం 9.15శాతం, సేవల రంగం 10.67శాతం వృద్ధి సాధించాయి. స్థూల రాష్ట్ర ఉత్పత్తిస్థిర ధరలపై రూ.9,52,261 కోట్లు, ప్రస్తుత ధరలపై రూ.17,62,357 కోట్లు. ప్రతి వ్యక్తి ఆదాయం రూ.2,94,507, ఇది గత సంవత్సరం రూ.2,66,699తో పోలిస్తే 10.43 శాతం వృద్ధి. వ్యవసాయ ఉత్పత్తిలో గణనీయమైన వృద్ధి నమోదైంది. బియ్యం ఉత్పత్తి 126.68 లక్షమెట్రిక్ టన్నుల నుండి 146.09 లక్ష టన్నులకు (+15.3శాతం), మొక్కజొన్న ఉత్పత్తి 21.76నుండి 29.13 లక్ష టన్నులకు (+18.9శాతం), చేపల ఉత్పత్తి 34.33 నుండి 38.59లక్ష టన్నులకు (+12.4శాతం) పెరిగింది. పరిశ్రమలలో నిర్మాణ రంగం 14.18 శాతం వృద్ధితో ప్రధాన పాత్ర పోషించింది. సేవలరంగంలో వాణిజ్యం, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్ విభాగాలు 10-13 శాతం వృద్ధిని సాధించాయి. జిల్లాల వారీగా విశాఖపట్నం జిల్లా రాష్ట్ర స్థూల జిల్లా ఉత్పత్తిలో 9.1శాతం వాటాతో అగ్రస్థానంలో నిలిచింది.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలు మరియు జిల్లాల పనితీరును కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు ఆధారంగా పర్యవేక్షిస్తోంది. వీటిలో ఆదాయ వృద్ధి, వ్యయ సామర్థ్యం, ప్రాజెక్టుల అమలు వేగం, ప్రజా సేవల నాణ్యత, పెట్టుబడుల ప్రభావం వంటి ప్రధాన సూచికలు ఉన్నాయి. "స్వర్ణ ఆంధ్ర లక్ష్యం 2030" ప్రకారం, రాష్ట్రం ప్రతి సంవత్సరం 15 శాతం వృద్ధి రేటు, రూ.31.06 లక్షల కోట్ల జిఎస్‌డిపి, ప్రతి వ్యక్తికి రూ.5.15 లక్షల ఆదాయం సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత వృద్ధి ధోరణుల ప్రకారం, 2028-29 నాటికి రూ.27 లక్షల కోట్ల జిఎస్‌డిపి సాధ్యం అవుతుందని అంచనా. కెపిఐఎస్ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా రాష్ట్ర పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత, ఫలితాల ఆధారిత నిర్ణయాలు మరింత బలోపేతం అవుతున్నాయన్నారు.




# భక్తులకు ఇక సులభంగా లడ్డూప్రసాదం

● వితరణశాలలో కౌంటర్ల వద్దే డిజిటల్ చెల్లింపులకు సన్నాహాలు
● కియోస్క్ యంత్రాల వద్ద రద్దీతో వినూత్న ఆలోచన

తిరుమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలను ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులు సులభంగా అందుకునేందుకు తిరుమల తిరుపతిదేవస్థానం అధికారులు వినూత్న ఆలోచన చేశారు. ఇప్పటివరకు పలు రకాలుగా విధానాలు అమలుచేస్తున్నా భక్తులు లడ్డూలు అందుకునేందుకు వితరణ శాలలోని కౌంటర్ల వద్ద రద్దీ ఎక్కువగానే ఉంటుంది. గత కొంతకాలంగా అమలవుతున్న కియోస్క్‌యంత్రాల ద్వారా డిజిటల్ పేమెంట్ నగదు చెల్లింపులకు రద్దీ పెరగడంతో, కొన్ని సందర్భాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. దీనివల్ల భక్తులు ఇక్కడ నిరీక్షించడంతోబాటు కౌంటర్ల వద్ద బారులు తీరి నిలబడుతున్నారు. ఐదు నుండి పదిలడ్డూలు అందుకునేందుకు కూడా ఎక్కువ సమయం నిరీక్షించాల్సి వస్తోందని పలువురు భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని కొంతవరకు అధిగమించి భక్తులకు సాఫీగా, సులభంగా లడ్డూలు అందించేందుకు వీలుగా టిటిడి నూతన ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వినూత్న ఆలోచన చేశారు. శ్రీవారి భక్తులకు లడ్డూప్రసాదాన్ని మరింత సులభంగా, వేగంగా అందించేందుకు లడ్డూ కౌంటర్ల వద్ద డిజిటల్ పేమెంట్ (యుపిఐ) ద్వారా చెల్లింపులు జరి పేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేం దుకు సిద్ధమవుతున్నారు. ఈ చెల్లింపులు విధానాన్ని అమలుచేస్తే భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం నిలబడకుండా కౌంటర్లలోని సిబ్బంది ద్వారా లడ్డూలను పొందవచ్చని టిటిడి అధికారులు భావిస్తున్నారు. తిరుమలకు ప్రతిరోజూ 90వేలమంది వరకు భక్తులు వస్తున్నారు. రోజువారీగా సరాసరి 80వేల మంది వరకు భక్తులు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుం టున్నారు. తిరుగు ప్రయాణంలో లడ్డూప్రసాదం అందుకునేందుకు వితరణ శాలలో కౌంటర్ల వద్ద బారులు తీరుతున్నారు. రోజు వారీగా సరాసరి నాలుగు లక్షల లడ్డూలు విక్రయిస్తున్నారు. ఈ రద్దీని తగ్గించేందుకు టిటిడి కియోస్క్ యంత్రాలను ఏర్పాటు చేసి,దానిద్వారా యుపిఐ విధానంలో డబ్బులు చెల్లిస్తే ఒక్కో భక్తునికి ఐదు లడ్డూల వరకు అందుకునే అవకాశం ఉంది. ఈ రశీదును కౌంటర్‌లోని సిబ్బందికి చూపితే అన్ని లడ్డూలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విధానానికి భక్తుల నుండి పెద్ద స్పందన రావడంతో లడ్డూలకోసం ఇక్కడా కూడా బారులుతీరుతున్నారు. దీంతో భక్తులకు ప్రత్యామ్నాయం చూపాలని టిటిడి అధికారులు ఆలోచన చేశారు. లడ్డూ కౌంటర్ల వద్ద క్యూఆర్‌కోడ్ బోర్డులను, స్టిక్కర్లను ఏర్పాటుచేసి, భక్తులు శ్రీవారి దర్శనానంతరం నేరుగా కౌంటర్ వద్దకు చేరుకుంటే క్యూఆర్ కోడ్ స్కాన్‌చేసి యుపిఐ చెల్లింపులు జరుపుకోవచ్చు. దీనివల్ల భక్తులకు మరింత వేగంగా సత్వరం లడ్డూలు కౌంటర్లలోని సిబ్బంది అందించేందుకు వెసలూబాటు కలుగుతుంది. తిరుమలలో 60వరకు ఉన్న కౌంటర్లలో తొలివిడతగా 20వరకు కౌంటర్లలో ఈ వారంలో అమలుచేయాలని భావిస్తున్నారు. రానున్న వేసవికాలం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు ముందుగానే కొన్ని ఆధునిక సాంకేతికత సేవలు అందించేలా చూస్తున్నారు. ఈ యుపిఐ సేవలు అందుబాటులోకి వస్తే లడ్డూల కోసం భక్తులు నిరీక్షించే ఇబ్బందులు తప్పుతాయి. కాగా ఇప్పటికే తిరుమలలో సేవా టిక్కెట్లు, విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లకు సంబంధించి కూడా భక్తులు డిజిటల్ పేమెంట్ విధానం ద్వారా ఎక్కడ ఉన్నా చెల్లింపులు జరిపి దర్శన టిక్కెట్లు ఆన్‌లైన్‌లోనే పొందుతున్నారు. ఇప్పుడు లడ్డూలకు యుపిఐ చెల్లింపుల విధానం అమలైతే భక్తులకు క్యూలైన్లలో నిరీక్షణ బాదలు తప్పుతాయి. తిరుమలకు వచ్చిన భక్తులకు ఒక లడ్డూ ఉచితంగా అందిస్తున్నారు. ఇంకా అదనపు లడ్డూలకు వితరణశాల వద్ద కౌంటర్లలో బారులు తీరాల్సి వస్తోంది.


# మరింత స్వచ్ఛతిరుమలకు అందరి సహకారం

● ఆలయం ముందు స్టీల్ చెత్త డబ్బాలు



తిరుమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తప్రతినిధి: పుణ్యక్షేత్రం తిరుమలను మరింత స్వచ్ఛంగా ఉంచడానికి, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు భక్తులు కూడా టిటిడికి సహకరించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇప్పటికే తిరుమలలో ఆరోగ్య విభాగం పారిశుద్ధ్యకార్మికులు వినియోగిస్తున్న ప్లాస్టిక్ చెత్తడబ్బాలతో చెత్తసేకరణ ఇబ్బందిగా మారింది. ఆ ప్లాస్టిక్ డబ్బాలు బరువుకు పగలిపోయి, తడిచెత్తతో దుర్వాసన వెదజల్లింది. చెత్తకూడా క్రిందపడి ఈగలు వాలడం, వ్యర్థాలతో దుర్గంధం, మురుగు కారడం జరిగేది. దీంతో తిరుమలలో పూర్తిగా ప్లాస్టిక్ చెత్త బుట్టలు ఉండకూడదని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నిర్ణయించారు. ఇందుకోసం చెత్తకోసం నూతనంగా స్టీల్ చెత్త డబ్బాలను ఏర్పాటు చేయించారు. ఇందుకోసం తిరుమలకు 525 స్టీల్ చెత్తడబ్బాలను శ్రీవారి ఆలయం పరిసరాల్లో, మాఢవీధుల్లో గ్యాలరీలు, భక్తులు రద్దీగా ఉండే లడ్డూ కౌంటర్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఈ స్టీల్ చెత్త డబ్బాలకు పై మూతలు కూడా సులభంగా తెరచుకునేలా ఆ తరువాత మూసుకునేలా విధానం అద్భుతంగా ఉంది. చెత్తసేకరణ సులభంగా ఉండటమేగాక అడవి పందులు వీటి దరికి రావని వైద్యవిభాగం సమాచారం. భక్తులు కూడా స్వచ్ఛ తిరుమలలో భాగంగా తమవెంట తీసుకువచ్చే చెత్తచెదారాన్ని, నిరుపయోగ పదార్థాలను ఈ స్టీల్ చెత్తడబ్బాల్లో వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే తిరుమలలో యాత్రికులు శీతలపానీయాలు తాగిన టెట్రాప్యాక్‌లు, టిన్‌లను భక్తులు ఎక్కడబడితే అక్కడ పడేయకుండా డిపాజిట్ రీఫండ్ యంత్రాలలో వేస్తే తిరుమల పరిశుభ్రత మరింత మెరుగుపడుతోంది.

# భృంగి వాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు



శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: మహాశివరాత్రిని పురస్కరించుకొని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజులపాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రెండవరోజన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్ఠానాలు, నిత్యహవనాలు, రుద్రహోమం కార్యక్రమాలు శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.

ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా సోమవారంనాడు సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామి అమ్మవారి ఉత్సవ మూర్తులను అక్క మహాదేవి అలంకార మండపంలో భృంగి వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. తదుపరి ఆలయ రాజగోపురం నుండి వెలుప లకు తొడుకోని వచ్చి గంగధర మండపం నుండి ప్రధాన వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. భృంగి వాహనంపై దర్శనమివ్వడంతో భక్తులు కన్నులారా వీక్షించి పునీతులయ్యారు.

గ్రామోత్సవంలో శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పి.రమేష్ నాయుడు, ఈవో యం.శ్రీనివాసరావు దంపతులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటుల వేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ డోల్ ధేష్, కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలుసేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమురకం, తదితర కళారూపాలను గ్రామోత్సవంలో పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## సూర్య, చంద్రప్రభలపై కపిలేశ్వరుడు కటాక్షం



తిరుమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శైవాలయం కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు ఉదయం స్వామివారు సూర్యప్రభపై, రాత్రి చంద్రప్రభపై కొలువుదీరి ఆలయ పురవీధుల్లో ఊరేగారు. భక్తులు స్వామివారి వాహనసేవల ముందు హరహరమహాదేవ... శంభో .. శంభో కపిలేశ్వరాయనమ: అనే నినాదాలు చేశారు. సూర్యుడు ప్రభ లోకబంధువైన కోటిసూర్యప్రభామూర్తి శివదేవునికి వాహనమైంది. మాయామోహాంధకారాన్ని తొలగించే సోమస్కంధమూర్తి భక్తులకు సంసారతాపాన్ని తొలగిస్తారు. ఈ వాహనసేవల్లో ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



## బ్రహ్మముహూర్తంలో కాలినడకన శ్రీవారి దర్శనం పుణ్యఫలం

- శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవంలో వక్తలు

తిరుమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తప్రతినిధి: బ్రహ్మముహూర్తంలో కాలినడకన మెట్లను అధిరోహించి తిరుమలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం పుణ్యఫలమని వక్తలు తెలిపారు. పూర్వం పురందరదాసు, వ్యాసరాజ యతీశ్వరుడు, తాళ్ళపాక అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు వంటి మహనీయులు భక్తిప్రపత్తులతో తిరుమలకొండలను అదిరోహించి స్వామి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని అన్నారు. అటువంటి వారి అడుగుజాడల్లో నడిచి ఆ దేవదేవుని కృపకు పాత్రులు కావాలని తెలిపారు. సోమవారం వేకువజామున దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో త్రైమాసిక మెట్లోత్సవం వేడుకగా జరిగింది. ప్రాజెక్టు ప్రత్యేక అధికారి పిఆర్ ఆనందతీర్థాచార్యులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన దాససాహిత్య ప్రాజెక్టు కళాకారులు పెద్దసంఖ్యలో అలిపిరి మెట్లమార్గంలో పాదాలకు పూజలు చేసి తిరుమలకు వచ్చారు.

## తిరుపతికి చేరిన బండ్ల గణేశ్ సంకల్పయాత్ర

తిరుమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయురారోగ్యాలకోసం ఆయనకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తూ సినీ నిర్మాత బండ్ల గణేశ్ చేపట్టిన సంకల్పయాత్ర సోమవారం సాయంత్రం తిరుపతికి చేరుకుంది. తిరుపతి రూరల్ మంగళం ప్రాంతంలో ఆయనకు టిడిపి శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సిఎం చంద్రబాబు ఆరోగ్యం కాంక్షిస్తూ పార్టీల కతీతంగా తెలంగాణలోని షాద్‌నగర్ నుండి ప్రారంభించిన సంకల్ప పాదయాత్ర 22రోజులు 500 కిలోమీటర్లు సాగిందని తెలిపారు. సాయంత్రం అలిపిరి గరుడవిగ్రహం కూడలి వద్ద బండ్ల గణేశ్‌కు దారిపొడవునా టిడిపి శ్రేణులు స్వాగతం చెప్పారు. రాత్రికి అలిపిరి వద్దనే బసచేసి మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకోనున్న ఆయన విఐపి బ్రేక్‌లో దేవదేవుడ్ని దర్శనం చేసుకోనున్నారు. దారిపొడవునా తనకు సహకరించిన ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా చూసిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబుపై వచ్చిన అబాండాలు, ఆరోపణలు, కేసులన్నీ తొలగిపోవాలని ఏడుకొండల స్వామిని ప్రార్థించానని, నా ప్రతి అడుగు గోవింద నామస్మరణతో పూర్తి భక్తిభావంతో సాగిందన్నారు. చంద్రబాబు కష్టాలు తీరాలని స్వామివారిని వేడుకున్నానన్నారు. ఈ పాదయాత్ర ఇప్పుడు చెల్లించుకున్నానని చెప్పారు.




## లడ్డూ వ్యవహారంలో పాపాలు ఒప్పుకోండి

- అలిపిరి వద్ద ధార్మిక సంఘాల నిరసన

తిరుమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండలస్వామి పవిత్రమైన లడ్డూప్రసాదాలకు కల్తీనెయ్యి వాడిన పాపంలో వైసిపి నేతలు పాపాలు ఒప్పుకోవాలంటూ హిందూ ధార్మికసంఘాలు నినాదాలు చేశాయి. అలిపిరి పాదాల మండపం వద్ద సోమవారం ఉదయం కొబ్బరికాయలు కొట్టి క్షమించు దేవుడా అంటూ వేడుకున్నారు. తిరుమలకు ప్రధానప్రవేశద్వారం అలిపిరి గరుడ విగ్రహం కూడలి వద్ద హిందూ ధార్మికసంఘాలు సోమవారం ఉదయం నిరసనకు దిగారు. వైసిపి హయాంలో లడ్డూల పాపం ప్రాయశ్చిత్తం కోసం క్షమాపణలు చేసుకోవాల్సిందిపోయి అబద్దాలతో మాటలు మాట్లాడుతున్నా రన్నారు. తప్పుచేసిన ద్రోహులను క్షమించరాదని హెచ్చరించాయి. ఏడుకొండల స్వామి లడ్డులను కల్తీచేసిన వైసిపిని ప్రజలు స్వచ్ఛందంగా బహిష్కరించాలని పిలుపునిచ్చాయి. స్వామిలడ్డూప్రసాదం కల్తీ పాపం కాదని... మహాపాపమని హిందూ ధార్మికసంఘాలు నిరసన తెలిపాయి. ప్రసాదం కల్తీవెనుక భక్తుల విశ్వాసంపై దాడిచేసినట్లేనని అన్నారు. కుట్రపూరితంగా కల్తీచేసిన పాపంలో వైసిపికి హిందువులే బుద్ధిచెప్పాలన్నారు. కల్తీనెయ్యి వ్యవహారంపై త్వరలోనే రాష్ట్రపతిని కలుస్తామని హిందూ ధార్మికసంఘాల ప్రతినిధులు తెలిపారు.

## 15న మొగలిచర్ల దత్తమందిరంలో మహాశివరాత్రి వేడుకలు



తిరుపతి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: అవధూత మొగలిచెర్లలోని దత్తాత్రేయ మందిరంలో ఈనెల 15వతేదీ ఆదివారం మహాశివరాత్రి పర్వదినం వేడుకలు నిర్వహిస్తున్నట్లు మందిరం వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో ప్రత్యేక రుద్రాభిషేకం, ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరుగుతాయి. లింగోద్భవ సమయంలో విశేష అభిషేకాదులు నిర్వహించడం జరుగుతుంది. ఆరాత్రికి భరతనాట్య ప్రదర్శన, భక్తిగీతాలాపనలు, పండరి భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రకాశం జిల్లా లింగసముద్రం మండలం మొగలచర్ల గ్రామంలోని దత్తాత్రేయ మందరింలో మహాశివరాత్రి ప్రత్యేక రుద్రాభిషేకంలో పాల్గొనదలని భక్తులు 9908973699, 9182882632, 7207875712 నంబర్లకు సంప్రదించాలని నాగేంద్రప్రసాద్ కోరారు. అంతేగాక పరోక్షంగా కూడా ఈ రుద్రాభిషేకంలో భక్తులు పాల్గోన వచ్చని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా 14వతేదీ శనివారం రాత్రికి జరగాల్సిన పల్లకీసేవ రద్దుచేసినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో దత్తమందిరం భక్తులకు అన్నదానం సదుపాయం కల్పించబడిందన్నారు.

## బ్రహ్మంగారి మఠం అభివృద్ధి ప్రాజెక్టుకు మోక్షం!

**● కేంద్ర మంత్రి షెకావత్‌ను కలిసిన ఎంపి పుట్టా మహేష్**



విజయవాడ, ఫిబ్రవరి 9 ప్రభాత వార్త ప్రతినిధి: కడప జిల్లాలో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి మఠం కోసం ప్రసాద్ (తీర్థయాత్ర పునరుజ్జీవనం మరియు ఆధ్యాత్మిక వృద్ధి డ్రైవ్) పథకం కింద నిధులు మంజూరు చేయాలని ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో తన తండ్రి, మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తో కలిసి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిసిన ఎంపి ఈ మేరకు కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు. బ్రహ్మంగారి మఠం విషయంలో, ప్రతిపాదిత అభివృద్ధి పనులకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికను (డీపిఆర్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు ఇప్పటికే సమర్పించినట్లు చెప్పిన ఎంపి, శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం మత, చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను కేంద్ర మంత్రికి వివరించారు. ఈ క్షేత్రానికి ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు వస్తారని, "ప్రసాద్" పథకం కింద మౌలిక సదుపాయాలను మెరుగుపరచి మఠాన్ని అభివృద్ధి చేయడం వల్ల యాత్రికుల సౌకర్యాలు పెరిగి, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రోత్సాహం లభించడంతో పాటు స్థానిక ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎంపీ వివరించారు.

కేంద్ర మంత్రిని కలిసిన అనంతరం ఎంపీ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కడప జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం అభివృద్ధి ప్రాజెక్టు గురించి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో మాట్లాడటం జరిగిందని, 202627 ఆర్థిక సంవత్సరంలో నిధుల కేటాయింపు చేస్తామని హామీ ఇచ్చారని ఎంపి పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు.

## భోళాశంకరుని సన్నిధిలో మహాశివరాత్రి సంబరాలు

**నేడు కన్నప్ప ధ్వజారోహణతో శివరాత్రికి శ్రీకారం**



శ్రీకాళహస్తీశ్వరాలయం స్వర్ణశోభితంగా కనువిందు

తొట్టంబేడు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. మంగళవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభమౌతాయి. కన్నప్ప కొండను అందంగా తీర్చిదిద్దారు. నెల రోజుల నుంచి మంత్రుల, జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు సమీక్షలు. స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పలు మార్లు పరిశీలనలు, సమీక్షలు, పనుల పురోభివృద్ధిని పర్యవేక్షించారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెండు సార్లు సమీక్షా సమావేశాలు జరిపారు. ఇఓ బాపిరెడ్డి పర్యవేక్షణలో అధికారులు, సిబ్బంది రేయింబవళ్ళు తేడా లేకుండా కృషి చేసి ఏర్పాట్లు పూర్తి చేశారు. శివరాత్రికి అవసరమైన ఏర్పాట్లు అన్ని చేపట్టారు.

## భక్తులకు సుదర్శనం

**విఐపిలకు నిర్ణీత సమయం - శ్రీకాళహస్తీశ్వరాలయం ఇఓ బాపిరెడ్డి**



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 10 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని ఇందుకు ప్రత్యేక ఏర్పాట్లను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి, కార్యదర్శి హరిజవహర్ లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, స్థానిక శాసన సభ్యుడు సుధీర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాలతో చేపట్టామని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి ప్రభాతవార్త సోమవారం ఆలయ ఇఓతో ముఖాముఖి నిర్వహించారు. గతం కన్నా నాయకులు అధికారుల సూచనలతో కొత్తదనంతో శివయ్య పండగను నిర్వహించుటకు ఏర్పాట్లు చేసామన్నారు. ఎప్పటికప్పుడు స్థానిక శాసన సభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సూచనలతో పలు మార్పులు చేర్పులు చేశామని వివరించారు. ముఖ్యంగా విఐపిల దర్శనాలకు ప్రత్యేక సమయాన్ని శివరాత్రి పర్వదినాన ఏర్పాటు చేశామన్నారు.

ప్రభాతవార్త: ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాల బడ్జెట్ ఎంత?

ఇఓ: బడ్జెట్‌తో సంబంధం లేకుండా జనం మెచ్చేరీతిలో శివయ్య పండగను జరపాలని మంత్రి ఆదేశించారు. ప్రాథమిక అంచనాల మేరకు రూ.6 కోట్లు.

ప్రభాతవార్త: సామాన్యభక్తలకు అందిస్తున్న సదుపాయాలేమిటి?

ఇఓ: శివయ్య పండగ అంతా సామాన్యభక్తులకే ప్రాధాన్యత ఇస్తున్నాము. సామాన్యభక్తుడు మళ్ళీ మళ్ళీ వచ్చేటట్లు ఏర్పాట్లు చేపట్టాము. క్యూలైన్లో ప్రవేశించిన తరువాత చంటి బిడ్డలకు పాలు, బాటిల్స్‌తో నీళ్ళు, బిస్కెట్లు అందిస్తున్నామన్నారు. అందుకు దాతలు ముందుకు వచ్చారు. పార్లె కంపెనీ బిస్కెట్లు అందిస్తున్నాము. ఇక మంత్రి మజ్జిగ ఏర్పాటు చేయమన్నారు. ఈ ఏర్పాట్లు చేస్తున్నాము. ఉచిత ప్రసాదంగా లడ్డు అందిస్తున్నామన్నారు.

ప్రభాతవార్త: మహిళలు, వృద్ధులు, వికలాంగులకు ఎలా అనుమతిస్తారు?

ఇఓ: మహిళలకు ఈ శివరాత్రి నుంచి జాకెట్, పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు అందించుటకు ఏర్పాట్లు చేసామన్నారు. వృద్ధులకు వీల్ చైర్స్ ఏర్పాటు చేసామన్నారు. వికలాంగుల సేవకు ప్రత్యేకంగా వీల్ చైర్‌తోపాటు దర్శనానికి ప్రత్యేకంగా వాలంటీర్లను ఏర్పాటు చేసాము.

ప్రభాతవార్త: వచ్చిన భక్తులకు దర్శనాలకు తీసుకుంటున్న చర్యలేమిటి?

ఇఓ: సమయమంతా సామాన్య భక్తులకే పెద్దపీట. భక్తులకు సత్వర, సుదర్శనం కోసం 'మహాలఘుదర్శనం' మాత్రమే కల్పిస్తున్నాము.

**బంగారు నగల అలంకరణ:** శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల సందర్భంగా బ్యాంకు లాకర్లలో భద్రపరచిన రాజులు ఇచ్చిన ఏడు వారాల నగల్ని మూడు రోజుల పాటు అలంకరణకు తీస్తున్నట్లు ఇఓ డి.బాపిరెడ్డి తెలిపారు. ఇందులో వందకు పైగా రకాలున్నాయని అలంకరణకు అవసరమైన నగల్ని బయటకు తీసి నందిసేవ, రథోత్సవం, తెప్పోత్సవం సందర్భంగా అలంకరించి భక్తుల కనువిందు చేయటానికి ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. ఈ మేరకు పోలీసు బందోబస్తును కూడా కట్టుదిట్టంగా ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపారు.

## కాణిపాకం ఆలయానికి రూ.కోటి విరాళం



కాణిపాకం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిది వినాయకస్వామి దేవస్థానంకు ఓ భక్తుడు సోమవారం రూ.కోటి విరాళాన్ని ప్రకటించారు. హైదరాబాద్ జూబ్లిహిల్స్‌కు చెందిన మీనాక్షి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రయివేట్ లిమిటెడ్ అధినేత కె.శ్రీనివాసరావు అనే భక్తుడు సోమవారం కుటుంబసభ్యులతో కలసి కాణిపాకం ఆలయ దర్శనార్థం వచ్చారు. ఈసందర్భంగా ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులకు దేవస్థానం వద్ద మౌలిక సదుపాయాల కల్పన కోసం కోటి రూపాయల విరాళ మొత్తాన్ని ప్రకటించారు. ఈమేరకు దేవస్థానంలో భక్తుల సౌకర్యాల కల్పనలో భాగంగా జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆలయ ఈఓ పెంచల కిషోర్, ఈఈ వెంకట నారాయణలు దాతలకు వివరించారు. దీనితో ఈవిరాళ మొత్తానికి సంభందించి దాతలు కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఈఓకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కలి ్పంచి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని వెక్కిరిస్తున్న మన్యం రోడ్లు

**● కోట్లు వెచ్చించినా కొల్లిక్కిరాని రహదారి సమస్య ● అటవీశాఖ అభ్యంతరాలతో అర్ధాంతరంగా నిలిచిన రోడ్లు ● దశాబ్దాలుగా రహదారి సమస్యతో సతమతమౌతున్న మన్యం వాసులు**



చింతూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: మన్యం పల్లెలో రహదారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏటా వందల కోట్లు వెచ్చించినా రహదారుల సమస్య పరిష్కారం కాకపోగా రహదారుల నిర్మాణం పేరుతో వెచ్చించిన సొమ్ములు నీళ్ళలా ఖర్చు అయి పోతున్నాయి తప్ప రహదారుల సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. అనేక చోట్ల రహదారులపై వేసిన మెటల్ లేచిపోయి కనీసం వాహనాలు నడవటానికి కూడా ఇబ్బందిగా ఉంది. అనేక చోట్ల పనులు అర్ధాంతంగా నిలిచిపోవటంతో వర్షాకాలంలో రోడ్లపై కాలువలు పారీ పెద్ద పెద్ద కాలువలు ఏర్పడ్డాయి. వాటి గురించి పట్టించుకునే వాళ్ళు మాత్రం లేరు. ఎందుకు ఈ సమస్య? దీనికి గల కారణాలను లోతుగా అధ్యయనం చేస్తే విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. అయినా వాటిని ఉన్నత స్థాయిలో అధికారులు పెద్దగా పట్టించుకోరు. ఒక వేళ ఎవరైనా అధికారి పెద్దగా పట్టించుకున్నా రాజకీయ వత్తిళ్ళు రావటంతో మనకెందుకులే అనే ధోరణిలో కొందరు అధికారులు ఉంటే, మరి కొందరు ఆ సమస్య పరిష్కారం కాకుండానే మరో ప్రాంతానికి బదిలీ కావటంతో ఆ తరువాత వచ్చిన అధికారులు దానిపై దృష్టి సారించక పోవటంతో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇదే తంతు కొనసాగుతుంది. ఇక అసలు విషయానికి వస్తే మన్యం గ్రామాల్లో లింక్ రోడ్ల సమస్య పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వందల కోట్లు నిధులు వెచ్చిస్తున్నాయి. వాటిలో మన్యం ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం కోసం అధిక శాతం నిధులు కేటాయిస్తున్నా నేటికి సరైన రహదారి సౌకర్యం లేని గ్రామాలు కోకొల్లలు. ఎక్కడ ఏ రోడ్డు నిర్మాణం చేయాలన్న అటవిశాఖ అభ్యంతరాలతో రహదారుల నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోతుంది. ఉదాహరణకు చింతూరు ఐటిడిఎకు సుమారు 7కిలోమీటర్ల దూరంలో అనేక రహదారులు అటవిశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయాయి. దాదాపు 10సంవత్సరాలుగా ఈ రహదారులు నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయి అక్కడి ప్రజలు సరైన రహదారి సౌకర్యం లేక నిత్యం నరకం అనుభవిస్తున్నారు. చింతూరు మండలం సర్వేల సమీపంలో జాతీయ రహదారి యన్.హెచ్.30 నుండి లచ్చిగూడెం, పేగ, అల్లిగూడెం, దొంగల జగ్గారం, తెలంగాణా సరిహద్దు వరకు దాదాపు 22 కిలోమీటర్ల రహదారి గత టిడిపి ప్రభుత్వ హాయంలో దాదాపు 8సంవత్సరాల క్రితం రూ.8కోట్ల 40లక్షలతో మంజూరు అయ్యింది. ఈ రహదారి గతంలో కొని దశాబ్దాలుగా మెటల్ రోడ్డు ఉన్న రహదారి. ఈ రహదారిలో పెద్దగా ఎక్కడా దండ కారణ్యం లేదు. అయితే కొత్త చట్టాల ప్రకారం తారురోడ్ల నిర్మాణానికి అటవిశాఖ నుండి అనుమతి పొందాల్సి ఉంటుంది. అయితే ఈ రహదారి నిర్మాణానికి టెండర్లు పిలవటంతో గుత్తెదారులు డబ్ల్యుబియం వరకు అభ్యంతరాలు లేని ప్రాంతాల్లో పనులను చేపట్టి పూర్తి చేశారు. అనుమతులు లేని చోట్ల ఎపనులు మొదలు పెట్టలేదు. నేటికి పూర్తి స్థాయిలో అనుమతులు రాలేదు. దాదాపు 8 సంవత్సరాలుగా వేసి డబ్ల్యుబియం రోడ్లు ఆటోలు తిరిగి ప్రతి రోడ్డుపై మూడ చక్రాల గాళ్ళు పడ్డాయి. మెటల్ మొత్తం లేనిపోయి ద్విచక్రవాహానాలతో నరకప్రయాంగా మారింది. ఒక వేళ ఇప్పుడు అనుమతులు వచ్చినా అప్పటి యస్.యస్.ఆర్.రేట్లతో ఆ రహదారుల కొనసాగింపు అనేది గుత్తెదారులకు ఇబ్బందికరమే. దాంతో ఆ రహదారుల నిర్మాణం రద్దుచేయటం తప్ప మరో మార్గం లేదు. ఇదే కోవలో చింతూరు ఐటిడిఎ పరిధిలోని నాలుగు మండలాల్లో అనేక రహదారుల పరిస్థితి అదే. చింతూరు మండల కేంద్రం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సింపేట అనే గ్రామము మీదుగా కుందులూరు, పెద్దమట్టలి వైపు ఉన్న రహదారి పరిస్థితి అదే. చింతూరు మండలం కన్సులూరు నుండి చదలవాడ, చౌలూరు, మిట్టవాడ మీదుగా లక్కవరం వరకు ఇదే పరిస్థితి. చింతూరు మండలం ఏడుగురాళ్ళపల్లి నుండి పేగ వరకు గత 40సంవత్సరాల క్రితమే బిటి రోడ్డు ఉంది. ఆ రోడ్డు మొత్తం పోవటంతో రహదారి నిర్మాణానికి టెండర్లు పిలిచారు. అటవిశాఖ అభ్యతరాలు పెట్టడంతో సగం రోడ్డు నిర్మాణం మాత్రమే పూర్తి చేశారు. మిగిలి రోడ్డు పనులు చేయటాన్ని అటవిశాఖ అడ్డుకోవటంతో రహదారి నిర్మాణం ఆగిపోయింది. దాంతో ఆ ప్రాంత ప్రజలు నిత్యం నరకం అనుభవించాల్సి పరిస్థితి. ఇలా అనేక రోడ్లు మంజూరు కావటం. అటవిశాఖ అభ్యంతరాలతో ముందు వెళ్ళక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే పరిస్థితి దాపురించి అక్కడి ప్రజలు సరైన రహదారి సౌకర్యానికి నోచుకోక నరకం అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా ఈ రహదారులపై రాష్ట్ర ప్రభుత్వం లేదా డిప్యూడి సిఎం పవన్ కల్యాణ్ అయినా దృష్టి సారించి మన్యంలో రహదారుల నిర్మాణ సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



## కృష్ణా రివర్ క్రాస్ ఈతల పోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్ స్విమ్మర్స్ ప్రతిభ

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన 26వ కృష్ణా రివర్ క్రాస్ ఈతల పోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్ స్విమ్మర్స్ ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి మూడు పతకాలు సాధించారు. దుర్గా ఘాట్ నుండి 1.5 కిలోమీటర్లలోగల ప్రకాశం బ్యారేజ్ చివర సీతానగరం వరకు నిర్వహించిన ఈ ఈతల పోటీల్లో యువతకు స్ఫూర్తినందిస్తూ 70, 62, 55 ఏండ్ల వయసులోని వారు పోటీపడి పతకాలు పొందటం గమనార్హం. జగ్గయ్యపేట డ్రీమర్ స్విమ్మర్స్ కోచ్ పి పాండురంగారావు, టీమ్ మేనేజర్ అన్నంపీడి కళ్యాణ్, అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డ్రీమర్ స్విమ్మర్స్ పోటీల్లో తలబడ్డారు. 70-80 ఏండ్ల వయసు విభాగంలో గంజి మోహన్‌బాబు ప్రథమ స్థానంతో రూ.10 వేల నగదు, స్వర్ణ పతకం, 60-70 ఏండ్ల వయో విభాగం మహిళల్లో కస్తాల ఏసుమణి ద్వితీయస్థానంతో రూ.6 వేల నగదు, రజిత పతకం, 50-60 ఏండ్ల మహిళల విభాగంలో పొట్టబత్తిన లక్ష్మి తృతీయస్థానంతో రూ.4 వేల నగదు, కాంశ్య పతకం సాధించారు. విజేతలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, డ్రీమర్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు డాక్టర్ సామినేని దీపక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, పి రమాదేవి, యువకోచ్ పొట్టబత్తిన సందీప్ అభినందించారు.

## ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ సర్వీసులకు ప్రిపెయిడ్ మీటర్లు

**- ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్**

తిరుపతి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, అనంతపురం, శ్రీసత్య సాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల విద్యుత్ సర్వీసులకు ఇప్పటికే ఏర్పాటు చేసిన స్మార్ట్ మీటర్లకు ప్రిపెయిడ్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ డైరెక్టర్లు, చీఫ్ జనరల్ మేనేజర్లతో సిఎండి శివశంకర్ లోతేటి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు ఆధునిక సాంకేతికతతో మరింత మెరుగైన సేవలతో నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు స్మార్ట్ మీటర్లను ఆమర్చడం జరుగుతోందన్నారు. సంస్థ పరిధిలో కార్పొరేషన్/ మున్సిపాలిటీలు, వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైట్స్, ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి ఇప్పటి వరకు నెల్లూరు జిల్లాలో 16,802, తిరుపతి 19,460, చిత్తూరు 13,871, అన్నమయ్య 13,311, కడప 16,829, అనంతపురం 8,136, శ్రీసత్యసాయి 6,717, కర్నూలు 10,457, నంద్యాల జిల్లాలో 9,836 సర్వీసులకు స్మార్ట్ మీటర్లను ఆమర్చినట్లు తెలిపారు. ఈ సర్వీసులన్నింటినీ ప్రస్తుతం ప్రీపెయిడ్ మీటర్లుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రిపెయిడ్ మీటర్లకు రీఛార్జ్ చేసేందుకు వీలుగా ఈవాలెట్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ మీటర్ల ద్వారా వినియోగదారులు విద్యుత్తు వినియోగాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని, తదనుగుణంగా విద్యుత్తు ఆదా చేయడం ద్వారా బిల్లును కూడా తగ్గించుకోచ్చని తెలిపారు. విద్యుత్ వినియోగంపై వినియోగదారుల్లో జవాబుదారీతనం పెంపొందుతుందని తెలియజేశారు. దశలవారీగా మిగిలిన కేటగిరీల వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను అమర్చేందుకు చర్యలు చేపడుతామని వివరించారు. సంస్థ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్‌ఆర్‌డి) కె.గురవయ్య, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ఐటి) పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్‌ఏసి) రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు ఆదిశేషయ్య, పద్మ, రమణాదేవి, ఉమాపతి, ఎం. మురళి కుమార్, ఎం. కృష్ణారెడ్డి, కె. సంపత్ కుమార్, సిహెచ్ రామచంద్రరావు, జనరల్ మేనేజర్లు సురేంద్రరావు, జగదీష్ చక్రపాణి, లత తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో శివస్వాములు ఆందోళన

శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: శివ... శివా శ్రీశైల మల్లన్న నీ దర్శనభాగ్యం కొరకు తరలివచ్చిన శివస్వాముల ఆర్తనాధాలు మిన్నంటాయి. సదుపాయాల కల్పనలో అధికారులు విపలమంటు ఆంధోళనకు దిగారు. మల్లన్న దర్శనభాగ్యం కొరకు గంటల తరబడి వేచిఉన్న తమను పట్టించుకున్న నాధుడే లేడని అక్రోశం కట్టలు తెంచుకొని క్యూలైన్ల కంచేను సైతం పెరికి తమ గోడు వినుస్వామి అంటూ ఆలయ ప్రధాన రాజగోపురం ముందు దర్నకు దిగారు. ఈఓ డౌన్ డౌన్ అంటూ నిరసన జ్వాలా ఊపందుకుంది. దర్శనం కొరకు ఎన్నోగంటల తరబడి క్యూలైన్ల వేచి ఉన్న కనీస సదుపాయాలు మంచినీళ్ళ కూడా ఇచ్చే దిక్కులేరని ఆరోపించారు. అధికారులు లోలోపల విఐపిల సేవలో తరిస్తూ శివస్వాములును అవస్థలు పెడుతున్నారని అగ్రహించారు. శ్రీశైలక్షేత్రంలో రెండవ రోజున మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలల్లో చోటు చేసుకున్న పరిస్థితి. శ్రీశైలం మల్లన్నక్షేత్రానికి పెద్ద సంఖ్యాలో భక్తులు కాలినడకన, వాహనాలల్లో తరలివస్తున్నారు. భక్తుల సౌకర్యాల కల్పనపై పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలోనే మహాశివరాత్రి పర్వదినం ముగింపు వరకు ఎవరికి కూడా స్పర్శ దర్శనాలు నిర్వహించబడవని దేవస్థానం ప్రకటించారు. అచరణలో అమలుకు నోచుకోవడం లేదన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. క్యూలైన్లన్ని పకడ్బందిగా ఏర్పాట్లు చేసామన్నా ఇంజనీరింగు ఆధికారులు శివస్వాములు కంచే పెరికివేసారంటే ఎంత పకడ్బందిగా ఉందో తెలిసిపోతుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహాణకు ఓ ప్రత్యేక అధికారిని కూడా ఏర్పాటు చేసారు. ఉచిత దర్శనం క్యూలైన్లలో మండుటేండలో భక్తుల అవస్థలు అన్నిఇన్ని కావు. భక్తుల ఏర్పాట్ల అవస్థలపై ప్రత్యేక అధికారి దృష్టి సారించిదేక్కడ. క్షేత్రంలో కాని, క్యూలైన్ల వద్ద కాని బందోబస్తు జాడ కానరాకపోవడం బాదకరం. మహాశివరాత్రి రెండవరోజున శ్రీశైలం చేరుకున్న భక్తులకు అవస్థలు తప్పక భక్తులు గేట్లు ఎక్కి, గోడలు దూకడం జరిగింది.

## శారీరక ఆరోగ్యంతో ఉల్లాసం

**టిటిడి వార్షిక క్రీడాపోటీల్లో అదనపు ఇఓ వెంకయ్యచౌదరి**



తిరుమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: దైనందిన జీవితంలో క్రీడలు భాగస్వామ్యం కావాలని, టిటిడి ఉద్యోగులు రోజువారీ జీవితంలో ఏదో ఒక క్రీడను అలవరచుకోవాలని అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు. క్రీడలతో శారీరక ఆరోగ్యంతోబాటు ఉత్సాహంతో, బాధ్యతతో విదులు నిర్వర్తించగలరని అన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమంది భక్తులు తిరుమలకు వస్తున్నారని, వారందరికీ ఇతోధిక సేవలందించడంలో పని ఒత్తిడికి గురవుతుంటారన్నారు. క్రీడల ద్వారా సమర్థంగా ఒత్తిడిని అధిగమించవచ్చని ఆయన తెలిపారు. టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు సోమవారం ఉదయం టిటిడి పరిపాలన భవనంలోని పరేడ్‌మైదానంలో వేడుకగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా టిటిడి అదనపు ఇఓ వెంకయ్యచౌదరి, సంక్షేమవిభాగం డిప్యూటీ ఇఓ ఆనందరాజు, డిప్యూటీ ఇఓలు విఆర్ శాంతి, సెల్వం, రాజేంద్ర కుమార్, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, పిఆర్ఓ నీలిమ, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని తెల్లటిపావురాలను, బెలూన్లను గాల్లోకి ఎగురవేసి క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ మన ఆలోచనలకు అనుగుణంగానే మన ప్రవర్తన ఉంటుందన్నారు. ఉద్యోగుల సంక్షేమం, మానసిక వికాసం దృష్టిలో పెట్టుకుని 1977వ సంవత్సరం నుండి ఉద్యోగుల క్రీడా పోటీలను నిర్వహిస్తుండటం సంతోషకరమన్నారు.

క్రీడల వల్ల సమయపాలన, ప్రణాళికా దృక్పథం, క్రమశిక్షణ, కార్యనిర్వహణ నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు అలవడి ముందుకు సాగే తత్త్వం ఉంటుందన్నారు. అనంతరం వాలీబాల్ ఆడి క్రీడాపోటీలను ప్రారంభించారు. పురుషులు, మహిళలు వేర్వేరుగా పోటీలు నిర్వహించడంతోబాటు ప్రత్యేక ప్రతిభావంతులు, సీనియర్ అధికారులు, విశ్రాంత ఉద్యోగుల కోసం ప్రత్యేక విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు. ఈ క్రీడల్లో తొలిరోజే టగ్‌ఆప్ వార్‌తో మొదలయ్యాయి.



## అట్టపెట్టెలో పసికందును పెట్టి కాల్వలో వదిలేశారు!

**మదనపల్లె కోళ్లబైలులో ఘటన**

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: కన్నప్రేమ కరువైందో.. లేక సామాజిక భయమో తెలియదు కానీ, అప్పుడే పుట్టిన పసిగుడ్డును కాలవలో పారేసిన అమానుష ఘటన మదనపల్లె మండలంలో చోటుచేసుకుంది. సభ్య సమాజం తలదించుకునేలా జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మండలంలోని కోళ్లబైలు సమీపంలో ప్రవహిస్తున్న హంద్రీనీవా కాలువలో సోమవారం ఒక అట్టపెట్టె నీటిపై తేలుతూ రావడాన్ని గమనించిన స్థానికులు, కుతూహలంతో దానిని బయటకు తీశారు. తీరా ఆ పెట్టెను తెరిచి చూడగా, అందులో అప్పుడే పుట్టిన ఒక పసిబిడ్డ మృతదేహం కనిపించడంతో వారు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. లోకం చూడకముందే ఆ పసికందు ప్రాణాలు గాలిలో కలిసిపోవడం చూసి అక్కడి వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఏ తల్లికి ఏ కష్టం వచ్చిందో కానీ, నవమాసాలు మోసి కన్న బిడ్డను ఇలా కాలువలో వదలడానికి మనసెలా ఒప్పింది.. అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కసాయి తల్లి చేసిన ఈ పనిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ అభాగ్య పసికందుకు అనాథగా వదిలేయడం ఇష్టం లేక, మానవత్వంతో స్థానికులే దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ బిడ్డ ఎక్కడి నుండి కొట్టుకువచ్చింది? తల్లిదండ్రులు ఎవరు? అనే కోణంలో చర్చ జరుగుతోంది.

## బైక్ ప్రమాదంలో యువకుడు మృతి



తోటపల్లి గూడూరు (నెల్లూరు), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: మండలంలోని వరకవిపూడి గ్రామంలో సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో నెలటూరు జెన్కోలో పనిచేస్తున్న శివ కుమార్ (35) అనే యువకుడు విధులుముగించుకుని సాలిపేట లోని తన నివాసానికి మోటార్ బైక్ పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో వరకావిపూడి గ్రామం సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా నెల్లూరు అపోలో ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. ఈ విషాదకర ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. కాసాల శివకుమార్ తండ్రి వెంకయ్యతో పాటు కుటుంబానికి ఈ సంఘటన తీరని దుఃఖాన్ని మిగిల్చింది. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## ఆ టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

పెనగలూరు. ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం చక్రంపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కీచక ఉపాధ్యాయుడు తిరుపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. తరచూ మద్యం సేవించి పాఠశాలకు రావడం, ప్రయివేట్ వ్యక్తి కూడా విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని చెప్పు కోలేని చోట్ల చేతులు వేస్తున్నాడని పిల్లలు, తల్లిదండ్రులు చెబుతున్నారు. విద్యార్థులను నేలపై కూర్చోబెట్టి ఉపాధ్యాయుడు తిరుపాల్ మాత్రం దర్జాగా బెంచీలపై పడుకుంటున్నాడు. తిరుపాల్ అనే ఉపాధ్యాయుడు పాఠశాలకు వచ్చి ఆన్లైన్లో హాజరు చేసుకుని ఇంటికి వెళ్తుండటం విశేషం. ఆయన ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రయివేటు వ్యక్తిని ఏర్పాటు చేసి పిల్లలకు చదువు చెప్పిస్తున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని తీవ్ర స్థాయిలో విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ విషయంపై ఎంఈవోలను వివరణ కోరగా చక్రంపేట ఉపాధ్యాయుడు తిరుపాల్‌పై కఠిన చర్యలు తీసుకుంటా మని ఎంఈవోలు గిరివరదయ్య, సుబ్బారాయుడు తెలిపారు. గతంలో కూడా ఉపాధ్యాయుడు ప్రవర్తన సరిగ్గా లేకపోవటం వలన మెమో ఇచ్చి ఉన్నామని చెప్పారు. ఈ విషయాన్ని డిఈవో దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు.

## రవూఫ్ ఆశయాలను కొనసాగించాలి

అనంతపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురంలో సోమవారం కామ్రేడ్ ఎస్‌ఏ రవూఫ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో కామ్రేడ్ రవూఫ్ 12వ వర్ధంతి సభను వీకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కామ్రేడ్ రవూఫ్ చిత్రపటానికి కేరళ రాష్ట్రానికి చెందిన మార్క్సిస్ట్ నాయకుడు కామ్రేడ్ అజిత్, విప్లవ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు అరసవెల్లి కృష్ణ, పాణి, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ పూలమాల వేసి నివాళి అర్పించారు. మార్క్సిస్ట్ నాయకుడు కామ్రేడ్ అజిత్ మాట్లాడుతూ కామ్రేడ్ ఎస్‌ఏ రవూఫ్ కమ్యూనిస్టుగా తన జీవితాన్ని ప్రారంభించి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తన విప్లవపందాను మార్చుకొనలేదు. కడవరకు విప్లవ పందనే కొనసాగించి రాజీలేని పోరాటాన్ని చేసి భారతదేశ పీడిత ప్రజల ఆశాజ్యోతిగా వెలుగొందారన్నారు. కామ్రేడ్ రవూఫ్ ఆశయాలను కొనసాగించడమే మనందరి కర్తవ్యం అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విప్లవ రచయితల సంఘం అరసవెల్లి కృష్ణ, పాణి ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమన, అనంత హక్కుల పోరాట సంఘం కార్యదర్శి సోమర రాహుల్, తుమచర్ల సర్పంచ్ మల్లేష్, మహాత్మ పూలే యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర చర్ల హరి, రాయలసీమ విద్యావంతుల వేదిక కార్యదర్శి వెంకటేష్, హరిత, రైతు కూలి సంఘం నాయకులు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే నంది నాటకోత్సవాలు

- నంది అవార్డులను అందజేస్తాం
- కవులే సమాజానికి మార్గదర్శకులు
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్




విజయవాడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రకృతి ఒడిలో సాగే సాహిత్య సమ్మేళనాలు సమాజానికి కొత్త దిశానిర్దేశం చేస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కవులే సమాజానికి మార్గదర్శకులు, అలసిన హృదయానికి ఓదార్చే అక్షర సెలయేళ్ళు అన్నారు. ఉదయాస్తమానం విజయవాడ భవానిపురం సమీపంలోని హరిత బెర్మ్ పార్కు వద్ద ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, ఏపీ పర్యాటక శాఖ, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "కృష్ణా తీరం కవితా హారం" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశతో కలిసి బోధిసిరి నౌకలో ప్రయాణిస్తూ, 51 మంది కవులు వినిపించిన కవితలను ఆసక్తిగా ఆలకించారు. కృష్ణమ్మ అలల పైన కదులుతున్న పడవలో కవి సమ్మేళనం జరగడం ఒక కొత్త ఒరవడికి నాంది అని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. అమరావతి ఒడిలో ప్రవహించే కృష్ణమ్మకు ఈ తరం కవులు సమర్పించిన కవితా హారతి ఇది అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పలు కీలక అంశాలను వెల్లడించారు. త్వరలోనే నంది నాటకోత్సవాలు నిర్వహించి, నంది అవార్డులను అందజేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన సాంస్కృతిక రంగాన్ని గాడిలో పెడుతున్నామని, ఉగాది పురస్కారాలు, కందుకూరి పురస్కారాలను ఘనంగా అందజేస్తామన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో మహాకవి తిక్కన విగ్రహ ఏర్పాటుపై ఇప్పటికే సీఎం చంద్రబాబుతో చర్చించామని, త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇదే తరహాలో పెన్నా, గోదావరి నదీ తీరాల్లో సాహిత్య కార్యక్రమాలు చేపడతామని, ముఖ్యంగా దేవీపట్నం నుండి పాపికొండలు వెళ్లే లాంచీలో త్వరలోనే కవి సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. సమకాలీన సమాజంలోని అట్టడుగు వర్గాల ఆవేదనను ప్రతిబింబించేలా సాగిన ఈ కవితలను వీడియో డాక్యుమెంటేషన్ ద్వారా డిజిటలైజ్ చేసి భావితరాలకు అందించనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. కవులు, కళాకారుల ఆత్మగౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ విమర్శల మధ్య ఇలాంటి సాహిత్య వేదికలు తమకు మానసిక శాంతిని, సమాజ సేవకు పునరంకితమయ్యే స్ఫూర్తిని ఇస్తాయని మంత్రి దుర్గేష్ చమత్కరించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కవులు సమాజానికి వెలుగునిచ్చే భావభానులని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. రచయితలు, వారి రచనలను పరిరక్షించుకోవడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కళలు, సాహిత్యం మన సంస్కృతికి జీవన రేఖలని, చెట్టు వేర్ల వంటివని.. ఇవి ఎంత బలంగా ఉంటే మన సమాజం అంత బలంగా ఉంటుందని పేర్కొన్నారు. సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. స్థానిక పర్యాటకాన్ని, సంస్కృతిని, కళలు, సంప్రదాయాలను ఎప్పుడూ కాపాడుకోవాలని ముఖ్యమంత్రి చెబుతుంటారని పేర్కొన్నారు. రచయితలు తమ రచనల ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేస్తారని, భావజాల వికాసంలో వారి పాత్ర అనిర్వచనీయమన్నారు. కవులు, రచయితలు, రచనలు లేని సమాజాన్ని ఊహించుకోలేమని.. తెలుగు సాహిత్యాన్ని మరింతగా ప్రోత్సహించే వారందరికీ ప్రభుత్వం చేయూతగా నిలుస్తుందని జాతీయ సాంస్కృతిక ఉత్సవాల స్ఫూర్తితో నేడు నిర్వహించిన కృష్ణాతీరం కవితా హారం కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహించిన మల్లెతీగ సాహిత్య సేవా సంస్థకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

ఏపీ సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి మాట్లాడుతూ ఒక జాతి బతకాలంటే భాష బతకాలి, సమాజం బతకాలంటే సాహిత్యం బతకాలి.. చరిత్ర అనేది రాజుల శాసనాల నుంచి కాదు.. కవుల పద్యాల నుంచి తెలుసుకున్న చరిత్రమనదని పేర్కొన్నారు. నది భూమిని సస్యశ్యామలం చేస్తుంటే, కవులు మనుషుల మనసులను సస్యశ్యామలం చేస్తారని పేర్కొన్నారు. వేమన పద్యాలు, సుమతీ శతకం అందించే జ్ఞానం ప్రపంచమంతా తిరిగినా దొరకదని, సాహిత్యం అనేది తరతరాలకు విజ్ఞాన వారధి అని పేర్కొన్నారు. మనం ఎంత ఆధునికమైన ఏఐ యుగంలో జీవిస్తున్నప్పటికీ మూలాలను మరచిపోకూడదన్నారు. భాష-సాహిత్యాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తేజస్వి స్పష్టం చేశారు.

మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ అధ్యక్షులు కలిమిశ్రీ.. మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు, ముఖ్యంగా సరికొత్తగా రూపాంతరం చెందిన, చెందుతున్న నేటితరం కవిత్వాన్ని కాలగర్భంలో కలిసిపోకుండా భద్రపరిచి, ముందుతరాలకు అందించేందుకు రికార్డు చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇంత గొప్ప కార్యక్రమానికి చేయూతనిచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, వెస్ట్ తహసీల్దార్ రెబకా రాణిఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబై నుంచి వచ్చిన 51 మంది కవులను మంత్రి దుర్గేష్ ఘనంగా సత్కరించారు.



## కనకదుర్గ ఆలయ పాలకమండలిలో భేటీలో

# పలు టెండర్లకు గ్రీన్‌సిగ్నల్

- సమావేశంలో పలు నిర్ణయాలు ఆమోదం

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంకు చెందిన పలు టెండర్లకు పాలకమండలి ఆమోదం తెలిపారు. సోమవారం నాడు జరిగిన పాలకమండలి సమావేశంలో ఇఒ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. 2026 జనవరి1 నుండి 31.12.2026 వరకు లడ్డూ, పులిహోర ప్యాకింగ్‌కు కవర్స్, క్యారీబాగ్స్‌ను సప్లయి చేయడానికి తక్కువ టెండర్‌ను పాలకమండలి ఆమోదించారు. అమ్మవారి దత్తత ఆలయమైన కొమరవోలు ఆలయానికి రిపేర్లు, పెయింటింగ్, మెయింటనెన్స్ చేయడానికి ఆమోదం తెలిపారు. దత్తత దేవాలయమైన సీతారామపురం శ్రీగౌరీ సమేత కేదారేశ్వర విజయగణపతి స్వామివారి దేవస్థానంకు రు.6లక్షలు ఇవ్వాలని కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు కోరగా 30శాతం పెంపుదలకు ఆమోదించారు. శ్రీ అమ్మవారి దేవస్థానం కొండపై రాయబార మండపం ఉత్తర భాగంలో గల మెట్ల మార్గం అభివృద్ధికి రు.8,25,000లకు ఆమోదం తెలిపారు. ఆలయంలో రు.14,50,000లతో చలువ పందిర్లు వేయడానికి నిర్ణయించారు. వేదపాఠశాలలో పేద బ్రాహ్మణులకు ఉపనయనములు సామూహికంగా నిర్వహించడానికి నివేదించగా దీనిపై చర్చించాలని పాలకమండలి నిర్ణయించింది. 2026లో కుంభాభిషేకం సందర్భంగా స్కాఫోల్డింగ్, అనుబంధ ఏర్పాట్లు కల్పించడానికి రు.6.50లక్షలతో తయారు చేసిన అంచనాలను ఆమోదించారు. భవానీ దీక్షల విరమణలు 2025లో లడ్డూ తయారీ కాంట్రాక్టర్‌కు రు.19,85,620 బిల్లు చెల్లించడానికి ఆమోదం లభించింది. సివి రెడ్డి చారిటీస్‌లో రు.1,10,00,000లతో మినరల్ వాటర్ బాటిల్ ప్లాంట్ ఏర్పాటు, నిర్మాణంలో వున్న అన్నప్రసాద భవనంలో రు.1,70,00,000లతో 4 లిఫ్టుల ఏర్పాటు, 2025-26 ఆదాయ వ్యయాలు పట్టిక, నిర్మాణంలో అన్న ప్రసాద భవనంలో రు.70,00,000లతో 2లిఫ్టుల ఏర్పాటుకు పాలకమండలి ఆమోదం లభించింది.

**భక్తుల విరాళాలు:** దుర్గమ్మవారి ఆలయంలో జరిగే అభివృద్ధి పనులకు రు.1,01,116ల విరాళాన్ని ప్రకాశం జిల్లా వాంతరావురు గ్రామానికి చెందిన కొప్పుల రవికిరణ్‌బాబు, తమ కుటుంబసభ్యులతో



కలిసి సోమవారం చైర్మన్ రాధాకృష్ణకు అందించారు. అలాగే గొల్లపూడికి చెందిన వెనిగళ్ళ



దుర్గమ్మవారి దర్శనానికి వస్తున్న హైకోర్టు జడ్జి

కృష్ణకుమారి పేరిట వారి కుటుంబసభ్యులు రు.5,00,116ల విరాళాలు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

### దుర్గమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

దుర్గమ్మవారిని ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉట్కూరు శ్రీనివాస్ దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# రాష్ట్రస్థాయి లిప్ త్రోబాల్ పోటీల్లో అనంతపురం జట్టు విజేత

- ఉత్కంఠ భరితంగా సాగిన మహిళా ఉపాధ్యాయుల త్రో బాల్ పోటీలు
- ఫైనల్స్‌లో ఏలూరు జట్టు పై అనంత జట్టు గెలుపు



అనంతపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త బ్యూరో: రాష్ట్రస్థాయిలో లిప్ త్రో బాల్ ఆటలో మహిళా టీచర్ల వివిధ జిల్లాల జట్లకు ఆదివారం, సోమవారం రోజుల్లో సెమీఫైనల్స్, ఫైనాన్స్ పోటీలు గుంటూరు జిల్లా మంగళగిరిలోని డాక్టర్స్ క్రికెట్ అకాడమీ మైదానంలో ఉత్కంఠ భరితంగా సాగాయి. లిప్ త్రోబాల్ పోటీల్లో ఫైనల్స్‌కు అనంతపురం, ఏలూరు జట్లు వచ్చాయి. ఫైనల్స్‌లో మొదటి మ్యాచ్‌లో అనంతపురం జట్టుకు 25 పాయింట్స్, ఏలూరు జట్టుకు 21 పాయింట్స్ రావటంతో అనంతపురం గెలిచింది. రెండవ మ్యాచ్‌లో అనంతపురంకు 17 పాయింట్స్, ఏలూరుకు పాయింట్స్ 22 రావటంతో ఏలూరు గెలిచినట్లు అయ్యింది. చివరకి 15 పాయింట్స్‌కి రెండు జట్ల మధ్య ఫైనల్ పోటీ ఉత్కంఠ భరితంగా సాగింది. ఈ ఫైనల్ పోటీలో ఏలూరు జట్టుపై 5 పాయింట్స్ తేడాతో అనంతపురం మహిళా టీచర్స్ జట్టు విజయం సాధించి కప్ గెలుచుకుంది. అనంతపురం జట్టు గెలవటం పట్ల పలువురు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన లిప్ త్రోబల్ టోర్నమెంట్‌ని మంగళగిరి డాక్టర్స్ క్రికెట్ అకాడమీలో జరిగాయి. వివిధ జిల్లాల్లో డివిజన్ స్థాయి పోటీలు పూర్తయిన తర్వాత ఈ టోర్నమెంట్లో భాగంగా మొదట అనంతపురం జిల్లా అనకాపల్లితో ఫస్ట్ త్రో బాల్ మ్యాచ్ గెలవగా సెకండ్ క్వార్టర్ ఫైనల్స్‌లో చిత్తూరు జిల్లాపై అనంతపురం విజయం సాధించింది. తర్వాత సెమీ ఫైనల్ అల్లూరి సీతారామరాజు జిల్లాతో గెలిచి ఫైనల్‌కి అనంతపురం జిల్లా చేరుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో ఏలూరు జిల్లాతో పోటీపడి అనంతపూర్ జిల్లా విజయం సాధించింది.

అనంతపురం జిల్లా లీఫ్ త్రో బాల్ జట్టు కెప్టెన్ కె.లక్ష్మీదేవి (జడ్పీహెచ్ఎస్, పోలికి), బి.ఇందుమతి (జడ్.పి.హెచ్.ఎస్, పాల్తూరు), ఎస్.నాగమ్మ (జడ్పీహెచ్ఎస్ చీకలగురికి), జి.ప్రమీల (ఏపి మోడల్ స్కూల్, విడపనకల్లు), ఎఎస్ సరస్వతి బాయ్, సి.లక్ష్మీదేవి (పొట్టి శ్రీరాములు, అనంతపురం మున్సిపల్ హైస్కూల్), కోనా వరలక్ష్మి (12వ వార్డ్ మున్సిపల్ స్కూల్, అనంతపురం), వి సునీత (ఎంపిపిఎస్, ఓబులాపురం), హెచ్ సునీత (ఎంపిపిఎస్, డి.హీరేహాల్). ఏ.జ్యోతి (జడ్.పి.హెచ్.ఎస్ హంచన్ హాల్), కోచ్ శకుంతల, స్కూల్ గేమ్ ఫెడరేషన్ తరుపున శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు

**వైసిపి అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్**

విజయవాడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని, భౌతికదాడులకు దిగుతున్నారని వైసిపి అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి 20 నెలల పాలనలో జరుగుతోంది కేసులు పెట్టడమేనని, అంబటి రాంబాబును వీలైనన్ని ఎక్కువ రోజులు జైల్లో పెట్టాలని నిర్ణయించుకున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలను అణచివేసేందుకు పిటి వారెంట్లు వినియోగిస్తున్నారని అన్నారు. అంబటిపై పాత కేసులను తిరగదోడి, పిటి వారెంట్లతో వేధింపులకు దిగుతున్నారని అన్నారు. వైసిపిపై దుష్ప్రచారం చేసిన ఫ్లెక్సీలు తొలగించాలని కోరడమే రాంబాబు చేసిన తప్పని అన్నారు. రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులకు పాల్పడిన వారిపై కేసులు లేవని, బాధితులనే జైళ్లకు పంపుతున్నారని అన్నారు. అంబటి రాంబాబుపై అన్యాయంగా కేసులు పెట్టారని, రెండు రోజుల్లో 36 కేసులు నమోదు చేశారని వైసిపి లీగల్ సెల్ నాయకులు పొన్నవోలు సుధాకరరెడ్డి తెలిపారు. అంబటి వ్యాఖ్యలపై కేసు పెట్టిన పోలీసులు వారింటిపై దాడిచేసి తగులబెట్టిన వారిపై ఎటువంటి కేసూ నమోదు చేయలేదని తెలిపారు. పైగా రెండు రోజుల్లో 36 కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. వీటిపై హైకోర్టులో లంచ్‌మోషన్ పిటీషన్ దాఖలు చేయగా అన్ని కేసుల్లోనూ ఒకేసారి బెయిల్ ఇచ్చిందని పేర్కొన్నారు.

### ఉద్యోగులపై ప్రభుత్వానికి కక్ష: నలమారు

ఉద్యోగులపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని వైసిపి ఉద్యోగ సంఘాల విభాగం నాయకులు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. కొత్త రూల్స్‌తో ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. 33 ఏళ్లకే బలవంతంగా రిటైర్మెంట్ ప్రకటించడం వల్ల ఉద్యోగులు విలువైన సర్వీసు కోల్పోతున్నారని అన్నారు. సచివాలయ ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని, జాబ్‌ఛార్టును మించి పనులు అప్పగించారని చెప్పారు. సర్వేల ఒత్తిడితో ఉద్యోగులు చనిపోతున్నారన్నారు.

# దుబాయ్ కేంద్రంగా ఆన్‌లైన్ గేమింగ్ కుంభకోణం

## డొల్ల కంపెనీలకు రూ.5 వేల కోట్ల మళ్లింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ గేమింగ్‌పై హైదరాబాద్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారుల దాడుల్లో సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఈ గేమింగ్ స్కాం దుబాయ్ కేంద్రంగా సాగిందని అధికారులు నిగ్గు తేల్చారు. ఈ గేమింగ్ స్కాంను హైదరాబాద్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు ఆదివారం నాడు రట్టు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా హైదరాబాద్ సహా ముంబయి. ఢిల్లీ నగరాలలో ఏక కాలంలో దాడులు చేసి భారీగా డాక్యుమెంట్లను, కంప్యూటర్లను జప్తు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా భారీగా అక్రమ లావాదేవీలకు సంబంధించిన పత్రాలను అధికారులు గుర్తించారు. ఈ గేమింగ్ వెనుక ముంబాయికి చెందిన విగోఫిన్ డిజిటల్ సోల్యూషన్స్ డైరక్టర్లు ప్రభుకుమార్, హైదరాబాద్ వాసి రాజశేఖర్ రెడ్డి ప్రధాన సూత్రధారులుగా గుర్తించగా వీరు దుబాయ్ నుంచి ఈ దందాలు జరిపినట్లు నిర్ధారణ అయ్యింది. డొల్ల కంపెనీలకు ఐదు వేల కోట్ల రూపాయలను వీరిద్దరు మళ్లించినట్లు తేలింది. ఫిన్‌టెక్ ప్లాట్‌ఫాంలు, రెంటెడ్ బ్యాంక్ అకౌంట్ల ద్వారా ఈ అక్రమ లావాదేవీలు నిర్వహించినట్లు అధికారులు తేల్చారు. జీఎస్టీ ఎగవేతకు గానూ ఒక్రో ఖాతాలను దుర్వినియోగం చేసినట్లు అధికారుల విచారణలో తేలింది. పిన్‌టెక్ సంస్థలు, రేస్‌జీ ఈటీ 247 వంటి వెబ్‌సైట్ల ద్వారా అక్రమ దందా సాగినట్లు తేలింది. ఇందుకుగానూ బ్యాకింగ్ ఏపీఐలను అక్రమంగా ఉపయోగించి, ఆడిట్‌కు చిక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. రియల్ మనీ గేమింగ్ ప్లాట్ ఫామ్‌ల ద్వారా భారీ మొత్తాలు షెల్ కంపెనీలకు మళ్లించినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ స్కాంలో కీలకంగా వున్న విగోఫిన్ డిజిటల్ సోల్యూషన్స్ డైరక్టర్లు వైఎస్ ప్రభుకుమార్, రాజశేఖర్ రెడ్డిలను ఇప్పటికే అరెస్టు చేయగా వీరిని విచారిస్తున్నారు. వీరి సహచరులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న జీఎస్టీ అధికారులు స్కాంకు సంబంధించిన మరిన్ని విషయాలను వెలికి తీసేందుకు యత్నిస్తున్నారు. ఈ గోల్‌మాల్‌లో మరింత మంది నిందితులు వుండే వీలుందని తెలిసింది.



## హాంకాంగ్ మీడియా టైకూన్‌కు

# 20 యేళ్ల జైలు!

హాంకాంగ్, ఫిబ్రవరి 9: హాంకాంగ్‌లో ప్రజాస్వామ్య ఉద్యమానికి మద్దతుగా నిలిచిన మీడియా దిగ్గజం, యాపిల్ డైలీ పత్రిక వ్యవస్థాపకుడు జిమ్మీ లాయ్‌కు స్థానిక కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 78 ఏళ్ల జిమ్మీ లాయ్‌పై జాతీయ భద్రతా చట్టం కింద ఈ తీర్పునిచ్చింది. హాంకాంగ్‌లో ఈ చట్టం కింద విధించిన అత్యంత కఠినమైన శిక్ష ఇదే కావడం గమనార్హం. విదేశీ శక్తులతో కుమ్మక్కై చైనా, హాంకాంగ్‌లపై ఆంక్షలు విధించేలా కుట్ర పన్నారని, దేశద్రోహపూరిత కథనాలను ప్రచురించారని జిమ్మీ లాయ్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఈ ఆరోపణలపై విచారణ జరిపిన ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆయనను దోషిగా నిర్ధారించింది. 2019 నాటి ప్రజాస్వామ్య అనుకూల నిరసనల తర్వాత ఈ కుట్రలకు జిమ్మీ లాయ్ 'మాస్టర్‌మైండ్'గా వ్యవహరించారని కోర్టు పేర్కొంది. 2020లో బీజింగ్ ప్రభుత్వం హాంకాంగ్‌లో వివాదాస్పద జాతీయ భద్రతా చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ఈ చట్టం కిందనే జిమ్మీ లాయ్‌ను అరెస్టు చేసి విచారించారు. మరో కేసులో గత రెండేళ్ల నుంచి ఆయన జైలు శిక్ష అనుభవిస్తుండడంతో, ఈ తాజా తీర్పుతో ఆయన మరో 18 ఏళ్లు జైల్లోనే గడపాల్సి ఉంటుందని జడ్జి పేర్కొన్నారు. ఈ తీర్పుపై జిమ్మీ లాయ్ కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అత్యంత కఠోరమైన, క్రూరమైన శిక్ష అని ఆయన కుమారుడు సెబాస్టియన్ అన్నారు. ఈ వయసులో ఈ శిక్ష ఆయన ప్రాణాలకు ముప్పుఅని పేర్కొన్నారు. తన తండ్రి ఆరోగ్యం క్షీణిస్తోందని, ఈ శిక్షతో ఆయన జైల్లోనే అమరుడవుతారని కుమార్తె ఆవేదన వ్యక్తం చేశారు.

# పసికూన కెనడాపై దక్షిణాఫ్రికా విజయం

## 57 పరుగుల తేడాతో కెనడా ఓటమి



అహ్మదాబాద్, ఫిబ్రవరి 9: దక్షిణాఫ్రికా జట్టు టి20 అంతర్జాతీయ కప్‌సిరీస్ పదో ఎడిషన్‌లో అదిరే బోణీ చేసింది. బ్యాటింగ్ యూనిట్ దంచేయగా బౌలింగ్ దళం కెనడాను వణికించింది. లుంగి ఎంగిడి(4-31) సంచలన స్పెల్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించాడు. పవర్ ప్లేలోనే మూడు వికెట్లు పడినా నవనీత్ ధలివాల్(64) అర్ధ శతకంతో మెరిస్తే హర్ష్ ఠాకెర్(33)తో రాణించాడు. సాధించాల్సిన రన్‌రేటు పెరిగిపోవడంతో పెద్ద షాట్లు ఆడబోయి టెయిలెండర్లు సైతం పెవిలియన్ చేరారు. సఫారీ టీమ్ 57 పరుగుల తేడాతో గెలుపొంది ఘనంగా టోర్నీలో అడుగుపెట్టింది. పొట్టి ప్రపంచకప్ ఆరంభ పోరులో దక్షిణాఫ్రికా అలవోక విజయంతో బోణీ కొట్టింది. అహ్మదాబాద్‌లో కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్(54), ట్రిస్టన్ స్టబ్స్(34 నాటౌట్), డేవిడ్ మిల్లర్(39 నాటౌట్)ల మెరుపులతో 214 పరుగుల భారీ స్కోర్ బాదిన ప్రొటీస్ జట్టు ఆతర్వాత ప్రత్యర్థిని 156కే కట్టడి చేసింది. పేసర్ లుంగి ఎంగిడి (4-31) నిప్పులు చెరగగా కెనాడా బ్యాటర్లు చేతులెత్తేశారు. నవనీత్ ధలివాల్(64) హాఫ్ సెంచరీతో చెలరేగినా సహచరుల నుంచి స్పందన కరువవ్వడంతో సఫారీ జట్టు 57 పరుగులతో జయభేరి మోగించింది. భారీ ఛేదనలో కెనడా తొలి ఓవర్ మొదటి బంతికే వికెట్ కోల్పోయింది. ఎంగిడి(4-31) సంధించిన బంతిని ఆడాలా సందేహంతో టచ్ చేసిన కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా(0) వికెట్ కీపర్ డికాక్ చేతికి చిక్కాడు. ఆ తర్వాతి ఓవర్లో యువరాజ్ సమ్ర(12), నికోలస్ కిర్టన్(4)లను ఔట్ చేసిన ఎంగిడి కెనడాను కష్టాల్లోకి నెట్టాడు. పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయిన ప్రత్యర్థిని ఈసారి రబాడ దెబ్బకొట్టాడు. భారీ షాట్లు ఆడుతున్న శ్రేయాస్ మొవ్వ(9) ను బౌల్డ్ చేసి నాలుగో వికెట్ అందించాడు. టాపార్డర్ కుప్పకూలిన వేళ నవనీత్ ధలివాల్(64), హర్ష్ ఠాకెర్(33)లు జాగ్రత్తగా ఆడుతూ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాది స్కోర్ వంద దాటించారు. కవర్స్‌పై బౌండరీ బాదిన హర్ష్ ఆ తర్వాత బంతికే బిగ్ షాట్ ఆడి ఔటవ్వగా ఐదో వికెట్ 69 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అర్ధ శతకం తర్వాత ధలివాల్ దూకుడుగా ఆడే క్రమంలో బాష్ ఓవర్లో వెనుదిరిగాడు. ఆ తర్వాత ఆడేవాళ్లెవరూ లేకపోవడంతో కెనడా 156కే పరిమితమైంది. 57 పరుగులతో గెలిచిన ప్రొటీస్ జట్టు వరల్డ్‌కప్ వేటను ఘనంగా ఆరంభించింది. టాస్ గెలిచిన కెనడా బ్యాటింగ్ బదులు బౌలింగ్ ఎంచుకొని అందర్నీ ఆశ్చర్యపరిచింది. బలమైన బ్యాటింగ్ లైనప్ కలిగిన దక్షిణాఫ్రికాను తక్కువకే కట్టడి చేయాలనుకున్న ఆ జట్టు ఆశలు ఆడియాశలయ్యాయి. ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్ (59) క్వింటన్ డికాక్(25)లు కెనడా బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ ధనాధన్ ఆడారు. డికాక్‌ను బౌల్డ్ చేసిన దిల్‌ప్రీత్ బజ్వా తొలి వికెట్‌కు 70 పరుగులు జోడించి పునాది వేసిన ఈ ద్వయాన్ని విడదీశాడు.

మర్క్‌రమ్ దూకుడుగా ఆడి 28 బంతుల్లోనే అర్ధ శతకం అందుకున్నా కాసేపటికే అతడు అన్ష్ పటేల్ ఓవర్లో ఔటయ్యాడు. అనంతరం డెవాల్డ్ బ్రెవిస్(6) విఫలమైనా రియాన్ రికెల్టన్(33) 3 ఫోర్లుఒక సిక్సర్‌తో చెలరేగాడు. ట్రిస్టన్ స్టబ్స్(34 నాటౌట్), డేవిడ్ మిల్లర్(39 నాటౌట్)లు డెత్ ఓవర్లలో బౌండరీలతో చెలరేగి స్కోర్ బోర్డును ఉరికించారు. ఫలితంగా సఫారీ జట్టు నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా లుంగి ఎంగిడి ఎంపికయ్యాడు. 31 పరుగులిచ్చి 4 వికెట్లు తీసాడు.

# తెలుగు ఒక సంస్కృతి, జీవనశైలి

**విశ్వజనీన అంశాలపై పరిశోధకులు దృష్టి పెట్టాలి**

**ఒయులో ఘనంగా లిటరరీ కాంగ్రెస్ మహాసభలు**




తెలుగులిటరరీ కాంగ్రెస్‌లో మాట్లాడుతున్న ప్రొ. ఎం.కుమార్

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆర్ట్స్ కాలేజీ వేదికగా 2వ తెలుగు సాహిత్య మహాసభ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కవి, రచయిత ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ సాహిత్యం లేకపోతే మనిషి మానవీయ గుణాల నుంచి దూరమవుతాడని అన్నారు. చరిత్ర, సామాజిక శాస్త్రాలు స్థల కాలాలను రికార్డు చేస్తాయి కానీ అస్తిత్వం, సంస్కృతి భావోద్వేగాలను ప్రోత్సహించేది సాహిత్యమే అన్నారు. సాహిత్యం చాలా పవర్ ఫుల్ అని, అందె శ్రీ, గద్దర్ లాంటి వారిని గుర్తు చేస్తూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి వారి సాహిత్యమే ఉపయోగపడిందన్నారు. తెలంగాణ లిటరరీ కాంగ్రెస్ సమాజ మూలాలను కనుగొంటూ, కొత్త దృష్టికి వేదికగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. వైస్‌ఛాన్సలర్ ప్రొ.మొలుగరం కుమార్ మాట్లాడుతూ తెలుగు కేవలం సంభాషణ భాష మాత్రమే కాదు, అది ఒక సంస్కృతి, జీవనశైలి అని అన్నారు. టెక్నాలజీని వినియోగించి తెలుగుభాష అభివృద్ధికి కృషి చేయవచ్చని తెలిపారు. నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, స్పీచ్ టు టెక్స్ట్ వంటి ఏఐ ప్రక్రియల్లో తెలుగు భాషకు విస్తృత స్కోప్ ఉందన్నారు. పీహెచ్‌డీ అప్లికేషన్లు తెలుగు, ఇంగ్లీష్ భాషల్లోనే ఎక్కువగా వస్తున్నాయని, సినిమాలు, జానపదాల్లో మారుతున్న కాలానికి అనుగుణంగా తెలుగును అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఇంజినీరింగ్ విద్య మరాఠీలో పూర్తి చేసి విజయవంతమైన ఉదాహరణలు ఉన్నాయని చెప్పారు. డిజిటల్ కంటెంట్ రూపకల్పన దిశగా ఈ సభ కృషి చేయాలని ఆకాంక్షించారు. యువతకు దేశాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి ఉందని, ఇలాంటి వేదికల ద్వారా వారిని ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. తెలుగు లిటరరీ కాంగ్రెస్ డైరెక్టర్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం మాట్లాడుతూ సైన్స్ కాంగ్రెస్, హిస్టరీ కాంగ్రెస్ జరిగినట్లే తెలుగు లిటరరీ కాంగ్రెస్ కూడా జరపాలనే ఉద్దేశంతో ఈ మహాసభను ప్రారంభించామని చెప్పారు. తెలుగు యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ వెల్దండ నిత్యానంద రావు మాట్లాడుతూ.. అతినాగరికత తోపాటు, నేటి వైజ్ఞానికత దేశాన్ని ధ్వంసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజంలో తరాల మధ్య అంతరాలు కొనసాగుతూ సంఘర్షణ వాతావరణం ఉందన్నారు. తెలుగు సంపద సలహాదారు.. డాక్టర్ రేమిళ్ల మూర్తి మాట్లాడుతూ.. భాషా సాహిత్యం విస్తరణకు తాము కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో ఓయూ తెలుగు శాఖ అధ్యక్షులు, తెలుగు లిటరరీ కాంగ్రెస్ కన్వీనర్ ప్రొఫెసర్ సాగి కమలాకర శర్మ, తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎస్ రఘు, డాక్టర్ చంద్రయ్య, తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ యూనివర్సిటీల తెలుగు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందంపై రైతాంగం కన్నెర్ర

## 12న దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: భారత్-అమెరికా మధ్య కుదిరిన తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని తీవ్రంగా ఖండిస్తూ దేశంలోని పలు రైతు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం)తో పాటు మరికొన్ని రైతు సంఘాలు ఈనెల 12న దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చాయి. ఈ క్రమంలోనే సంయుక్త కిసాన్ మోర్చా దాని అనుబంధ విభాగమైన ఆల్ ఇండియా కిసాన్ సభ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఈ ఒప్పందానికి భారత్ అంగీకరించడం అంటే మన దేశ వ్యవసాయ రంగంతోపాటు మన రైతులు అమెరికా మల్టీ నేషనల్ కంపెనీలకు పూర్తిగా లొంగిపోవడమేనని సంయుక్త కిసాన్ మోర్చా సంచలన ఆరోపణలు చేసింది. వాణిజ్య చర్చల విషయంలో దేశాన్ని తప్పుదోవ పట్టించారని పేర్కొంటూ కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు భారత వ్యవసాయ రంగం సురక్షితమని కేంద్రమంత్రి ట్వీట్ చేస్తుంటే మరోవైపు భారత్ అమెరికా సంయుక్త ప్రకటనలో మాత్రం అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై ఉన్న నాన్ టారిఫ్ బారియర్స్ తొలగించేందుకు భారత్ అంగీకరించిందని ఉందని రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ ధల్లేవాల్ ఆరోపించారు. ఈ ఒప్పందం వల్ల చాలా ఉత్పత్తులపై ప్రభావం పడుతుందని ఆల్ ఇండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) నేత కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. పశువుల మేత, పాడి పరిశ్రమ, పండ్ల తోటలపై ప్రభావం పడి భారత రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్తంగా గ్రామాల వారీగా నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని రైతు సంఘాలు నిర్ణయించాయి. ఈ నిరసనల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేయాలని పేర్కొన్నాయి. ఈ నిరసనల్లో రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, సామాన్య ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.



# టీ20 వరల్డ్ కప్.. స్కాట్లాండ్ ఘన విజయం - 73 పరుగుల తేడాతో ఇటలీ చిత్తు

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్-2026 లో భాగంగా ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ 73 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. సోమవారం ముందుగా బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 207 పరుగులు చేసింది. 208 పరుగుల లక్ష్య ఛేదనలో ఇటలీ 16.4 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటైంది. బెన్ మానెంటి (52), హెన్రీ మానెంటి (37), స్మట్స్ (22) మాత్రమే రాణించారు. స్కాట్లాండ్ బౌలర్లలో స్కాట్లాండ్ బౌలర్లలో లీస్క్ 4 వికెట్లు తీసి ఇటలీ పతనాన్ని శాసించారు. అలాగే మార్క్ వాట్ 2, బ్రాడ్ క్యూరీ, బ్రాడ్ వీల్, డేవిడ్సన్ ఒక్కో వికెట్ తీశారు. అంతకుముందు తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కి దిగిన స్కాట్లాండ్ జట్టు చెలరేగి ఆడింది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 207 పరుగులు చేసింది. ఓపెనర్ జార్జ్ మున్సే(84) ఇటలీ బౌలర్లపై విరుచుపడ్డాడు. ఓపెనర్ జార్జ్ మున్సే (84) అద్భుతమైన హాఫ్ సెంచరీ చేశాడు. మరో ఓపెనర్ మైకేల్ జోన్స్ (37) పరుగులు రాబట్టాడు. ఈ జోడీ తొలి వికెట్‌కు 126 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. తర్వాత వచ్చిన బ్రాండన్ మెక్‌మిలన్ (41 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. రిచీ బెరింగ్టన్ (15) పరుగులు చేశాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో మైకేల్ లీస్క్ (22) వరుసగా 4, 2, 4, 6, 6 బాదడంతో స్కోరు 200 దాటింది. ఇటలీ బౌలర్లలో అలీ హసన్, గ్రాంట్ స్టీవర్ట్, థామస్ డ్రాకా, స్మట్స్ తలో వికెట్ తీశారు. కాగా వెస్టిండీస్‌పై ఓడిన స్కాట్లాండ్ ఇటలీపై గెలిచి తమ తొలి విజయాన్ని ఖాతాలో వేసుకుంది.

## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో.. ఈషాకు కాంస్యం - మనుభాకర్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్‌షిప్ 2026 రైఫిల్ మరియు పిస్టల్ ఈవెంట్లలో వియత్నాంకు చెందిన థుయ్ ట్రాంగ్ చేతిలో భారత్‌కు చెందిన ఒలింపిక్స్ డబుల్ పతక విజేత మనుభాకర్ 25 మీటర్ల పిస్టల్ విభాగంలో బంగారు పతకాన్ని కోల్పోగా, ఈషా కాంస్యం సాధించింది. సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఈ ఈవెంట్‌లో మను ఐదు షాట్‌ల 10 సిరీస్‌లలో రెగ్యులేషన్ 50 షాట్‌లు వేసిన తర్వాత 35-35తో తుయ్ ట్రాంగ్‌తో సమం చేసింది. నాల్గవ సిరీస్ తర్వాత మను ట్రాంగ్ కంటే మూడు షాట్ల వెనుకబడిపోయింది. అయితే, టైబ్రేకింగ్ షూటాఫ్‌లో మను విఫలమైంది. మొదటి రౌండ్‌ను 2-2తో ముగించిన తర్వాత, ప్రత్యర్థి ట్రాంగ్ రెండవ రౌండ్‌ను 3-2తో కైవసం చేసుకుని స్వర్ణం గెలుచుకుంది. ఈ సంవత్సరం 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మను భాకర్ నిరాశపరిచడంతో ఆమె వ్యక్తిగత విభాగంలో ఏడవ స్థానంలో నిలిచింది. మరోపక్క ఈ పోటీలో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మహిళల ఆసియా ఛాంపియన్‌గా నిలిచిన ఒలింపియన్ ఇషా సింగ్ 25 మీటర్ల ఈవెంట్‌లో 3-0 స్కోరుతో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. మరో భారతీయుడు రిథమ్ సంగ్వాన్ 27 పాయింట్లతో నాల్గవ స్థానంలో నిలిచాడు.

## జింబాబ్వే సూపర్ విక్టరీ - 8 వికెట్ల తేడాతో ఒమన్ ఓటమి

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా జరిగిన తొలి పోరులో ఒమన్‌పై 8 వికెట్ల తేడాతో జింబాబ్వే అఖండ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో జింబాబ్వే బౌలర్లు చెలరేగిపోయారు. ఒమన్ 19.5 ఓవర్లలో 103 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే ముందుంచగా, 13.3 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి 106 పరుగులతో గెలుపొందింది. కొలంబోలో సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఒమన్ బ్యాటర్లను వణికిస్తూ బ్లెస్సింగ్ ముజరబని(316), బ్రాడ్ ఎవాన్స్(3 18), రిచర్డ్ ఎగర్వ(317)లు వికెట్ల పండుగ చేసుకున్నారు. ముజరబని, ఎన్వగరలు టాపార్డర్‌ను పడగొట్టగా, డెత్ ఓవర్లలో ఎవాన్స్ రెచ్చిపోయాడు.




శుభారంభం లభించక పోవడంతో ఒమన్ ఆటగాళ్లు క్రీజులో నిలిచేందుకు అపసోపాలు పడ్డారు. సూఫియన్ మొహమూద్(25), వినాకయక్ శుక్లా(28)ల పోరాటంతో వంద రన్స్ చేసిన ఒమన్ మరో బంతి మిగిలి ఉండగానే ఆలౌటయ్యింది. వరల్డ్‌కప్‌లో చిన్న జట్లు సంచలన ప్రదర్శన చేస్తుండగా ఒమన్ బ్యాటర్లు మాత్రం తేలిపోయారు. ఆరంభ పోరులో జింబాబ్వే బౌలర్ల ధాటికి క్రీజులో నిలువలేక పెవిలియన్ చేరారు. ఓపెనర్లు అమీర్ ఖలీమ్(5), జతిందర్ సింగ్(5)లను ఔట్ చేసి షాకిచ్చిన ముజరబని అదే ఊపులో కరన్ సోనవాలే(0)ను సాగనంపాడు. అసలేం జరుగుతుందో తెలుసుకునేలోపే హమ్మద్ మిర్జా(0)ను డకౌట్‌గా నగరవ వెనక్కి పంపాడు. కాసేపటికే సికిందర్ రజా ఓవర్లో వసీమ్ అలీ(3) సైతం ఔటవ్వగా 27 పరుగులకే సగం వికెట్లు పడ్డాయి. జింబాబ్వే బౌలర్లు పోటీపడి వికెట్లు తీయగా ఒమన్ 60/70లోపే కుప్పకూలేలా కనిపించింది. నిప్పులు చెరుగుతున్న జింబాబ్వే పేసర్లను కాచుకొని క్రీజులో నిలిచిన సూఫియాన్ మెహమూద్(25), వినాయక్ శుక్లా(28)లు కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. ఆరో వికెట్‌కు 42 పరుగులు జోడించిన ఈ ద్వయాన్ని నగరవ విడదీయగా, లోయర్ ఆర్డర్‌లో నదీమ్ ఖాన్(20) బ్యాట్ ఝులిపించాడు. కానీ, ఎవాన్స్ ఓవర్లో షకీల్ అహ్మద్ బౌల్డ్ కావడంతో 103కే ఒమన్ ఆలౌటయ్యింది.

## విశ్వవిజేత రేసులో.. నిప్పులు చెరుగుతున్న జట్లు ఇండియాకు మూడు దేశాల ముప్పు

ఆట

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ 2026 అసలైన మజా మొదలైంది. భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో ఈసారి ఆట కంటే ఎక్కువగా మైదానం బయట జరుగుతున్న రాజకీయ పరిణామాలే హాట్ టాపిక్‌గా మారాయి. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టును ఢీకొట్టడం ఏ జట్టుకైనా సవాలే. కానీ, టైటిల్ రేసులో భారత్‌కు చెక్ పెట్టేందుకు మరో మూడు, నాలుగు జట్లు కూడా అంతే బలంగా కనిపిస్తున్నాయి. ఈ ప్రపంచకప్‌లో భారత జట్టు అత్యంత పటిష్టంగా కనిపిస్తోంది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూకంగా ఉంది. ముఖ్యంగా భారత్, శ్రీలంక పిచ్‌లపై టీమిండియా స్పిన్నర్లు మాయ చేసే అవకాశం ఉంది. పాకిస్థాన్ వంటి జట్లు చిన్న జట్ల మీద గెలవడానికే ఆపసోపాలు పడుతున్న తరుణంలో, టీమిండియా మాత్రం ప్రయోగాలు చేస్తూనే విజయాలు సాధిస్తోంది. ఫిబ్రవరి 7న కొలంబోలో నెదర్లాండ్స్‌పై పాక్ అతి కష్టమ్మీద గెలిచిందంటేనే వారి ఫామ్ ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. భారత్ తర్వాత అత్యుత్తమ బౌలింగ్ దళం ఎవరి దగ్గరైనా ఉందంటే అది దక్షిణాఫ్రికా దగ్గరే. కగిసో రబాడ, అన్రిచ్ నోర్కియా, మార్కో యాన్సెన్ వంటి బుల్లెట్ వేగంతో బంతులు విసిరే బౌలర్లకు తోడు, కేశవ్ మహరాజ్ వంటి స్పిన్నర్ ఉన్నాడు. ఇక క్వింటన్ డికాక్, క్లాసెన్, మిల్లర్ వంటి పవర్‌ఫుల్ బ్యాటర్లు ఏ క్షణమైనా మ్యాచ్‌ను మలుపు తిప్పగలరు. మరోవైపు న్యూజిలాండ్ జట్టు గత నెల రోజులుగా




భారత్‌లోనే పర్యటిస్తుండటం వారికి కలిసి వచ్చే అంశం. ఫిన్ అలెన్, డారిల్ మిచెల్ వంటి వారు మన పిచ్‌లపై పట్టు సాధించారు. సాంట్నర్ మరియు లోకీ ఫెర్గూసన్ కివీస్ జట్టుకు ప్రధాన బలంగా మారారు. ఆస్ట్రేలియా జట్టులో ఈసారి పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ వంటి ప్రధాన బౌలర్లు గాయాల కారణంగా లేకపోయినా, వారిని తక్కువ అంచనా వేయలేం. నాథన్ ఎల్లిస్, జేవియర్ బార్ట్లెట్ వంటి యువ బౌలర్లు టీ20ల్లో అద్భుతంగా రాణిస్తున్నారు. ట్రావిస్ హెడ్, గ్లెన్ మాక్స్‌వెల్ వంటి హిట్టర్లు చెలరేగితే ఆపడం కష్టం. ఇక శ్రీలంక జట్టుకు హోమ్ అడ్వాంటేజ్ పెద్ద ప్లస్ పాయింట్. వానిందు హసరంగా, మహీష్ తీక్షణ వంటి స్పిన్నర్లు మన పిచ్‌లపై బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టగలరు.

## డేవిస్ కప్.. భారత్ గెలుపు నెదర్లాండ్స్ 3-2 తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** ఉత్కంఠభరితమైన టైలో నెదర్లాండ్స్‌ను 3-2 తేడాతో ఓడించి, డేవిస్ కప్ 2026 క్వాలిఫయర్స్‌లో భారత్ విజయం సాధించింది. నిర్ణయాత్మక పాత్ర పోషించిన దక్షిణేశ్వర్ సురేష్ అద్భుతమైన ప్రదర్శన భారత్ విజయానికి దారితీసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 1-1తో టై సమంగా ఉండటంతో, డబుల్స్‌లో భారత్ తొలి గోల్ చేసింది.



సురేష్-యుకీ భాంబ్రీల జంట డచ్ ద్వయం సాండర్ అరెండ్స్-డేవిడ్ పెల్‌లను ఓడించి, 7-6, 3-6, 7-6 తేడాతో విజయం సాధించింది. అలాగే డేవిస్ కప్ స్టాండింగ్స్‌లో ఆరో స్థానంలో ఉన్న నెదర్లాండ్స్ ప్లేయర్ జాస్పర్ డి జోంగ్ మొదటి రివర్స్ సింగిల్స్‌లో సుమిత్ నాగల్‌ను ఓడించి టైను 2-2తో సమం చేశాడు. ఇది నిర్ణయాత్మక చివరి సింగిల్స్ మ్యాచ్‌కు దారితీసింది. ప్రారంభంలో దాదాపు మూడు గంటలు కోర్టులో గడిపినప్పటికీ, 25 ఏళ్ల సురేష్ అద్భుతమైన ప్రదర్శించాడు. అతను గై డెన్ ఔడెన్‌ను 6-4, 6-4, 7-6తో వరుస సెట్లలో ఓడించి, భారత్ తదుపరి రౌండ్‌కు చేరుకునేలా చేశాడు. టై ముందు, సురేష్ ప్రారంభ రోజు సింగిల్స్‌లో ప్రపంచ టాప్ 100లో ఉన్న డి జోంగ్‌ను ఓడించాడు. ఈ విజయంతో, భారతదేశం డేవిస్ కప్ 2026 క్వాలిఫయర్స్‌లో రెండవ రౌండ్‌కు చేరుకుంది.



# రెక్కలు విచ్చుకున్న పసిడి, వెండి!

**ముంబయి, ఫిబ్రవరి 9:** బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1.60 లక్షలు, వెండి కిలో ధర రూ.2.70లక్షలవద్దకొనసాగాయి. ఖరీదైన ఈ లోహాల ధరలు ఇటీవల భారీ దిద్దుబాటుకు గురయ్యాయి. బంగారం ధరలు రూ.1.80 లక్షలనుంచి భారీగా పతనమై తర్వాత కాస్త కోలుకుంది. వెండి ధర అయితే దాదాపు సగం పతనమైంది. దీంతో కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతు లభిస్తోందని బులియన్ మార్కెట్ నిపుణులు అంటున్నారు. దీనికి ఇటీవల డాలర్ పతనం కావడం కూడా కారణమని చెబుతున్నారు. చైనా సెంట్రల్ బ్యాంకు వరుసగా 15వ నెల కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడంతో డిమాండ్ బాగా పెరిగిందని అంటున్నారు. ఈ వారం వెలువడనున్న అమెరికా ఉద్యోగ, ద్రవ్యోల్బణ గణాంకాలు బంగారం, వెండి ధరలను ప్రభావితం చేస్తాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. వెండి దాదాపు 5 శాతం పెరిగింది. ఎంసీఎక్స్‌లో కిలో వెండి మార్చి కాంట్రాక్ట్ రూ.11,000 పెరిగి రూ.2,61,745 పలికింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.2 వేలు పెరిగి రూ.1,57,540 పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం రూ.5 వేల మార్కు దాటింది. అయితే దేశీయ కమోడిటీ మార్కెట్‌లో గందరగోళం నెలకొంది. సోమవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్)లో బులియన్ ట్రేడింగ్‌లో తీవ్ర ఒడిదొడుకులు కనిపించాయి. అయితే, వివిధ ఫైనాన్షియల్ వెబ్‌సైట్లు, డేటా ప్రొవైడర్లు చూపిస్తున్న ధరల్లో భారీ వ్యత్యాసాలు ఉండటంతో ఇన్వెస్టర్లు అయోమయానికి గురవుతున్నారు. ఒకే కమోడిటీకి వేర్వేరు ప్లాట్‌ఫామ్‌లపై భిన్నమైన ధరలు కనిపించడం ఈ గందరగోళానికి కారణమవుతోంది. ఉదయం ట్రేడింగ్‌లో వెండి ధర కిలోకు రూ. 2.50 లక్షల మార్కును దాటినట్లు చూపించాయి. అదే సమయంలో ఇతర విశ్వసనీయ డేటా సోర్స్‌లు గత ట్రేడింగ్ సెషన్ ముగింపు ధరను కిలోకు రూ. 2.29 లక్షలుగా పేర్కొన్నాయి. బంగారం ధర 10 గ్రాములకు రూ. 1.53 లక్షల నుంచి రూ. 1.55 లక్షల మధ్య ఉన్నట్లు వేర్వేరు వెబ్‌సైట్లు చూపిస్తున్నాయి.

## ఈక్విటీ సూచీలకు ఇన్వెస్టర్ల మద్దతు! లాభాల్లో ముగిసిన సెన్సెక్స్ నిఫ్టీ




**ముంబయి, ఫిబ్రవరి 9:** బెంచ్‌మార్క్ ఈక్విటీసూచీలు రెండోరోజు వరుసగా లాభాల్లోముగిసాయి. ఇండో యుఎస్‌ట్రేడ్ డీల్‌తోపాటు విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు పెరగడంతో మార్కెట్లు లాభాల్లోకి దూకాయి. దీనికితోడు ఇండో నేసియా భారత్‌ల మధ్య జరిగిన ఒప్పందాలు కూడా కీలకంగా మారాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 485.35 పాయింట్లుపెరిగి 84,065.75 పాయింట్లవద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 173.60 పాయింట్లు పెరిగి 25,867.30 పాయింట్లవద్ద స్థిరపడింది. రెండుట్రేడింగ్‌లలోనేసెన్సెక్స్, నిఫ్టీలు 0.90శాతం,0.88శాతంచొప్పున పెరిగాయి.ఎస్‌బిఐ 7.63శాతం, శ్రీరామ్ ఫైనాన్స్6.03శాతం, టైటాన్ కంపెనీ 3.04శాతంచొప్పున పెరిగాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ కూడా 1.66శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 2.45శాతం చొప్పున పెరిగాయి.మార్కెట్లపరంగా 3110 షేర్లుపెరిగితే 1254 కంపెనీలు క్షీణించాయి. 173 కంపెనీలు స్థిరంగా కొనసాగాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 90.74వద్ద కదలాడాయి. గోల్డ్ ఫ్యూచర్లు ఏప్రిల్ నాటికి 0.77శాతంపెరిగాయి.

## వాణిజ్యం

## భారతీయ భాషల్లో అత్యుత్తమ స్టార్టప్ 'సర్వమ్ ఎఐ'

**ముంబయి, ఫిబ్రవరి 9:** టెక్నాలజీ రంగంలో భారతీయ స్టార్టప్ సర్వమ్ ఏఐ సంస్థ, తాము అభివృద్ధి చేసిన కొన్ని ఏఐ మోడళ్లు భారతీయ భాషల విషయంలో గూగుల్ జెమిని, ఓపెన్‌ఏఐ చాట్‌జీపీటీ వంటి గ్లోబల్ దిగ్గజాలను మించి అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్నాయని ప్రకటించింది. ఈ మేరకు సర్వమ్ విజన్, బుల్ బుల్ 3 పేరుతో రెండు కొత్త ఏఐ మోడళ్లను




ఆవిష్కరించింది. సర్వమ్ విజన్ అనేది భారతీయ భాషల్లోని డాక్యుమెంట్లను చదివి, విశ్లేషించగల ఒక శక్తిమంతమైన ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్ మోడల్. ఇది హిందీ, తెలుగు, తమిళం సహా 22 అధికారిక భాషల్లోని పత్రాలను అధిక కచ్చితత్వంతో అర్థం చేసుకోగలదని సంస్థ తెలిపింది.

బుల్ బుల్3 అనేది టెక్స్ట్‌ను అత్యంత సహజమైన మానవ స్వరంలోకి మార్చే టెక్స్ట్‌టు స్పీచ్ మోడల్. ప్రస్తుతం ఉన్న గ్లోబల్ ఏఐ మోడళ్లు ఆంగ్ల భాషకే అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో, భారతీయ భాషల్లో వాటి పనితీరు తక్కువగా ఉంటోందని, ఆ లోటును భర్తీ చేయడానికే ఈ మోడళ్లను రూపొందించినట్లు సర్వమ్ ఏఐ సహ వ్యవస్థాపకులు డాక్టర్ వివేక్ రాఘవన్, డాక్టర్ ప్రత్యూష్ కుమార్ తెలిపారు.

స్వతంత్ర సర్వేలో సర్వమ్ ఎఐ 84.3 శాతం కచ్చితత్వం సాధించిందని పేర్కొన్నారు. టెలిఫోనీ ఆడియో నాణ్యతలో బుల్ బుల్ ఇతర పోటీ మోడళ్ల కన్నా మెరుగైన ఫలితాలు ఇచ్చిందని అధ్యయనంలో తేలిందన్నారు.

ఈ డాక్యుమెంట్ ఇంటెలిజెన్స్ ఏపీఐలు, విజన్ అనుభవాన్ని ఫిబ్రవరి చివరి వరకు ఉచితంగా అందిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది.

ప్రస్తుతం 11 భాషల్లో అందుబాటులో ఉన్న బుల్ బుల్‌ను త్వరలో 22 భాషలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# ఇకపై పిఎఫ్ యుపిఐ సాయంతో విత్‌డ్రా!




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) తన సేవలను మరింత వేగవంతం, సులభతరం చేస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 8 కోట్ల మంది పీఎఫ్ ఖాతాదారులకు ప్రయోజనం చేకూర్చేలా సరికొత్త మొబైల్ అప్లికేషన్‌ను తీసుకురానుంది. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి అందుబాటులోకి రానున్న ఈ యాప్ ద్వారా, సభ్యులు తమ పీఎఫ్ ఖాతాలోని అర్హతగల మొత్తాన్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా తక్షణమే విత్‌డ్రా చేసుకునే సౌకర్యం కలగనుంది. ఈపీఎఫ్ఓ 3.0 అప్‌గ్రేడ్‌లో భాగంగా ఈ కొత్త డిజిటల్ వ్యవస్థను ప్రవేశపెడుతున్నారు. ప్రస్తుతం పీఎఫ్ డబ్బుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే, ప్రక్రియ పూర్తి కావడానికి కొన్ని రోజులు పడుతోంది. కాగా, కొత్త ఆటోసెటిల్‌మెంట్ విధానంలో ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా మూడు రోజుల్లోనే క్లెయిమ్‌లు పరిష్కారమై, డబ్బు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఇప్పటికే ఈపీఎఫ్ఓ ఆటోసెటిల్‌మెంట్ పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచింది. ఏటా 5 కోట్లకు పైగా క్లెయిమ్‌లను పరిష్కరించే ఈపీఎఫ్ఓపై భారాన్ని తగ్గించి, బ్యాంకుల తరహాలో వేగవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ కొత్త యూపీఐ విత్‌డ్రా వ్యవస్థలో పలు కీలక ఫీచర్లు ఉండనున్నాయి. సభ్యులు తమ యూపీఐ పిన్ ఉపయోగించి, అర్హత ఉన్న నిధులను దాదాపు తక్షణమే తమ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేసుకోవచ్చు. వివాహం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి అత్యవసరాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రాథమికంగా ఒక్కో లావాదేవీకి గరిష్ఠంగా రూ.25 వేల వరకు విత్‌డ్రా చేసుకునే పరిమితిని ప్రతిపాదించారు. యాప్‌లో విత్‌డ్రాకు అందుబాటులో ఉన్న అర్హతగల బ్యాలెన్స్ స్పష్టంగా కనిపిస్తుంది. పదవీ విరమణ భద్రత కోసం మొత్తం బ్యాలెన్స్‌లో కనీసం 25 శాతం లాక్ చేసి ఉంచుతారు. ప్రస్తుతం కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ 100 డమ్మీ ఖాతాలతో ఈ యాప్‌పై ట్రయల్ రన్స్ నిర్వహిస్తోంది. ఏవైనా సాంకేతిక సమస్యలుంటే గుర్తించి, పరిష్కరించిన తర్వాతే దీన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ కొత్త యాప్ యూపీఐ విత్‌డ్రాయల్స్‌కు ప్రధాన వేదికగా మారినప్పటికీ, ఈపీఎఫ్ఓ యూనిఫైడ్ మెంబర్ పోర్టల్, ఉమాంగ్ యాప్ వంటి పాత ప్లాట్‌ఫామ్‌లు ఇతర సేవల కోసం యథావిధిగా పనిచేస్తాయని అధికారులు తెలిపారు.

# ఐటి కంపెనీలకు ఎఐ ఫీవర్!

### మూడు సెషన్లలోనే రూ.2.50 లక్షలకోట్లు ఆవిరి

**ముంబయి, ఫిబ్రవరి 9:** దేశీయ ఐటీ కంపెనీలైన ఇన్ఫోసిస్, విప్రో, టీసీఎస్ వంటి వాటి స్టాక్స్ భారీగా నష్టపోతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో ఈ ఐటీ స్టాక్స్ భారీగా పడడంతో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 8 శాతం మేర నష్టపోయింది. దీంతో ఇన్వెస్టర్ల సంపద మూడు రోజుల్లోనే ఏకంగా రూ. 2.50 లక్షల కోట్లు కరిగిపోయింది. భారతీయ ఐటీ స్టాక్స్‌లో భారీ అమ్మకాల ఒత్తిడి కనిపిస్తోంది. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ మూడు సెషన్లలోనే ఏకంగా 8 శాతం మేర పడిపోయింది. దీంతో ఈ మూడు రోజుల్లోనే ఇన్వెస్టర్లకు ఏకంగా రూ.2.50 లక్షల కోట్లు నష్టం వచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ఆటోమేషన్ కారణంగా సంప్రదాయ ఔసోర్సింగ్ మోడల్ దెబ్బతింటుందన్న భయాలతో ఇన్వెస్టర్లు ఐటీ కంపెనీల స్టాక్స్‌ను భారీగా విక్రయిస్తున్నారు. ఇన్ఫోసిస్, విప్రో వంటి షేర్లు వరుసగా నాలుగో సెషన్‌లోనూ నష్టపోగా, టీసీఎస్, హెచ్‌సీఎల్ వంటి షేర్లు స్వల్పంగా లాభపడ్డాయి. ప్రముఖ ఏఐ సంస్థ ఆంత్రోపిక్ కొత్త ఆటోమేషన్ టూల్స్ లాంచ్ చేసింది. తమ ఏఐ ప్లాట్ ఫారం ఇకపై ఎఐ మైగ్రేషన్‌ను కేవలం కొన్ని వారాల్లోనే పూర్తి చేస్తుందని ప్రకటించింది. ఈఆర్‌పీ అమలు అనేది ఏఐతో వచ్చే సమస్యలను అడ్డుకుంటుందని ఇప్పటి వరకు భావించడం, అదే సమయంలో ఆంథ్రోపింక్ కొత్త టూల్స్ లాంచ్ చేయడంతో ఇన్వెస్టర్లలో ఆందోళన నెలకొంది. ఏఐ కారణంగా ఐటీ సర్వీసు కంపెనీల ఆదాయం 30-40 శాతం మేర తగ్గిపోతుందని పలాంటిర్ అంచనా వేశారు. కొత్త ఏఐ ప్రభావం యాప్ డెవలప్మెంట్, నిర్వహణ, టెస్టింగ్‌పై చూపుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లో 30-50 శాతం ఉత్పాదకతపై ఈ ప్రభావం ఉంటుందని, 9-12 శాతం మేర ఐటీ సర్వీసెస్ రెవెన్యూ పూర్తిగా ఆగిపోతుందని అంచనా వేశారు. ప్రముఖ ఐటీ కంపెనీ విప్రో లిమిటెడ్ షేరు ధర వరుసగా నాలుగో సెషన్‌లోనూ నష్టాల్లో ముగిసింది. సోమవారం ఈ స్టాక్ 0.27 శాతం మేర తగ్గి రూ.230.10 వద్ద ముగిసింది. గత 5 సెషన్లలో ఈ స్టాక్ 7.48 శాతం మేర నష్టపోయింది. దేశీయ రెండో అతిపెద్ద ఐటీ కంపెనీగా ఉన్న ఇన్ఫోసిస్ షేరు మళ్లీ నష్టపోయింది. 0.67 శాతం నష్టంతో రూ.1497 వద్ద ముగిసింది. అయితే గత 5 సెషన్లలో ఈ స్టాక్ దాదాపు 11 శాతం పడిపోయింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేరు ధర గత 5 సెషన్లలో 7 శాతం మేర నష్టపోయింది. ఈరోజు స్వల్ప లాభాల్లో ముగిసింది. ఇక దేశంలోని అతిపెద్ద ఐటీ కంపెనీగా పేరుగాంచిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ షేరు గత 5 రోజుల్లో 8.40 శాతం మేర నష్టపోయింది. కానీ సోమవారం 0.32 శాతం లాభంతో రూ.2951 వద్ద స్థిరపడింది.




## రిలయన్స్‌నుంచి కొత్తగా స్మార్ట్ ఇన్వర్టర్లు!

**ముంబయి, ఫిబ్రవరి 9:** రిలయన్స్ సంస్థ ఏది చేసినా సెన్సేషనల్ గానే ఉంటుంది. ఇండియాలో సామాన్యుడి చెంతకు కూడా మొబైల్ ఫోన్లను తీసుకెళ్లిన ఘనత రిలయన్స్‌దే. ఆ తర్వాత రిలయన్స్ జియో పేరుతో నెట్ వర్క్ సేవలను ప్రారంభించిన జియో ముందుగా ఉచితం పేరుతో జనాల్లోకి వచ్చింది. ఆ తర్వాత క్రమంగా ధరలను పెంచుకుంటూ వెళ్లింది. నాణ్యమైన సేవలను అందిస్తున్న నెట్వర్క్ గా రిలయన్స్ దూసుకుపోతోంది. తాజాగా గృహ విద్యుత్ అవసరాల కోసం కొత్త ఉత్పత్తిని తీసుకొచ్చేందుకు రిలయన్స్ సిద్ధమవుతోంది. జియో స్మార్ట్ ఇన్వర్టర్ హోమ్ సిస్టం, సోలార్ ప్యానల్ సొల్యూషన్స్ పేరుతో కొత్తగా జియో ఇన్వర్టర్లు రాబోతున్నాయి. దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ కోతలు ఉంటున్న సంగతి తెలిసిందే. వేసవిలో కోతలు మరింత ఎక్కువవుతాయి. విద్యుత్ కోతలను ఎదుర్కొంటున్న వినియోగదారులే టార్గెట్ గా జియో ఇన్వర్టర్లను రిలయన్స్ తీసుకురాబోతోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## వెట్టి చాకిరీ నిర్మూలన జిల్లాగా పశ్చిమను నిలపాలి : కలెక్టర్ నాగరాణి

భీమవరం ఫిబ్రవరి 9ప్రభాతవార్త :వెట్టి చాకిరి నిర్మూలన చట్టం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలి,జిల్లాలో వెట్టిచాకిరి కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనిజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిఅన్నారు.వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనకు 50 సంవత్సరాలు పూర్తయి సందర్భంలో దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న స్వర్ణోత్సవ ఉత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలు గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వెట్టిచాకిరి వ్యవస్థ అనేది సామాజిక అన్యాయానికి ప్రతిగా నిలిచిందని ఇటువంటి దురాచారాలను నిర్మూలించేందుకు ప్రభుత్వం గత ఐదు దశాబ్దాలుగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 1976 సంవత్సరంలో వెట్టి చాకిరి నిర్మూలన చట్టం అమల్లోకి రావడం జరిగిందన్నారు. దేశంలో సమానత్వం మానవ గౌరవం



హక్కుల పరిరక్షణకు బలమైన పునాది పడింది అన్నారు ప్రభుత్వం కార్మికుల హక్కుల పరిరక్షణ సంక్షేమ కోసం అనేక చట్టాలు పథకాలు అమలు చేస్తుందని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉండాలని అన్నారు ఎక్కడైనా పెట్టి చాకిరీ లేదా బలవంతపు శ్రమ జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా విడుదల చేసిన గోడ పత్రిక ద్వారా వెట్టి చాకిరి నిర్మూలన చట్టపరమైన చర్యలు ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా సమాజంలో చైతన్యం పెంచి మానవ హక్కుల పరిరక్షణకు దోహదపడతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన చట్టం 1976లో దేశవ్యాప్తంగా రద్దు చేయడం జరిగిందని వెట్టి చాకిరి అనేది ప్రాథమిక హక్కుల ఉల్లంఘన మరియు చట్టానికి విరుద్ధమని అట్టి వాటిని ప్రోత్సహించే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, అన్నారు. ఈ సందర్భంలో జిల్లా కార్మిక శాఖ అధికారి డా.ఆకన లక్ష్మి, క్రాప్ డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎస్.శ్రీను, డిపిఎం విజ్ఞాన కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, తదితర అధికారులు ఉన్నారు.

## ఏలూరు వద్ద కోకో సిటీ ఏర్పాటుకు సన్నాహం

ఏలూరు, ఫిబ్రవరి, 9 : ప్రభాతవార్త : రాష్ట్ర సచివాలయం నుండి మంగళవారం జి ఎస్ డి పి వృద్ధిరేటు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, ఆదాయార్జన శాఖలు, 10 సూత్రాలు అమలు యాక్షన్ ప్లాన్, విద్యా, వైద్యం, ఏపీకి పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతి, రియల్ టైమ్ గవర్నెన్సులో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగం, నీటి సంరక్షణ చర్యలు, తదితర అంశాలపై రాష్ట్ర మంత్రులు, కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తలసరి ఆదాయం ప్రజల



జీవన ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలన్నారు. పీ 4 అనేది రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రత్యేక కార్యక్రమమని, బంగారు మిత్రల ద్వారా ఆయా పేద కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏలూరు దగ్గర కోకో సిటీ ఏర్పాటు గురించి కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఏలూరు జిల్లా కలెక్టరేటు నుండి వర్చువల్ గా ఏలూరు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, జిల్లా వివిధ శాఖలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నూజివీడులో యువతిపై కత్తితో దాడి ప్రేమ పేరుతో వంచన హత్యాయత్నం

నూజివీడు, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త: ప్రేమను అంగీకరించలేదని అక్కసుతో కత్తితో దాడి చేసి యువతిని గాయపరిచిన ఘటన నూజివీడు పట్టణంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పట్టణ పరిధిలోని తిరువూరు బస్టాండ్ రోడ్డులో నివాసం ఉంటున్న యువతిని సమీపంలో నివసిస్తున్న సురేష్ కుమార్ అనే వివాహితుడు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పని చేస్తున్నాడు. అతనికి వివాహమై భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు . అయినప్పటికీ అతడు నిత్యం ప్రేమించమని వేధిస్తున్నట్లు బాధితురాలు వాపోయింది. నూజివీడు మండలం హనుమంతుల గూడెం గ్రామానికి చెందిన అవివాహిత యువతి నూజివీడు పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తున్నారు. తిరువూరు బస్టాండ్ సమీపంలో ఆదివారం రాత్రి హఠాత్తుగా వచ్చి కత్తితో దాడి చేయడంతో కాలికి తీవ్రమైన గాయమైనట్లు యువతి వివరించింది. సమీపంలోని వారు గమనించి అందించిన సమాచారంతో 108 అంబులెన్స్ లో బాధితురాలైన యువతిని నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతి నుండి నూజివీడు సీఐ పి సత్య శ్రీనివాస్ సోమవారం ఉదయం ఆస్పత్రికి వెళ్లి పోలీసులు సమాచారం సేకరించారు. బాధితురాలైన యువతి ఫిర్యాదు మేరకు ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డిఎస్పి కే వి వి ఎన్ వి ప్రసాద్ ల ఆదేశం తో నూజివీడు పట్టణ సీఐ నేతృత్వంలో మూడు బృందాలు ఏర్పడి యువతిపై దాడి చేసిన యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశంతో నూజివీడు ఐసిడిఎస్ సిడిపిఓ పిల్లి విజయకుమారి , ఐసిడిఎస్ బృందం కలిసి ప్రేమోన్మాది దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతిని పరామర్శించారు. యువతి నుండి వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందించనున్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ పిల్లి విజయకుమారి మాట్లాడుతూ బాధితురాలైన యువతికి రక్షణగా తామున్నామని స్పష్టం చేశారు.



## కాజ కాలువపై కొత్త వంతెన నిర్మాణం

### మురుగు కాలువ మళ్లింపుకు ముమ్మరంగా ఏర్పాట్లు- పనులు పరిశీలించిన రామరాజు

నరసాపురం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : నరసాపురం నియోజకవర్గం నరసాపురం మండలం పాత నవరసపురం గ్రామంలో ఉన్న కాజా డ్రైన్ పై ఇటీవల కాలంలో నూతన వంతెన నిర్మాణం చేపట్టారు. ఆ డ్రైన్ గుండా ప్రవహించే నీరు నిలువ ఉండిపోవటం వలన చుట్టుపక్కల ఆరు గ్రామాలలో వ్యవసాయ పంటలు పొలాలు,చెరువులు మునిగిపోవడం వలన అక్కడ ఉన్న రైతులు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రామరాజు ని కలిసి సమస్యను వివరించగా, ఆయన హుటాహుటిగా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి అక్కడ ఉన్న సమస్యను విపులంగా తెలుసుకొని ఆ నీరుని మళ్ళించే విధంగా చుట్టూ ఉన్నరైతులతో, భూమి యజమానులతో మాట్లాడి తాత్కాలిక డైవర్షన్ కాలువను తవ్వించుటకు తగు ఏర్పాట్లు చేశారు. ప్రజలకు, రైతులకు వ్యవసాయ భూములకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని తక్షణ పనులు చేపట్టే విధంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అంతేకాకుండా కాజా డ్రైన్ కు అనుగుణంగా ఉన్న ఇతర కాలవలను తవ్వించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అడిగిన వెంటనే సమస్యకు పరిష్కారం చూపించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. వారి వెంట జక్కం శ్రీమన్నారాయణ



ఏఎంసీ చైర్మన్ యర్రం శెట్టి నాగేశ్వరావు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నాగిడి రాంబాబు, నీటి సంఘాల అధ్యక్షులు, అధికారులు,రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతీ అర్జీని నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

### జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు ...

ఏలూరు, ఫిబ్రవరి 09: ప్రభాతవార్త : జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు పాటు ట్రైనీ ఐపిఎస్ జయాశర్మ, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ సిసి డిప్యూటీ కలెక్టరు యల్.దేవకీదేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, సర్వే సహాయక సంచాలకులు అన్సారీ లు కలసి జిల్లాలో వివిధ ప్రాంతాలు నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు మాట్లాడుతూ పిజిఆర్ యస్, రెవిన్యూ క్లినిక్ లలో ప్రజలు సమర్పించిన అర్జీలుపై అధికారులు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. ఏ శాఖకు వచ్చిన అర్జీలు ఆయా శాఖ వారు మాత్రమే పరిష్కారం చూపాలని, వేరే శాఖకు పంపి నట్లయితే కాలయాపనలు జరిగి సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు. వచ్చిన అర్జీలు నిర్ణీత సమయంలోగా నాణ్యమైన పరిష్కారం చూపినప్పుడే అర్జీదారులు సంతృప్తి చెందుతారని అన్నారు. భూ సమస్యలు రెవిన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.వచ్చిన అర్జీలలో కొన్ని పిర్యాదులు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన మేకల రాజబాబు సర్వే నెంబరు 513/3బి నా భూమిని కమర్షియల్ భూమిగా మార్చవలసిందిగా కోరియున్నారు, ముదినేపల్లి మండలం ముదినేపల్లి - అంబేద్కర్ నగర్ నివాసి సావా నాగ జగన్ బాబురావు ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనానికి గ్రామ పంచాయతీలో తీర్మానం జరిగిందని, భూమిని కేటాయించాలని కోరారు, దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామానికి చెందిన చౌటుపల్లి విక్రమ కిషోర్ టిడ్కో ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించ వలసిందిగా కోరియున్నారు, వేలేరుపాడు మండలం రేపాకగొమ్ము చెందిన గుమ్మల్ల పుల్లయ్య పోలవరం ముంపు ప్రాంతానికి నాకు రావాల్సిన నష్టపరిహారం బ్యాంకులో జమ చేశామని అధికారులు చెప్పారు కాని నాకు జమ కాలేదని, జమ చేయించవలసిందిగా కోరారు, ఏలూరు 26వ డివిజన్- శనివారం



పేటకు చెందిన బత్తిన గణేష్ వెంకట సుబ్బారావు గతంలో ఒక ప్రైవేటు సంస్థలో పనిచేసాను నాకు 61 సంవత్సరాలు నిండాయి పని చేయలేకపోతున్నాను. నాకు రావలసిన పిఎఫ్ ఇతర సదుపాయాలు మంజూరు చేయించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపరెంటెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు నివేశన స్థలాలు ఇవ్వండి -వేతనాలు లేని సేవకులు

నూజివీడు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: నూజివీడు నియోజకవర్గ పరిధిలో జర్నలిస్టులుగా విధులు నిర్వర్తిస్తున్న వారికి తక్షణమే నివేశనా స్థలాలు కేటాయించాలని, సోమవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) నూజివీడు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ అలీ అబ్బాస్, నీలా వన వేంకటేశ్వర్లు (వేంకట్)లు కోరారు. ఈ మేరకు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంలో వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందుకున్న సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని, త్వరలోనే జర్నలిస్టుల సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) నూజివీడు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ అలీ అబ్బాస్, నీలా వన వేంకటేశ్వర్లు (వేంకట్)లు మాట్లాడుతూ ఎలాంటి ప్రయోజనము ఆశించకుండా వేతనాలు లేని నిజమైన సామాజికవేత్తలుగా జర్నలిస్టులు సమాజంలో కొనసాగుతున్నట్లు చెప్పారు. గత వైభవంగా చెప్పుకునే కొన్ని వార్తా సంస్థలు వేతనాలు అందించిన మాట వాస్తవమని, నేడు అలాంటి పరిస్థితులు లేవని స్పష్టం చేశారు. ఇది ఒక సామాజిక స్పృహతో కొనసాగే బాధ్యతగా ముందుకు తీసుకు వెళుతున్నట్లు చెప్పారు. నూజివీడు రెవిన్యూ డివిజన్ పరిధిలో జర్నలిస్టులుగా విధులు నిర్వర్తిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనల మేరకు స్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరారు.



పాత్రికేయులకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అండగా నిలిచి రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతినిధులు స్థానిక పాత్రికేయులు అలెన్, తిరివీధి కృష్ణ, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## లంచం అడిగిన విఆర్వో ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన రైతు

మొగల్తూరు ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)మొగల్తూరు మండలం మొగల్తూరు తహసిల్దార్ కే రాజ్ కిషోర్ తెలిపిన వివరాలు ప్రకారం పేరుపాలెం సౌత్ పంచాయతీ పరిధిలో విధులు నిర్వహించి బదిలీపై మొగల్తూరు నాలుగో సచివాలయం కి వచ్చిన కె దుర్గారావు చెరువులకు ఆక్వా పర్మిషన్ నిమిత్తం 3000 రూపాయలు లంచం డిమాండ్ చేసిన తరుణంలో రైతు రాధాకృష్ణ పతి ఈనెల ఏడో తారీఖున ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫోన్ రికార్డింగ్ ఆధారంగా ఫిర్యాదు స్వీకరించి కాల్ రికార్డింగ్ జత చేసి ఉన్నతాధికారులకు పంపినట్లు కే రాజ్ కిషోర్ వివరించారు వీఆర్వో కే దుర్గారావు ఆర్డిఓ ఆఫీస్ కు సరెండర్ చేసామని తాసిల్దార్ కి రాజ్ కిషోర్ తెలియజేశారు అనంతరం రైతు మీడియాతో మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రస్తుత రోజుల్లో గవర్నమెంట్ ఆఫీసర్లకు లంచం అనేది ఒక వ్యసనంలా మారిపోయిందని ఆఫీసర్లకు లంచం ఇస్తే వారిని మనం ప్రోత్సహిస్తున్నట్లు లేనని రైతు సోదరులు ఎవరు లంచగొండులను ప్రోత్సహించొద్దని ప్రభుత్వం నుంచి ప్రతి భారతీయుడికి ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న ప్రతి ప్రభుత్వ అధికారి ద్వారా ఉచిత సేవలు అందుతాయని ఈ విషయాన్ని ప్రతి రైతు సోదరుడు గుర్తించి వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

## సి.ఎం.చంద్రబాబు సమీక్షలో వర్చువల్ గా

### కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్.పి.

భీమవరం ఫిబ్రవరి 9ప్రభాతవార్త :సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు కష్టించి పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు.రాష్ట్ర సచివాలయం 5వ బ్లాక్ సమావేశ మందిరం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం మంత్రులు, కార్యదర్శులతో సమావేశమై సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులు ఆయా జిల్లాల నుండి వర్చువల్గా పాల్గొన్నారు.భీమవరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి- ప్రాణాలు కాపాడుకోండి

చింతలపూడి.. ప్రభాత వార్త: చింతలపూడి మండలంలో హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలను నడుపుతున్నటువంటి వారిని గుర్తించి, ఆయా వాహన యజమాను లకు జరిమానాలు విధించకుండా వారి చేత అప్పటికప్పుడు ద్విచక్ర వాహనదారు లతో హెల్మెట్లను కొనుగోలు చేయించి హెల్మెట్ వలన కలిగే ఎటువంటి ఉపయోగాలను గురించి వారికి తెలియజేస్తూ ఈ మధ్యకాలంలో రహదారి ప్రమాదాలలో ఎక్కువగా యువత ద్విచక్ర వాహనాలతో ప్రయాణం చేస్తున్న వారు ఎక్కువగా మరణాలకు గురవుతున్నట్లు, హెల్మెట్ ధరించడం వలన సురక్షిత గమ్యస్థానాలకు చేరుకుంటారని హితవు పలికిన చింతలపూడి ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ చింతలపూడి ఎస్ఐ సతీష్ ఈ సందర్భంగా చింతలపూడి ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్



మాట్లాడుతూ,వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, తమ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

## లాడ్జిలను తనిఖీ చేసిన పోలీసు అధికారులు

మొగల్తూరు ఫిబ్రవరి 9(ప్రభాతవార్త) ఇటీవల మొగల్తూరు గ్రామంలో ఒక లాడ్జిలో ఇద్దరు మైనర్ బాలికలపై అత్యాచారం జరిగిన ఫిర్యాదు నేపథ్యంలో సోమవారం నరసాపురం సర్కిల్ సిఐ జి దుర్గాప్రసాద్, మొగల్తూరు ఎస్సై జి వాసు సిబ్బందితో కలిసి పలు లాడ్జీలను తనిఖీ చేశారు, ఈ సందర్భంగా సిఐ జి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ లాడ్జిలు నిర్వహిస్తున్న నిర్వాహకులు లాడ్జ్ కు వస్తున్న వారి ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తీసుకోవాలని మైనర్ బాల బాలికలకు రూమ్స్ ఇవ్వకూడదని లాడ్జిలు ఎప్పుడు సీసీ కెమెరాల పరిరక్షణ ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేదని అటువంటి కార్యకలాపాలను ప్రోత్సహిస్తే వారి పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉపేక్షించేది లేదని



పక్కాగా నియమ నిబంధనలు పాటించాలని లాడ్జ్ నిర్వాహకులకు హెచ్చరికలు చేశారు

## ప్రతి ఇంటిపై రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి

లింగపాలెం మండలం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: ప్రభుత్వం 2029 నాటికి ప్రతి ఇంటిపై రూఫ్టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసే దిశగా స్థిరంగా ముందుకు సాగుతోందనీ, విద్యుత్ బిల్లులను తగ్గించుకోవడానికి సౌరశక్తిని స్వీకరించాలని చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పిలుపునిచ్చారు. చింతలపూడి నగర పంచాయతీలో చింతలపూడి నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళిక కార్యాలయం వద్ద డ్వాక్రా మహిళలతో సమావేశం నిర్వహించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ రంగంలో దూరదృష్టితో కూడిన సంస్కరణలను ప్రవేశపెట్టారని, అవి విద్యుత్ ఉత్పత్తిని బలోపేతం చేయడానికి సహాయపడ్డాయని, ఆ తర్వాత అనేక రాష్ట్రాలు వాటిని అనుసరించాయని అన్నారు. అధిక విద్యుత్ ఛార్జీలతో ప్రజలపై భారం మోపకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పైకప్పుల సౌర విద్యుత్



వ్యవస్థల ఏర్పాటును ప్రోత్సహిస్తోందని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సబ్సిడీలు అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.అర్హులైన కుటుంబాలు ఈ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకొని సౌర వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి రాంబాబు నాయక్, సోలార్ అధికారులు, మెప్మా మరియు డ్వాక్రా సంఘాల మహిళలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలత్రిపుర సుందరి అమ్మవారికి 100 గ్రాముల వెండి

భీమవరం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారి వెండి మకర పీఠం నిమిత్తం సోమవారం దాతలు 100 గ్రాముల వెండిని విరాళంగా అందించారు. శ్రీరాంపురంకు చెందిన పత్తూరి చైతన్య కుమార్ రాజు, లక్ష్మి దీపిక దంపతులు 50 గ్రాముల వెండి, మంతెన శ్రీనివాస్ సుబ్బరాజు, నాగ కావ్య దంపతులు 50 గ్రాముల వెండిను విరాళంగా ఆలయ అభివృద్ధి కమిటీకి అందించారు. ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి దాతలకు ఆశీర్వచనాలు అందించి సత్కరించారు.



## మా ఊరి తంగేడు పూలు ఖ్యాతిని తెచ్చిపెట్టింది

కామవరపుకోట,ఫిబ్రవరి 9,(ప్రభాత వార్త): కామవరపుకోట చరిత్రను తెలియజేస్తూ రాసిన మా ఊరి తంగేడు పూలు పుస్తకం ఖ్యాతిని తెచ్చి పెట్టిందని ప్రముఖ రచయిత్రి కొంకేపూడి అనురాధ సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో మా ఊరి తంగేడు పూలు రచనకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డును సాధించటం గర్వంగా ఉందని ఆమె పేర్కొన్నారు. తాను రచించిన రచనల ద్వారా గుర్తింపురావడం తాను పుట్టిన ఊరు చరిత్ర రాసేందుకు సహకరించిన గ్రామస్తులకు, ప్రోత్సహించిన తన భర్త ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. విజయనగరంలో రచయిత్రి అనురాధ ఇంటి వద్ద కామవరపుకోటకు చెందిన సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ చైర్మన్ వీరమల్ల మధు కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంపుటిని అందజేశారు. అనురాధ మా ఊరి తంగేడు పూలు పుస్తక రచనతో పాటు పండగ పాటలు వేడుక పాటలు, పెళ్లి పాటలు, మహతి వచన కవితా సంపుటి, నిత్యమల్లె కథాసంపుటి, కావిలిపాటి జయలక్ష్మి



మోనోగ్రఫీ, శాకాంబరీ ప్రసాదం వంటలు, సన్మాన పత్రాలు పాటల పందిరి పుస్తకాలు రచించినట్లు తెలిపారు. ఈ రచనలలో మహతి రచనకు గ్రంథాలయాల అనుమతి లభించటం, మహతి పుస్తకాన్ని పోరంకి నాగరాజు, నిత్యమల్లె పుస్తకాన్ని ఇనుగంటి జానకి హిందీలోకి అనువదించటం ఆత్మ తృప్తిని కలిగించిందన్నారు.

## పరీక్ష ఎదుర్కోవడంలో విద్యార్థులకు మెలకువలు

నరసాపురం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: నేడు పోటీ ప్రపంచంలో విద్యా ప్రమాణాలలో వచ్చిన మార్పులు, విద్యార్థినీ విద్యార్థులు ఎదుర్కొంటున్న పరీక్షల ఒత్తిడి భయం వంటి సమస్యలకు ప్రముఖ విద్యావేత్తలు మానసిక శాస్త్ర వైద్య నిపుణులు పరిష్కార మార్గాలు తెలియజేస్తూ యంగ్ పాస్టర్స్ ఫెలోషిప్ నరసాపురం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. విద్యార్థులకు కౌన్సిలింగ్ సెమినార్ కార్యక్రమం సుమారు 400 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులతో నరసాపురంలో రాయిపేట లో గల హైవే ఇన్ ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణములో ఉన్న జానకి జూనియర్ కాలేజీ సూర్య కాలేజీ జె సికిలే స్కూల్ సెయింట్ ఆన్స్ స్కూల్ జె బీరా స్కూల్ మిషన్ హై స్కూల్ వంటి వివిధ పాఠశాల నుండి కళాశాలల నుండి విద్యార్థులు తరలివచ్చారు వై.పి.ఎఫ్ ప్రెసిడెంట్ పాస్టర్ గోడి జాన్ రత్నం అధ్యక్షతలో చైర్మన్ డాక్టర్ వై జాన్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు ఉద్దేశించి జె సికిలే స్కూల్ కరస్పాండెంట్ ఎస్ పెర్సి పాల్ జానకి జూనియర్ కాలేజీ



ప్రిన్సిపల్ కూర్మా రావు విలువైన సూచనలు సలహాలు అందించారు. తెలుగు పండిట్ కందికట్ల ఆనందరావు సైన్స్ సబ్జెక్ట్ నుండి డాక్టర్ సుధీర్ డాక్టర్ వైసూరి బాబు డాక్టర్ బి అజరయ్య జాన్ విద్యార్థులకు ఆయా అంశాలలో అవగాహన కల్పించారు. డాక్టర్ వి వి డి ప్రసాద్ కాకిలేటి డానియల్ రాజు హూపర్ కుమార్ జి ప్రవీణ్ సిహెచ్ సురేష్ రెవరెండ్ కె ప్రకాష్ కిరణ్ జాన్ మాథ్యూ రాజేష్ పాల్గొన్నారు. సంజయ్ కిషన్ గారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఐదుగురికి జరిమానా



పెనుమంట్ర, ఫిబ్రవరి-09, (ప్రభాతవార్త) :మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఐదుగురు వ్యక్తులకు సోమవారం తణుకు స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, కోర్టు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.50,000 జరిమానా విధించినట్లు పెనుమంట్ర ఎస్సై కే స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని, ఇది చట్టరీత్యా నేరమని తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు.

# కనీస సౌకర్యాలు లేని టీ నర్సాపురం బస్టాండ్



టి.నర్సాపురం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :టి.నర్సాపురం బస్టాండ్ వద్ద మరుగు దొడ్ల మంచినీటి సౌకర్యాలు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. టీ నరసాపురంలో 22 సెంట్లు స్థలంలో బస్టాప్ నిర్మించి దాదాపు 25 సంవత్సరాలు పైగా అవుతుంది. ఇక్కడ అనేకమంది ప్రతిరోజు కూడా బస్సులు ఎక్కుతూ ఉంటారు. ఈ ప్రాంతానికి జంగారెడ్డి గూడెం నుండి వయా టీ నర్సాపురం మీదగా చింతలపూడి బస్సులు, టీ నర్సాపురం మీదుగావైజాగ్ బస్సులు విజయవాడ బస్సులు కూడా ఈ బస్టాప్ లో ఆగుతున్నాయి. ముఖ్యంగా మహిళలు ఇక్కడ సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతం ఎప్పుడూ ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. తక్షణమే ఇక్కడ మరుగుదొడ్డి సౌకర్యము మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో మంచినీటి కోసం బోర్ వేశారు కానీ ఆ బోరు బూడిపోయింది . బస్టాండ్ ప్రదేశంలో ఐదు రూముల కాంప్లెక్స్ కూడా ఉంది. దానిని అద్దెకు ఇస్తూ ఆదాయం సంపాదిస్తున్నారు. ఆర్టీసీ వారు వివిధ వ్యాపారస్తులకు స్థలము లీజుకి ఇచ్చి ఆదాయం సంపాదిస్తున్న ఇక్కడ కనీస సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పెడుతున్నారు. ఇది మండల కేంద్రం కాబట్టి అనేక ప్రాంతాల నుంచి ఇక్కడికి ప్రజలు వస్తూ ఉంటారు . ఇకనైనా ఆర్టీసీ వారు ప్రజలకు కనీస సౌకర్యాలు బస్టాండ్ లో కల్పించాలని కోరుతున్నారు. దీనిపై జంగారెడ్డి డిఎం గంగాధర్ ను వివరణ కోరగా మరుగుదొడ్డి మంచినీటి సౌకర్యాలు కోసం గ్రామస్తులు దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి



టి నరసాపురం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) కార్యకర్తలు,సిపిఐ, ఎన్ ఎఫ్ డబ్ల్యూ సంయుక్తంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు సోమవారం నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవో జి మణి కుమారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బికెఎంయు మండల కార్యదర్శి తాడిగడప జయరాజు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేస్తూ, వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకు కనీసం కూలీ 800/- రూ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరంకి వెంకట్రావు, బొడ్డపాటి రమేష్, పొదిల సుందరం, రామకృష్ణ, వి ధర్మావతి తదితరులు పాల్గొన్నారు.

# నగదు చోరీ కేసులో ముద్దాయి అరెస్ట్



చాట్రాయి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : మండలంలోని నరసింహారావు పాలెం సహకార సంఘంలో ఇటీవల చోరీ కాపాడిన సొమ్మును చాట్రాయి పోలీసులు విజయవంతంగా ఛేదించారు.నరసింహారావుపాలెం గ్రామ సొసైటీలో తాళాలు పగలగొట్టి లోపల ఉన్న బీరువాను తెరిచి అందులోని నగదును దొంగతనం చేసిన ముద్దాయిని చాట్రాయి పోలీసులు అరెస్ట్ చేసినట్లు చాట్రాయి ఎస్ఐ డి రామకృష్ణ చెప్పారు.వివరాల ప్రకారం నరసింహారావు పాలెం గ్రామానికి చెందిన నక్క గంగాధర్ రావు(34)ను సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అనుమానితుల కదలికలపై పూర్తి స్థాయి నిఘా ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో ముద్దాయిని ఈ రోజు పట్టుకున్నట్లు చెప్పారు.ముద్దాయి వద్ద నుండి దొంగిలించిన లక్ష నలబై వేల రూపాయలు నగదును స్వాధీన పరచుకొని ముద్దాయిని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరుపరిచినట్లు అయన తెలిపారు.

# జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలి



వేలేరుపాడు, ఫిబ్రవరి 9 (ప్రభాత వార్త) : గత 20 సంవత్సరాలుగా గ్రామీణ పేదలకు ఉపయోగపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) మండల కార్యదర్శి మడివి కామయ్య ప్రభుత్వ చర్యను తీవ్రంగా విమర్శించారు.సోమవారం నాడు వేలేరుపాడు మండల ఏపీవో కార్యాలయం వద్ద బికెఎంయు సిపిఐ నాయకులు నిరసన తెలిపి, ఏపీఓకు ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కారం దారయ్య మడివి కామయ్య మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగిస్తూ, కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి, రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ఈనెల 11 నుండి జరుగునున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, రాష్ట్రాలపై అధిక ఆర్థిక భారం పడుతున్న జీ రాం జీ పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సన్నేపల్లి సాయిబాబు సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ నాయకులు పిట్టా వీరయ్య బంధం అర్జున్ కురిమెళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు అండగా రెడ్డియ్య ట్రస్ట్



చాట్రాయి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : అనాధ పిల్లలకు అండగా కొలుసు రెడ్డియ్య యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ నిలుస్తోందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు అన్నారు. చాట్రాయి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్లపాలెం నందు మంత్రి కొలుసు పార్థసారథి తండ్రి కొలుసు పెద్ద రెడ్డియ్య యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని పిల్లలకు ఒక్కొక్కరికి రెండు జతల బట్టలు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పార్థసారథి తనయుడు నితిన్ కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఎంతోమంది పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా నిరుపేద విద్యార్థులకు ఆయన వంతు సహాయ సహకారాలు అందించి ఆదుకుంటున్నారని కొనియాడారు. తల్లిదండ్రులు లేని పిల్లలు మరింత కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొండవరద గోపి కృష్ణ మరిడి చిట్టి బాబు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పారావు పాల్గొన్నారు.

# ప్రజలకు తలనొప్పిగా మారిన డంపింగ్ యార్డ్

మొగల్తూరు ఫిబ్రవరి 9(ప్రభాతవార్త) మొగల్తూరు మండలం మొగల్తూరు గ్రామపంచాయతీ మరియు ముత్యాలపల్లి గ్రామపంచాయతీ లకు సంబంధించిన డంపింగ్ యార్డ్ ఈ రెండు గ్రామాలు చెత్తను వేసేవారు , సోమవారం ప్రజలు మాట్లాడుతూ కొంత కాలం నుండి నరసాపురం మున్సిపాలిటీలో డంపింగ్ యార్డు సమస్యగా ఉండడంతో నెల రోజుల నుండి మున్సిపాలిటీ మరియు పరిసర ప్రాంతాలనుండి ట్రాక్టర్లు మరియు టిప్పర్ వాహనాలతో చెత్తను పెద్ద గుట్టలు గుట్టలుగా వేసి తగలబెట్టడంతో దాని నుండి వచ్చిన పొగ 216 నేషనల్ హైవే వైపుకు మరియు శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ సమీపం వైపుకు వెళ్లడంతో ఆ సమీపంలో నివసిస్తున్న ప్రజలు అంటువ్యాధులు విష జ్వరాలు డెంగ్యూ మలేరియా అనేక వ్యాధులకు గురి అవుతామని ఆందోళన చెందుతున్నారు, ఈ సమస్య అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేసిన చాప కందినీరుల వ్యవహరిస్తున్నారని ఆందోళన చెందుతున్నారు, ఈ పొగ వల్ల నేషనల్ హైవే పై ప్రయాణించే వాహనా దారులు దారి కనిపించక ప్రమాదాలు గురవుతున్నామని, ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లి ప్రజలను ఆదుకోవాలని ఉన్నతాధికారులకు ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు



# నేడు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ప్రారంభం

ప్రభాతవార్త నరసాపురం : స్థానిక శివాలయం సెంటర్లో జాకీ షోరూం పైన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ శాఖను నూతనంగా ప్రారంభిస్తున్నారు. సీనియర్ రీజినల్ మేనేజర్ రవికుమార్ గుప్తా మంగళవారం ఉదయం బ్యాంకు శాఖను ప్రారంభిస్తారని తెలిపారు.

# అలరించిన లేగ దూడల అందాల పోటీలు



జీలుగుమిల్లి, ఫిబ్రవరి-09, ప్రభాతవార్త: మండలంలోని కామయ్యపాలెంలో సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లేగ దూడల అందాల పోటీలు చూపరులను అలరించగా, ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా సాగిందని జీలుగుమిల్లి పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సాయి బుచ్చా రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూడల అందాల పోటీల్లో మొత్తం 35 దూడలు పాల్గొనగా, అందులో 6 దేశవాలి దూడలు, 24 పెయ్య దూడలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచినాయన్నారు. ఉత్తమ జాతి పశువుల పెంపకానికి ప్రోత్సాహం ఇవ్వడం మరియు రైతుల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండారు అనిల్ కుమార్, పానుగంటి శ్రీనివాస్, మందపాటి సూర్యచంద్రరావు హాజరయ్యారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ డి.ఎం. నాయక్, మండల ఇన్‌చార్జి పశువైద్యాధికారి డా. శ్రీపాద సాయిరాం, వి సత్యనారాయణ, జేవివొ రత్నకుమార్, ఎల్.ఎస్.ఏలు కే. రాజు, ఎన్. రాజు, పశువైద్య సహాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెడికల్ షాపు లైసెన్స్ పునరుద్ధరణ

బుట్టాయగూడెం, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :బుట్టాయిగూడెంలో గత 7 నెలలుగా మూతపడిన లక్ష్మీ దుర్గ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ తిరిగి ప్రారంభం కానుంది. మందుల షాపులో గర్భస్రావ కిట్లు అక్రమ నిల్వలు కలిగి ఉన్నయనే ఆరోపణలతో సీజ్ చేసిన అప్పటి డ్రగ్ ఇన్స్పెక్టర్ షేక్ అలీవీ ఆధారం లేని చర్యలని హైకోర్టు ఇచ్చిన తీర్పునిచ్చింది. ఈ మేరకు తమ దుకాణం మళ్లీ తిరిగి తెరుచుకుంటుందని గత 20 ఏళ్లుగా నమ్మకంగా ఉంటూ సేవలను అందిస్తున్న తమకు ఊరట లభించిందని షాపు యజమాని ఎస్ఎంవి ఫణి కుమార్ తెలిపారు. గత ఏడు నెలలుగా ఉపాధి కోల్పోయి రోడ్డున పడిన తమకు జిల్లా ఆరోగ్య శాఖ అధికారుల ద్వారా తిరిగి న్యాయం జరిగిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# నేడు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

నరసాపురం ప్రభాతవార్త : లైన్స్ ఇంటర్నేషనల్ నర్సాపురం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రాజేంద్ర లైన్స్ క్లబ్ కమ్యూనిటీ హాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ ప్రారంభిస్తున్నారు. మంగళవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ శిబిరం పనిచేస్తుంది. ప్రముఖ వైద్యులు ఇందులో పాల్గొంటున్నారు. ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని అధ్యక్షులు డి చిట్టిబాబు తెలిపారు.

# గర్భిణీ స్త్రీలకు పరీక్షలు



అత్తిలి/ గణపవరం, ఫిబ్రవరి 9 (ప్రభాత వార్త) గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్.కే. ఓంకార్ నాథ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం క్రింద 55 మంది గర్భిణీలనుని పరీక్షించి మందులు ఇచ్చారు. ప్రతి గర్భిణీ తప్పని సరిగా 4 సార్లు ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని, మంచి పోషక విలువలు కలిగిన పదార్థాలను తీసుకోవాలని, ఐరన్ మాత్రలు, కాల్షియం బిళ్లలు వాడలని కోరారు. సాధారణ ప్రసవం ఆరోగ్య కేంద్రం నందు పోసుకోవాలని కోరారు. వచ్చిన ప్రతి గర్భిణికి తెలియ చేశారు. ఆర్ సి హెచ్ పోర్టల్ లో గర్భిణులు, చిన్న పిల్లలను నమోదు చేయాలని కోరారు. .ఈకార్యక్రమంలో సి.హెచ్.ఓ జె. విల్సన్ బాబు మాట్లాడుతూ ప్రతిగర్భిణీ కి, యూరిన్, పరీక్ష రక్త పరీక్షలు, అన్నీ ఉచితం గా చేస్తున్నామని తెలిపారు. సి. పద్మజ, ఆరోగ్య కార్యకర్తలు, స్టాఫ్ ఏసుజ్యోతి ఆశ కార్య కర్తలు పాల్గొన్నరు.

# గ్రూప్ వన్ ఎంపికైన అత్తిలి యువతి



అత్తిలి, ఫిబ్రవరి 9( ప్రభాతవార్త)అత్తిలి రామన్నపేటకు చెందిన కొత్తల లోక హర్షిత గ్రూపు 1 పరీక్షలలో విజయం సాధించి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిగా ఎంపికైంది. అత్తిలిలో సెకండరీ విద్యను పూర్తి చేసుకున్న హర్షిత తణుకు ముళ్ళపూడి పాలిటెక్నిక్ లో డిప్లమా, భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదివింది.సివిల్స్ రాయాలనే ఆకాంక్షతో గ్రూప్ వన్ పరీక్షలు రాసి విజయం సాధించినట్లు తెలిపారు. తన విజయానికి తల్లిదండ్రులు సత్యనారాయణ, రాజేశ్వరి ఎంతో కృషి చేశారని హర్షిత తెలిపింది. గ్రూప్ వన్ కు ఎంపికైన హర్షితను అత్తిలి ఎంపీపీ మక్కా సూర్యరావు, నీటి పంపిణీ కమిటీ చైర్మన్ నల్లూరు సురేష్,అత్తిలి పట్టణ టిడిపి అధ్యక్షుడు కోరిపల్లి ప్రసాద్, కొనకళ్ళ కాంతారావు, దాసరి నాగరాజు అభినందించారు.

# 12న దేశవ్యాప్త సమ్మెకు కసరత్తు




నరసాపురం ప్రభాతవార్త -ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో కార్మిక ఉద్యోగ వర్గం పెద్ద ఎత్తున పాల్గొవాలనీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు పిలుపునిచ్చారు, స్థానిక సివిల్ సప్లై గోడం కార్మికులతో సమ్మెకు పోస్టర్లను బ్యానర్లను ప్రదర్శన చేస్తూ విడుదల చేశారు ,ఈ సందర్భంగా నూతన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి, 12 గంటల పని విధానాన్ని వెనక్కి తీసుకోవాలి, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తుల వత్తులతో పాలకవర్గం లేబర్ కోడ్స్ ను అమలులోకి తెచ్చింది అన్నారు కార్మిక వర్గాన్ని మరింతగా దోచుకోవటానికి ఇప్పుడున్న కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయని నెపంతో లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని విమర్శించారు, కార్మిక వర్గానికి ఇప్పుడున్న హక్కులను తొలగించటమే లేబర్ కోడ్స్ లో ప్రధాన ఉద్దేశం అని గుర్తు చేశారు, కార్మిక వర్గానికి నష్టదాయకమైన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని , 8 గంటల పని విధానంలో మార్పు చేసి కార్మికులను మరింత శారీరకంగా మానసికంగా దోచుకునే విధంగా 12 గంటల పని విధానాన్ని తీసుకురావడం అన్యాయం అన్నారు 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని సుప్రీంకోర్టు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలను ప్రతి కార్మికులకు అమలు చేయాలని ఈ సమ్మె డిమాండ్ చేస్తుందన్నారు, కావున వేమన మంది కార్మిక ఉద్యోగ వర్గం సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొనన్నారు ఈ కార్యక్రమంలో సిఐటి పట్టణ కన్వీనర్ ఓడి లక్ష్మణ్ గుడం కార్మిక సంఘం నాయకులు రవికిరణ్ కె నాగేశ్వరరావు జి బలి చక్రవర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ర్యాగింగ్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి



నరసాపురం రూరల్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :స్థానిక స్వర్ణాంధ్ర కళాశాలలో సోమవారం ర్యాగింగ్ వ్యతిరేకత మరియు మాదకద్రవ్యాల వ్యతిరేకత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల టీచర్ శాసన మండల సభ్యులు బొర్రా గోపి మూర్తి గారు పాల్గొన్నారు. విద్యార్థులు ఎలాంటి మత్తు పదార్థాలు లోబడకుండా తల్లిదండ్రులకు అలాగే కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం రూరల్ సీఐ జి దుర్గాప్రసాద్, మొగల్తూరు ఎస్సై వై నాగలక్ష్మి, కళాశాల చైర్మన్ కొండవీటి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, మరియు కళాశాల ఇతర మేనేజ్మెంట్ సభ్యులు టీ వి.వి ప్రసాద్, ఎస్ కీర్తి కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ గోపీచంద్, మరియు కళాశాల విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చలానా కాదు.. ప్రాణ రక్షణే ముఖ్యం

## - పోలీసుల వినూత్న కార్యక్రమం

జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 9( ప్రభాత వార్త): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా పోలీసులు వినూత్న రీతిలో స్పందించారు. కేవలం జరిమానాలు విధించి చేతులు దులుపుకోకుండా, వాహనదారుల్లో నిజమైన మార్పు తీసుకురావాలనే సంకల్పంతో జంగారెడ్డిగూడెం, భీమడోలు, కొయ్యలగూడెం, మరియు నూజివీడు రూరల్ పరిధిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.

**ముఖ్య అంశాలు:**

?శిక్ష కంటే శిక్షణ మిన్న: హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి, వారికి చలానా విధించకుండా.. తలకు హెల్మెట్ లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాల తీవ్రతను పోలీసులు వివరించారు. అక్కడికక్కడే కొనుగోలు: పోలీసులు కేవలం హెచ్చరికలు జారీ చేయడమే కాకుండా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వారితో అక్కడికక్కడే హెల్మెట్లను కొనుగోలు చేయించారు. "జరిమానా కట్టే డబ్బుతో హెల్మెట్ కొనుక్కోండి.. ప్రాణాలను కాపాడుకోండి" అని సూచించారు. కుటుంబ బాధ్యత గుర్తు చేస్తూ: వాహనం నడిపే సమయంలో ఇంటి వద్ద ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని పోలీసులు హితవు పలికారు. ప్రమాదాలకు గురయ్యే వారిలో యువతే ఎక్కువగా ఉన్నారని, అతివేగాన్ని వీడి నియమాలను పాటించాలని కోరారు.



**పోలీసుల సందేశం:**


"హెల్మెట్ భారం కాదు.. అది మీ ప్రాణానికి రక్షణ కవచం. తలకు తగిలే చిన్న గాయం కూడా ఒక కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలి" అని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ?పోలీసుల ఈ మానవీయ కోణాన్ని, వినూత్న ఆలోచనను స్థానిక ప్రజలు మరియు వాహనదారులు ప్రశంసిస్తున్నారు. శిక్షించడం కంటే అవగాహన కల్పించడమే ఉత్తమ మార్గమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# పల్లెల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఎంతో ప్రయోజనం



చాట్రాయి, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త స్వచ్ఛంద సంస్థలు పల్లెల్లో నిర్వహిస్తున్న ఉచిత కంటి శిబిరాలు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చనుబండ పీ ఏ సీ ఎస్ ఛైర్మన్ మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు. సోమవారం చాట్రాయి మండలం, చనుబండ గ్రామంలో సచివాలయం 1 లో విస్సన్నపేట సత్యసాయి ట్రస్ట్ మరియు చనుబండ సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో నూజివీడు అమెరికన్ హాస్పటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్యశిబిరం ను నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్యశిబిరంలో పాల్గొన్న మోరంపూడి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ ఉచిత కంటి వైద్యశిబిరం ను ఏర్పాటు చేసిన సత్యసాయి ట్రస్ట్ ను మోరంపూడి అభినందించారు.ఈ వైద్య శిబిరం లో 109 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారని అందులో 50 మందికి కంటి ఆపరేషన్ లు అవసరం కాగా వారిని శస్త్ర చికిత్స కోసం నూజివీడు అమెరికన్ హాస్పటల్ కు పంపినట్లు ఆయన వివరించారు. మిగిలిన 59 మందికి శిబిరంలోనే మందులు ఇచ్చి పంపారు.ఈ కార్యక్రమంలో సత్య సాయి ట్రస్ట్ సభ్యులు జగ్గవరపు రంగారెడ్డి, కుక్కడపు చక్రధర్ రావు, సత్య సాయి భజన మండలి సభ్యులు వనమా ప్రవీణ్, కొక్కెరపాటి లక్ష్మణ రావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అత్తిలిలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలి



అత్తిలి, ఫిబ్రవరి 9( ప్రభాతవార్త )అత్తిలి లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని అత్తిలి పట్టణ తెలుగుదేశం కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. పట్టణ శాఖ అధ్యక్షుడు కొరిపల్లి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గతం లో అత్తిలి లో అన్న క్యాంటీన్ నిర్వహించే వారని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక కూడా ప్రజల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. అత్తిలి బాలికోన్నత పాఠశాలను జూనియర్ కళాశాలగా వర్గోన్నతి చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలలోకి తీసుకెళ్లాలని కోరారు.వైసీపీ వారు చేస్తున్న దుష్ప్రచారాన్ని కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అత్తిలి లో 132 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పేద ప్రజలకు చంద్రన్న బీమా పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మండల టిడిపి అధ్యక్షుడు పోలిశెట్టి చందు, మాజీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు, అత్తిలి ఎంపీపీ మక్కా సూర్యారావు, సొసైటీ అధ్యక్షుడు పోలిశెట్టి గోపికృష్ణ, నీటి పంపిణీ కమిటీ చైర్మన్ నల్లూరు సురేష్, సీనియర్ టిడిపి నాయకుడు ఆల్తి సత్యనారాయణ, మండల శాఖ కార్యదర్శి ఆల్తి అజయ్ కుమార్, మాజీ ఎంపీపీ కేతా సత్యనారాయణ, గొనగాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# 50 సార్లు రక్తదానం చేసిన నార్కెడిమిల్లి నాగేంద్ర

## రక్తదానం ఆరోగ్యానికి హానికరం కాదు - అవగాహన అవసరం



పెనుమంట్ర, ఫిబ్రవరి-09, ప్రభాతవార్త :మండలంలోని మార్టేరు గ్రామానికి చెందిన నార్కెడిమిల్లి నాగేంద్ర 50 సార్లు రక్తదానం చేసి ఎందరో ప్రాణాలను కాపాడి ఆదర్శంగా నిలిచాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999 సం. రంలో మద్రాసులో తన బాబాయికి తొలిసారిగా రక్తదానం చేసి, ఆ తర్వాత రక్తదానాన్ని తన జీవిత లక్ష్యంగా మార్చుకున్నని అన్నారు. తణుకు, పాలకొల్లు, మార్టేరు, ఆలమూరు, కవిటం, సత్యవరం తదితర పరిసర గ్రామాల్లో అవసరమైన ప్రతి ఒక్కరికీ ఇప్పటివరకు సుమారు 50 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. "ఎవరికి అవసరం ఉన్నా రక్తదానం చేయడం చాలా మంచిదే. రక్తం ఇవ్వడం వల్ల మన ఆరోగ్యానికి ఎలాంటి నష్టం ఉండదు. దానివల్ల శరీరంలో యాక్టివేషన్ పెరుగుతుందన్నారు. రక్తం ఇస్తే నీరసం వస్తుందన్న భయం చాలామందిలో ఉంది, కానీ అది అపోహ మాత్రమేనని" అని అన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో దేశ సమ్మెను విజయవంతం చేయాలి




లింగపాలెంఫిబ్రవరి 9 ప్రభాతవార్త....ఏలూరు జిల్లా లింగపాలెం మండలం లింగపాలెం ప్రధాన సెంటర్లో ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఫిబ్రవరి 12వ తారీఖున దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని లేబర్ కోడ్స్ ను తిప్పికొడదాం, అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాట్లాడుతూ. ఈనెల 12వ తారీకున జరుగు దేశాల్లో అంగన్వాడీ సిబ్బంది ఇతరత్రా సంస్థల సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.